
నవతెలంగాణ



మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట

గురువారం 16 మార్చి 2023

సీఎం సహాయ నిధి చెక్కు అందజేత



నవతెలంగాణ-సంగారెడ్డి

సంగారెడ్డి మండలంలోని కులబ్‌గూర్ గ్రామానికి చెందిన శిరీషకు రూ.60 వేల సీఎం సహాయ నిధి చెక్కును బుధవారం స్థానిక క్యాంప్ కార్యాలయంలో రాష్ట్ర చేనేత అభివృద్ధి సంస్థ చైర్మన్ చింత ప్రభాకర్ అందజేశారు. కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ హాశం అలీ, వార్డు సభ్యులు కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

అత్యాచారం చేసిన నిందితుడి అరెస్టు

నవతెలంగాణ మద్దూరు

దూల్మిట్ట మండలంలోని ఓ గ్రామానికి చెందిన యువతిపై లైంగికదాడి చేసిన నిందితుడు జోగిని వంశీని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు చేర్యాల సీఐ సత్యనారాయణ రెడ్డి బుధవారం విలేకరులకు తెలిపారు. ఓ యువతిని ప్రేమ పేరుతో వంచించి ఆమెపై లైంగికదాడి చేశాడని తెలిపారు. యువతి ఫిర్యాదు ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు.

రైతుల సంక్షేమమే సీఎం కేసీఆర్ ధ్యేయం



నవతెలంగాణ-తొగుట

రైతుల సంక్షేమమే సీఎం కేసీఆర్ ధ్యేయమని బీఆర్ఎస్ మండల అధ్యక్షులు జీడిపల్లి రాంరెడ్డి పేర్కొన్నారు. బుధవారం మండలంలోని వెంకట్రావుపేట గ్రామంలో ఇటీవల మరణించిన ఈదుగాళ్ళ మల్లేశం కుటుంబాన్ని మండల ఎంపీటీసీల ఫోరం అధ్యక్షులు కంకణాల నరసింహులు, సర్పంచ్ పాత్కుల లీలాదేవిలతో కలిసి పరామర్శించారు. అనంతరం రైతు బీమాకు సంబంధించిన పత్రాలు స్వీకరించారు. రైతు బంధు గ్రామ అధ్యక్షులు బండారు స్వామి గౌడ్, ఏఈఓ నవీన్ కుమార్, గ్రామ పార్టీ అధ్యక్షులు పులిగారి శివయ్య,మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఈదు గళ్ల పరశురాములు, నాయకులు పిట్ట వెంకటయ్య, చంద్రం, నాగయ్య తదితరులు ఉన్నారు.

కొలిక్కిరాని మాస్టర్‌ప్లాన్



- పాత పద్ధతిలోనే నిర్మాణాలకు అనుమతులు
- హెచ్‌ఎండీఏ కొత్త మాస్టర్ ప్లాన్ పెండింగ్
- 60 ఫీట్ల రోడ్లను 100 ఫీట్లకు విస్తరించడంలో అస్పష్టత
- విస్తరిస్తున్న సంగారెడ్డి పట్టణం
- ఇష్టారాజ్యంగా నిర్మాణ అనుమతులు

పట్టణీకరణ పెరుగుతోంది. విస్తరిస్తున్న పట్టణానికి తగిన మాస్టర్ ప్లాన్‌లేదు. కొత్త మాస్టర్ ప్లాన్ కొలిక్కిరావట్లేదు. మాస్టర్ ప్లాన్ రూపొందించడంలో సమగ్రత లోపించందనే నెపంతో జీహెచ్ఎంసీ పెండింగ్‌లో పెట్టింది. మున్సిపాలిటీ అధికారులు మాత్రం పాత పద్ధతిలోనే నిర్మాణాలను అనుమతులిస్తూ మమా అనిపిస్తున్నారు. గ్రేడ్ వన్ మున్సిపాలిటీగా ఉన్న సంగారెడ్డికి తాజా పరిస్థితులకు అనుగుణమైన మాస్టర్‌ప్లాన్ లేకపోవడంతో పట్టణీకరణ అస్తవ్య స్తంగా తయారవుతోంది.

నవతెలంగాణ-మెదక్ ప్రాంతీయ ప్రతినిధి

గ్రేడ్ వన్ మున్సిపాలిటీ కేంద్రంగా సంగారెడ్డి ప్రధాన పట్టణంగా విస్తరిస్తోంది. పారిశ్రామికాభివృద్ధి పెరుగుతోంది. రియల్ ఎస్టేట్ రంగం జహీరాబాద్, నారాయణఖేడ్ వరకు విస్తరించింది. ఐఐటీ హైదరాబాద్, ప్రభుత్వ మెడికల్ కళాశాల, ఎంఎన్ఆర్ మెడికల్ కళాశాల, జేఎన్‌టీయూ, ఇతర ప్రయివేట్ ఇంటర్‌నేషనల్ స్కూల్స్, అత్యాధునిక ఆసుపత్రులు, గ్రేటెడ్ కాలనీలు, బహుళ అంతస్తుల భవనాల నిర్మాణంతో సంగారెడ్డి పట్టణం మరింత విస్తరిస్తోంది. వేగంగా అభివృద్ధి చెందుతూ విస్తరిస్తున్న మున్సిపాలిటీకి కొత్త మాస్టర్ ప్లాన్ లేకపోవడం ఇబ్బందిగా మారింది.

2013 నుంచీ కొనసాగుతున్న మాస్టర్ ప్లాన్

సంగారెడ్డి పట్టణానికి కొత్త మాస్టర్‌ప్లాన్ రూపొందించడం, అలైన్‌మెంట్ చేయడం, దాన్ని పరిశీలించి ఆమోదించడం వంటి ప్రక్రియ కొన్నేళ్లుగా కొనసాగుతోంది. 2013లో అప్పటి అధికారులు సంగారెడ్డి పట్టణంలో 100 ఫీట్ల రోడ్లు ఉన్నట్లు చూపుతూ అధికారులు అలైన్‌మెంట్ తయారు చేశారు. కల్వకుంట, చిమ్నాపూర్ మీదుగా ఐఐటీ వరకు ప్రస్తుతం ఉన్న 60 ఫీట్ల రోడ్డును వంద ఫీట్లరోడ్డుగా చూపించారు. ఈ రోడ్డు అలైన్‌మెంట్ తప్పుగా చూపడం వల్ల కల్వకుంట రోడ్డులో వందల సంఖ్యలో ఇండ్లను కూల్చివేయాల్సి ఉంటుంది. ఐఐటీ నుంచి గొల్లగూడం, మంజీరా పైప్‌లైన్ పాతకంది మీదుగా ఐఐటీ వరకు ఉన్న 60 ఫీట్ల రోడ్డు 100 ఫీట్లుగా చూపినప్పటికీ ఈ రూట్‌లో ఎక్కువ ఇండ్లకు నష్టం జరగనుండడంతో 100 ఫీట్లరోడ్డు వేయడానికి ఏ మాత్రం అవకాశంలేకుండే. వీటిని గమనించిన అప్పటి కలెక్టర్ మాణిక్యరాజ్ కన్నన్, జిల్లా అధికారులు మాస్టర్ ప్లాన్ మార్చాలని సూచించారు. 2017లో హెచ్ఎండీఏ మున్సిపల్ కౌన్సిల్‌కు లేఖ రాసింది. దీంతో మాస్టర్ ప్లాన్ మార్చేందేకు పీల్డ్ విజిట్ కోసం కమిటీని వేస్తామని హెచ్ఎండీఏ అధికారులు అప్పట్లో చెప్పారు. ఇన్నేళ్ల గడుస్తున్నా కమిటీ ఆచూకిలేదు. కొత్త మాస్టర్ ప్లాన్ రూపొందించలేదు. సంగారెడ్డి కొత్త మాస్టర్ ప్లాన్ విషయంలో మున్సిపల్ మంత్రి కేటీఆర్, ఆర్థిక మంత్రి హరీశ్‌రావు పలు సూచనలు చేస్తూ తుది రూపం తెచ్చేందుకు కృషి చేయాలని ఆదేశించారు. ఐదేళ్ల గడుస్తున్నా సంగారెడ్డికి కొత్త మాస్టర్ ప్లాన్ జాడ లేకుండా పోయింది.



పాత పద్ధతిలోనే అనుమతులు

ఐదేళ్లుగా మాస్టర్ ప్లాన్ కార్యరూపం దాల్చక పోవడంతో పాత పద్ధతిలోనే ఇండ్లకు అనుమతులిస్తున్నారు. పాత రోడ్లను విస్తరిస్తే ఇండ్ల నిర్మాణం దెబ్బతినడం, కొన్ని కూల్చి వేయాల్సి వస్తుండడంతో స్థానికుల వత్తిడి మేరకు కొత్త మాస్టర్ ప్లాన్ ముందడుగు వేయట్లేదనే అభిప్రాయంలేకపోలేదు. సంగారెడ్డి మున్సిపాటిలీలో ఇళ్ల నిర్మాణానికి పాత్త పద్ధతిలోనే అనుమతులిస్తున్నారు. కొత్త మాస్టర్ ప్లాన్ లేకపోవడంతో ఇండ్లు, పెద్ద భవనాల నిర్మాణానికి పాత పద్ధతిలో అనుమతిస్తున్నందున ప్రభుత్వానికి రావాల్సిన ఆదాయం రావట్లేదు. ఇష్టారాజ్యంగా నిర్మాణాలు జరిగిపోతున్నా యి. సంగారెడ్డి మున్సిపాలిటీలో అనుమతుల్లేకుం డా నిర్మాణాలు జరిగిపోతున్నాయి. మాస్టర్ ప్లాన్ అమల్లోకి వస్తే ప్రతి నిర్మాణానికి సంబంధించి ఒక ప్లాన్ ప్రకారం అనుమతులిస్తారు. ఆ మేరకు ప్రభుత్వానికి అనుమతుల రుసుం కూడా చెల్లించాల్సి ఉంటుంది. మాస్టర్ ప్లాన్ ప్రకారం పట్టణం విస్తరిస్తే మరింత అభివృద్ధి చెందేందుకు అవకాశం ఏర్పడుతుంది. అయితే కల్వకుంట, చిమ్నాపూర్ ఏరియాల్లో రోడ్డు వైపున ఇళ్ల నిర్మాణానికి అమనుతిచ్చే ప్రక్రియ ఆగిపోయింది. ఏడాదిన్నర నుంచి హెచ్ఎండీఏ, సంగారెడ్డి మున్సిపల్ అధికారుల చుట్టు అనుమతుల కోసం జనం తిరుగుతున్నారు. స్పష్టమైన ప్లాన్ లేకపోవడంతో నిబంధనల పేరుతో అనుమతులివ్వడంలో జాప్యం చేస్తూ పోతున్నారు.

పాత పద్ధతిలోనే అనుమతులు

కొత్త మాస్టర్ ప్లాన్ అమల్లోకి రాలేదు. దీని వల్ల ఇబ్బందులెదురవుతున్నది నిజమే. మాస్టర్ ప్లాన్ అలైన్‌మెంట్ మార్చే విషయం హెచ్ఎండీఏ పరిశీలనలో ఉంది. ప్రస్తుతం సంగారెడ్డి మున్సిపాలిటీలో పాత పద్ధతిలోనే ఇళ్ల నిర్మాణానికి అనుమతులిస్తున్నాం. మాస్టర్ ప్లాన్ అమల్లోకి వస్తే ప్రభుత్వానికి ఆదాయం సమకూరుతుంది.

- చంద్రశేఖర్, మున్సిపల్ కమిషనర్

సేవ చేయడమే కల్వకుంట్ల రంగారావు ఫౌండేషన్ లక్ష్యం



నవతెలంగాణ- సిద్దిపేటరూరల్

కల్వకుంట రంగారావు ఫౌండేషన్ ఆధ్వర్యంలో సిద్దిపేట రూరల్ మండల పరిధిలోని పుల్లూరు గ్రామంలో ఫౌండేషన్ చైర్మన్ కల్వకుంట్ల వంశీధర్ రావు బుధవారం రూరల్ గ్రామాలకు 12 జట్లకు క్రికెట్ కిట్లు అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ సిద్దిపేట పట్టణంలో జరుగుతున్న సీఎం కేసీఆర్ క్రికెట్ ట్రోఫీ భాగంగా రంగారావు ఫౌండేషన్ ఆధ్వర్యంలో యువతకు క్రికెట్ కిట్ అందిస్తామని తెలిపారు. గ్రామీణ యువకులు క్రీడల్లో ప్రతిభ కనబర్చాలన్నారు. రంగారావు ఫౌండేషన్ ద్వారా ఇతర సేవ కార్యక్రమాలు కూడా చేపడుతున్నామన్నారు. ఎవరికైనా ఎలాంటి సహాయం కావాలన్నా ఫౌండేషన్ సంప్రదించాలన్నారు. కార్యక్రమంలో రాజకుమార్ మమ్మద్ యూసఫ్ ,ఎండి ఖదీర్ అలీ, సురేష్ గౌడ్, రమేష్ ,వెంకట్ ,కిరణ్ గౌడ్ ,గిరి, రాజు, రంజిత్ తదితరులు పాల్గొన్నారు.

ఒక్కటైన ప్రేమ జంట



నవతెలంగాణ-అక్కన్నపేట

అక్కన్నపేట పోలీస్‌స్టేషన్ ఆవరణలో బుధవారం ఎంపీటీసీ పెసరి సాంబరాజు, గూడాటిపల్లి ఎంపీటీసీ బైరి రవి, గొల్ల కుంట సర్పంచ్ యాదగిరి ఆధ్వర్యంలో లంకొసిరి రాజు(23), మిట్టపల్లి అంజలి(19)లకు ప్రేమ వివాహం చేశారు. నాయకులు మాట్లాడుతూ వివాహం చేసుకోవడమే కాదు జీవితకాలం కలిసి జీవించాలన్నారు. ఎలాంటి ఇబ్బందులు లేకుండా అమ్మాయిని చూసుకోవాలని వరుడు రాజుకు సూచించారు.అక్కన్నపేట పేట యూత్ సభ్యులు పాల్గొన్నారు.

వార్డును అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తా



నవతెలంగాణ -గజ్వేల్

గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలోని 17 వార్డును అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని కౌన్సిలర్ లక్ష్మి కిషన్ రెడ్డి అన్నారు. బుధవారం స్థానిక శ్రీకృష్ణ ఆలయం వద్ద సీసీ రోడ్లకు ఆయన భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి హరీష్ రావు కృషితో వార్డును అన్ని రంగాల అభివృద్ధి చేస్తున్నట్లు ఆయన చెప్పారు. వార్డులో 70% సీసీ రోడ్ల పనులు పూర్తయినట్టు ఆయన చెప్పారు. మిగతా 30 శాతం పనులు త్వరలోనే పూర్తి చేస్తానని అన్నారు. అభివృద్ధి పనులకు నిధుల కేటాయింపు విషయంలో మంత్రి హరీష్ రావు ప్రత్యేక దృష్టి పెట్టినట్లు ఆయన చెప్పారు.

ప్రభుత్వ పాఠశాలలో మెరుగైన విద్య

డీఈఓ శ్రీనివాస్‌రెడ్డి



నవ తెలంగాణ-మిరుదొడ్డి

ప్రయివేటుకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో మెరుగైన విద్య అందుతుందని డీఈఓ శ్రీనివాస్ రెడ్డి అన్నారు. బుధవారం మిరుదొడ్డి మండలం రుద్రారం మిరుదొడ్డి గ్రామాలను ఆయన సందర్శించారు. ఉపాధ్యాయుల పనితీరును పరిశీలించారు. పదో తరగతి పరీక్షల్లో 100 శాతం మార్కు సాధించే విధంగా ప్రతి విద్యార్థికి నాణ్యమైన విద్యాబోధన అందించాలన్నారు. రుద్రారం ప్రాథమిక పాఠశాలలో మన ఊరు మన బడిలో జరిగిన పనులను పరిశీలించారు. పాఠశాలలో ఎఫ్ ఎల్ ఎన్ గురించి పాఠశాల ప్రధానోపాధ్యాయులు మల్లేశంను అడిగి తెలుసుకున్నారు డీఈఓ శ్రీనివాస్ రెడ్డిని ఉపాధ్యాయులు శాలువాతో సన్మానించారు. ఉపాధ్యాయుడు రాజిరెడ్డి మల్లేశం ఉపాధ్యాయులు అందె రామచంద్రం జి వెంకట్ రాజు ఎం బాలకృష్ణ భవాని అనిత పాల్గొన్నారు.

విద్యుత్ షాక్‌తో రైతు మృతి

నవతెలంగాణ-తొగుట



విద్యుత్ షాక్‌తో రైతు మృతి చెందిన సంఘటన మండల పరిధిలోని ఎల్ బంజర్ పల్లి గ్రామంలో బుధవారం చోటు చేసుకుంది. ఎస్ఐ కరుణాకర్ రెడ్డి తెలిపిన కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నా యి. ఆ గ్రామానికి చెందిన పిట్ల రామస్వామి(40) పొలం వద్దకు వెళ్లాడు. విద్యుత్ వైర్ తెగి పొలంలో పడినన విషయాన్ని గమనించలేదు. చూడకుండా వైరును తాకిన వెంటనే విద్యుత్ షాక్‌కు గురై పిట్ల రామస్వామి అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుని భార్య రేవళి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించినట్లు ఎస్ఐ తెలిపారు. మృతుడి కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.





ప్రశాంతంగా ఇంటర్ పరీక్షలు



నవతెలంగాణ-మెదక్ ప్రాంతీయ ప్రతినిధి

ఇంటర్‌మీడియట్ వార్షిక పరీక్షలు బుధవారం ప్రశాంతంగా ప్రారంభమయ్యాయి. సంగారెడ్డి, సిద్ధిపేట, మెదక్ మూడు జిల్లాల్లోనూ ఇంటర్ ప్రథమ సంవత్సరం విద్యార్థులు పరీక్షలు రాశారు. మూడు జిల్లాల్లో జరిగిన ఇంటర్ పరీక్షలను కలెక్టర్లు ఎ.శరత్, రాజర్షిషా, ప్రశాంత్ జీవన్ పాటిల్‌తో పాటు డీఐఈఓలు, ఇతర అధికారులు పరీక్షా కేంద్రాల్ని పరిశీలించారు. 9 గంటల తర్వాత పరీక్షకు వచ్చిన విద్యార్థులను కూడా కొన్ని సెంటర్లలో అనుమతించారు. ముందస్తుగా జరిగిన ఏర్పాట్ల వల్ల ఏలాంటి ఇబ్బందులు తలెత్తలేదు. ఇంటర్ ప్రథమ సంవత్సరం తెలుగు, హిందీ, ఉర్దూ, అరబిక్, సాంస్కృతం పరీక్ష జరిగింది. డీఈసీ మెంబర్లు, హెచ్‌పీసీ మెంబర్లు, ఫ్లయింగ్ స్క్వాడ్స్, సిట్టింగ్ స్క్వాడ్స్, డీఐఈఓలు పరీక్షల నిర్వహణను పర్యవేక్షించారు. ఏలాంటి ఆవాంతరాలు జరగకుండా చూశారు. సంగారెడ్డి జిల్లాలో 96.99 శాతం మంది విద్యార్థులు పరీక్షలకు హాజరయ్యారు. జిల్లా వ్యాప్తంగా 19605 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకావాల్సి ఉండగా 18819 మంది విద్యార్థులు హాజరయ్యారు. 786 మంది విద్యార్థులు మాత్రమే పరీక్షలకు గైరాజరయ్యారు. జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎ.శరత్, డీఐఈఓ గోవింద్‌రావు పరీక్షా కేంద్రాల్ని పరిశీలించి తనిఖీ చేశారు. మెదక్ జిల్లాలో 7427 మంది విద్యార్థులు పరీక్షలు రాయాల్సి ఉండగా బుధవారం 6899 మంది మాత్రమే పరీక్షలకు హాజరాయ్యరు. 528 మంది విద్యార్థులు పరీక్షలకు గైర్హాజరయ్యారు. సిద్దిపేట 9454 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకావాల్సి ఉండగా 8913 మంది పరీక్షలకుల హాజరయ్యారు. 541 మంది విద్యార్ధులు పరీక్షలకు గైరాజరయ్యారు.

పరీక్ష కేంద్రాలను తనిఖీ చేసిన కలెక్టర్

నవతెలంగాణ-మెదక్ రూరల్ : మెదక్‌లోని ఆజంపురలో గల ప్రభుత్వ బాలికల కళాశాల, గీత కళాశాలలో జరుగుచున్న మొదటి సంవత్సరం ఇంటర్మీడియట్ పరీక్ష కేంద్రాలను జిల్లా కలెక్టర్ రాజర్షి షా బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. చీఫ్ సూపరింటెండెంట్ కార్యాలయంలో సీసీవెబ్ కె మెరా ద్వారా ప్రశ్నాపత్రాల ఓపెనింగ్, పంపిణీని పరిశీలించారు. పరీక్షలు రాస్తున్న విద్యార్థులను పరిశీలించారు. జిల్లాలో 7427 మందికిగాను 6899 మంది 31 కేంద్రాలలో పరీక్షలు రాశారని తెలిపారు. 528 మంది విద్యార్థులు గైర్హాజరయ్యారని తెలిపారు

నవ తెలంగాణ - సిద్దిపేట: ఇంటర్ వార్షిక పరీక్షలు బుధవారం ప్రశాంతంగా ప్రారంభమయ్యాయి. ఇంటర్ విద్య అధికారి సూర్యప్రకాష్, ఏసిపి మహేందర్ పట్టణంలోని పలు సెంటర్లను పరిశీలించారు. ఈ సందర్భంగా డిఐఈఓ మాట్లాడుతూ జనరల్ విభాగంలో 9454 మందికి గాను 8913 మంది హాజరు కాగా, 541 మంది ఆబ్సెంట్ అయ్యారని, ఒకేషనల్ విభాగంలో 2462 మందికి గాను 2082 మంది హాజరయ్యారని, 380 ఆబ్సెంట్ అయ్యారని తెలిపారు. అన్ని సెంటర్ వద్ద 144 సెక్షన్ అమల్లో ఉందన్నారు. ఒక నిమిషం ఆలస్యంతో విద్యార్థులు ఎవరు లేటుగా రాలేదన్నారు. మొదటి రోజు ప్రశాంతంగా పరీక్ష జరిగిందన్నారు.

మోడల్ జీ20 ఇనిషియేటీవ్ జాతీయ యూత్ చాలెంజ్

నవతెలంగాణ-మెదక్ ప్రాంతీయ ప్రతినిధి

ఐఐటీ హైదరాబాద్, ఇండియన్ నేషనల్ యంగ్ అకాడమీ ఆఫ్ సైన్స్ (ఐఎన్‌వైఎఎస్)తో కలిసి మోడల్ జీ 20 జాతీయ స్థాయి యూత్ ఛాలెంజ్‌ని ప్రకటించింది. ఈ సందర్భంగా ఐఐటీ హైదరాబాద్ డైరెక్టర్, ప్రొపెసర్ బీఎస్ మూర్తి మాట్లాడుతూ ప్రధాని మోడీ నాయకత్వంలో జీ 20 చొరవను హెూస్ట్ చేసే అవకాశాన్ని పొందడం పట్ల ఐఐటీహెచ్ గర్వంగా ఉందన్నారు. జీ 20 నుంచి వచ్చిన సూచనల సమ్మేళనం ప్రపంచ స్థాయిలో విప్లవాత్మక సంస్కరణల కోసం సామాజిక భౌగోళిక రాజకీయాలకు గణనీయంగా దోహదపడుతుందన్నారు. మార్చి 15 2023 గ్రూప్ ఆఫ్ జీ20లో ఒక భూమి, ఒక కుటుంబం, ఒక భవిష్యత్ అనేవి ప్రధాన థీమ్‌గా ఉంటాయన్నారు. స్థితిస్థాపకమైన వృద్ధికి సైన్స్ రంగంలో తన నైపుణ్యాన్ని విస్తరిస్తుందన్నారు. యువ పరిశోధకులు, విద్యార్థులను సాధికారత, సైన్స్‌లో మహిళలను ప్రోత్సహించడం కోసం ఉపయోగపడుతుందన్నారు. సైన్స్, టెక్నాలజీ, ఇంజనీరింగ్, అగ్రికల్చర్, మ్యాథమెటిక్స్ కార్యకలాపాలను ప్లాన్ చేయడానికి, బలోపేతం చేయడానికి ఐఎన్‌వైఎఎస్ తన వంతుగా సహకరిస్తుందన్నారు. ఐఐటీహెచ్ డీన్ ప్రొపెసర్ చంద్రశేఖర్ శర్మ మాట్లాడుతూ ఎంఓఈ ద్వారా ఒక మోడల్ జీ-20 చొరవ అని 50 వేల కళాశాలలు, విశ్వవిద్యాలయాలు, సాంకేతిక సంస్థలలో విద్యార్థులను భాగస్వామ్యం చేయడం, సంభాషణ, ప్రపంచ సవాళ్లు, కాలానికి సంబంధించిన విధాన సమస్యలపై బహుపాక్షిక ప్రసంగం, సూక్ష్మ నైపుణ్యాలను బహిర్గతం చేయడం ఈ చొరవ కింది ఉంటాయన్నారు. ఈ కార్యక్రమం ఆరు నెలల పాటు కొనసాగుతుందన్నారు. దేశ వ్యాప్తంగా ఉన్న అన్ని కళాశాలల విద్యార్థుల కోసం ఒక వ్యాసరచణ పోటీతో ప్రారంభించి, చర్చ తర్వాత చివరకు వక్తృత్వ పోటీతో ముగుస్తుందన్నారు. జీ-20 షెర్పా సంతకం చేసిన మెరిట్ సర్టిఫికెట్‌తో పాటు ఆరుగురు విద్యార్థుల తుది అవార్డును పంచుకుంటారన్నారు.

సీఎం సహా నిధితో కొండంత అండ: ఎమ్మెల్సీ యాదవరెడ్డి



నవతెలంగాణ- గజ్వేల్

ముఖ్యమంత్రి సహా నిధి పేదలకు కొండంత అండగా ఉంటుందని మెదక్ ఎమ్మెల్సీ డాక్టర్ యాదవ రెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన వారికి సీఎం సహాయ చెక్కులను ఆయన పంపిణీ చేశారు. గజ్వేల్ మండలం సింగాటం గ్రామానికి చెందిన స్నేహకు రూ.56 వేలు, సామలకు రూ.48 వేలు, పోచమ్మకు రూ.30 వేలు, బయ్యారం నవీన్‌కు రూ.20 వేలు, గజ్వేల్ రాజేశ్వర్‌కు రూ.12 వేలు, షేక్ షరీఫ్‌కు రూ.30 వేల చెక్కులను అందించారు. కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు నక్క రేగొండ, మండల టిఆర్ఎస్వి అధ్యక్షులు పంగ మోహన్ బాబు, సింగయపల్లి సర్పంచ్ వేణుగోపాల్ రావు, నాయకులు జిన్నా కృష్ణ, రాజు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా మూలనక్షత్ర విశేష పూజలు



నవతెలంగాణ వర్గల్

వర్గల్ శ్రీ విద్యా ధరి క్షేత్రంలో బుధవారం మూలా నక్షత్ర విశేష పూజలు వైభవంగా జరిగాయి. ఆలయ వ్యవస్థాపక చైర్మన్, బ్రహ్మశ్రీ యాయవరం చంద్రశేఖర శర్మ సిద్ధాంతి నేతృత్వంలో వేద పండితులు, ఆలయ అర్చకులు మూల ఉత్సవానికి అంకురార్పణ చేశారు. అమ్మవారికి విశేష పంచామృతాభిషేకం, అలంకరణ, ప్రత్యేక పూజలు చేశారు.

సమన్వయంతో పని చేయాలి: ఎమ్మెల్యే



నవతెలంగాణ రాయికోడ్

అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పని చేసి ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజలకు చేరేలా పని చేయాలని ఆందోల్ ఎమ్మెల్యే చంటి క్రాంతికిరణ్ తెలిపారు. బుధవారం మండల ప్రజా పరిషత్ ఆవరణలోని ఐకెపి భవనంలో ఎంపిపి అధ్యక్షురాలు సారా మమత అశోక్ ఆధ్వర్యంలో మండల సాధారణ సర్వ సభ్య సమావేశం జరిగింది. పలువురు సర్పంచులు, ఎంపిటిసి గ్రామాల్లో నెలకొన్న సమస్యలు అధికారుల దృష్టికి తీసుకొచ్చిన పరిష్కారం కావడం లేదని తెలిపారు. విద్యుత్, పంచాయతీ రాజ్, ఈజీఎస్ అధికారుల పై సభ్యులు ఫైర్ అయ్యారు. ఎమ్మెల్యే క్రాంతికిరణ్ కల్పించుకుని తమ వృత్తిని ఇష్టంతో ప్రజలకు ఉపయోయోగపడే విధంగా పని చేయాలన్నారు. కష్టమనిపిస్తే ఉద్యోగం వదిలి ఇంట్లో కూర్చోవాలని హెచ్చరించారు. ముఖ్యమంత్రి కేసీఆర్ పరిపాలనలో తెలంగాణ ప్రభుత్వం ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశ పెట్టి దేశంలోనే ఆదర్శంగా ఉందన్నారు. గ్రామాల్లో ప్రజాప్రతినిధులు అధికారులు ఖాళీ స్థలలను గుర్తించాలని సూచించారు. ఇళ్ల స్థలాలు లేని నిరుపేదలకు ప్రభుత్వం పంపిణీ చేసేందుకు సిద్ధంగా ఉందన్నారు. ఇల్లు లేని నిరుపేదలకు ఇల్లు నిర్మిచుకునేందుకు రూ.3 లక్షలు ప్రభుత్వం మంజూరు చేస్తుందన్నారు. అనంతరం హిందూ గ్రామంలో నల్ల పోచమ్మ దేవాలయంలో ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ మమత అశోక్, జెడ్పిటిసి మల్లికార్జున్ పాటిల్, తహాశీల్దార్ ప్రభులు, డిప్యూటీ తహాశీల్దార్ విజయ్ కుమార్, ఎంపిడిఓ వెంకటేశం, ఆత్మ కమిటీ చైర్మన్ చేవెళ్ల విట్టల్, ఎంపిటిసిలు మొగులప్ప, పండరి, కృష్ణ, వీణరాని, సర్పంచుల ఫోరమ్ మండల అధ్యక్షుడు ప్రభాకర్ రెడ్డి, జిల్లా సర్పంచుల ఫోరమ్ జిల్లా ఉపాధ్యక్షుడు సంగమేశ్వర్ పాటిల్, ఆయా గ్రామాల సర్పంచులు కేదారి నాథ్ పాటిల్, సంతోష్ పాటిల్, హన్మంతు, కృష్ణ, నాగార్జున, విట్టల్ రెడ్డి, మహిపాల్ రెడ్డి, సలీం, బస్వరాజ్, నరేష్, అధికారులు అభినాష్ వర్మ శశికుమార్, జానకి రాం, విష్ణు, వైద్యాధికారి డాక్టర్ శ్రావణ్, వెటర్నరీ డాక్టర్ హర్షవర్ధన్ రెడ్డి పాల్గొన్నారు.

బ్రెయిన్ డెడ్‌తో మరణించిన ఎస్సై సుభాష్‌చందర్ అవయవదానం



నవతెలంగాణ-సంగారెడ్డి

బ్రెయిన్‌డెడ్‌తో మరణించిన ఎస్సై సుభాష్‌చందర్ అవయవాలను దానం చేయడానికి ఆయన కుటుంబీకులు ముందుకొచ్చారు. సుభాష్‌చందర్ కుటుంబానికి తక్షణ సహాయం కింద పోలీస్ సంఘం అధ్యక్షులు దుర్గారెడ్డి, ట్రెజరర్ ఆసిఫ్ అలీ రూ.20 వేలు అందజేశారు. సంగారెడ్డి టౌన్ పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐగా విధులు నిర్వహిస్తున్న కొమ్ముల సుభాష్ చందర్ మరణానికి ఎస్పీ ఎం.రమణ కుమార్ సంతాపం తెలిపారు. బుధవారం అదనపు ఎస్పీ టి.ఉషావిశ్వనాథ్ సంగారెడ్డి పట్టణంలోని అస్తబల్‌లో గల సుభాష్‌చందర్ ఇంటికి వెళ్లి ఆయన మృతదేహానికి నివాళులర్పించారు. అతని కుటుంబ సభ్యులను పరామర్శించారు. మృతుడి కుటుంబానికి అన్ని బెనిఫిట్స్ వచ్చే విధంగా చర్యలు తీసుకుంటామని అదనపు ఎస్పీ టి.ఉషావిశ్వనాథ్ తెలిపారు. తండ్రి అవయవాలను దానం చేయడానికి ముందుకొచ్చిన సునీల్‌ను, కుటుంబ సభ్యులను అడిషనల్ ఎస్పీ అభినందించారు. కార్యక్రమంలో సంగారెడ్డి టౌన్ ఇన్స్పెక్టర్ శ్రీధర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ నెల 11న రాత్రి భోజనం అనంతరం ఇంటిలోనికి వెళ్లడానికి మెట్లు ఎక్కుతున్న తరుణంలో ప్రమాదవశాత్తు కాలుజారి కింద పడిపోవడంతో సుభాష్‌చందర్ తలకు బలమైన గాయమైంది. తీవ్ర రక్తస్రావం కావడంతో చికిత్స నిమిత్తం యశోద హాస్పిటల్‌కు తరలించారు. చికిత్స పొందుతూ ఈ నెల 14న అర్ధరాత్రి సుభాష్‌చందర్ మరణించారు.

చిట్కుల్‌లో ఫ్లెక్సీల వివాదం





- నీలం మధు ఫ్లెక్సీలను తొలగించిన జీహెచ్ఎంసీ సిబ్బంది
- నిలదీసిన అభిమానుల అరెస్టుకు యత్నం

నవతెలంగాణ - పటాన్ చెరు

అందరివాడుగా ముందుకు వెళుతున్న బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నీలం మధు ముదిరాజ్ జన్మదిన వేడుకలను పురస్కరించుకుని ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలను పటాన్‌చెరు జీహెచ్ఎంసి సిబ్బంది అత్యుత్సాహంతో తొలగించడంతో బుధవారం ఉదయం నుంచి సాయంత్రం వరకు తీవ్ర ఉద్రిక్తత చోటుచేసుకుంది. పటాన్‌చెరులో ఏర్పాటుచేసిన ఫ్లెక్సీలను సిబ్బంది తొలగించడంతో మధు అభిమానులు కార్యకర్తలు జిహెచ్ఎంసి కార్యాలయానికి చేరుకొని కమిషనర్‌ను నిలదీశారు. ఇకపై తొలగించమని మాట ఇవ్వడంతో అభిమానులు వెనుతిరిగారు. ముత్తంగి పరిధిలోని రింగ్ రోడ్డు వద్ద ఫ్లెక్సీలను తొలగించడం గమనించి అభిమానులు సిబ్బందిని నిలదీశారు. దీంతో ఇరువర్గాల మధ్య తీవ్ర వాగ్వాదం చోటు చేసుకుంది. సమాచారం అందుకున్న పటాన్‌చెరు పోలీసులు చిట్కుల్ చేరుకుని కార్యకర్తలను అరెస్టు చేసే ప్రయత్నం చేశారు. నీలం మధు అభిమానులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పోలీసులకు ఎదురు తిరిగారు. నీలం మధు అభిమానులు కార్యకర్తలు నియోజకవర్గ స్థాయి నుంచి పెద్ద సంఖ్యలో చిట్కుల్ చేరుకోవడంతో జనసంద్రంగా మారి తీవ్ర ఉద్రిక్తత చోటు చేసుకుంది. తొలగించిన ఫ్లెక్సీల వీడియోలు, ఫొటోలను కేటీఆర్ వాట్సప్‌కు పంపారు. పరిస్థితిని గమనించిన పోలీసులు వెనుదిరగక తప్పలేదు. కార్యకర్తలు, అభిమానులు అభిమానంతో పెట్టిన ఫ్లెక్సీలను చిట్కుల్, ముత్తంగి పంచాయతీ పరిధిలో జిహెచ్ఎంసి సిబ్బంది తొలగించటం ఎంతవరకు సమంజసమని, అన్యాయాన్ని అడ్డుకుంటే అరెస్టు చేస్తారా అని నీలం మధు ముదిరాజ్ ఉద్విగ్నంగా మాట్లాడారు. డబ్బుతో అన్నింటినీ సాధించలేరని డబ్బుంటే ఇంట్లోనూ బ్యాంకులోను దాచుకోవచ్చని ప్రజల అభిమానాన్ని చూరగొనలేరన్నారు. గతంలో చాకలి ఐలమ్మ విగ్రహావిష్కరణ, అయ్యప్ప పడిపూజ, శివోత్సవం తదితర ప్రజా సంక్షేమ, భక్తి, సామాజిక పరమైన కార్యక్రమాలలో కూడా ఇదే విధంగా తమ ఫ్లెక్సీలను చింపేశారని గుర్తు చేశారు. అప్పుడు తమ కార్యకర్తలు. అభిమానులు సహనం పాటించారని, భవిష్యత్తులో ఇదే పరిస్థితి కొనసాగితే తీవ్ర పరిణామాలు తప్పవని హెచ్చరించారు. అధికారుల తీరుపై తీవ్ర ఆగ్రహంతో ఉన్న కార్యకర్తలు అభిమానులను ఆయన శాంతింపజేశారు.

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ

నవతెలంగాణ-కొండాపూర్

మండలానికి సంబంధించిన రూ.13,71000ల విలువ కలిగిన 31 చెక్కులను లబ్దిదారులకు టీఎస్‌హెచ్‌డిసి ఛైర్మెన్ చింత ప్రభాకర్ బుధవారం అందజేశారు. మల్లెపల్లి గ్రామానికి చెందిన చాకలి పరందామకు రోడ్డు ప్రమాదంలో మృతి చెందగా.. ఆయనకు బీఆర్ఎస్ సభ్యత్వం ఉన్నందున రెండు లక్షల రూపాయలు బీమా అందజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు ఎం.విట్టల్, మల్లెపల్లి సర్పంచ్ జగదీష్, ఎంపిటిసి రాందాస్, సర్పంచుల ఫోరం అధ్యక్షుడు రుక్మద్దీన్, ప్రధాన కార్యదర్శి గోవర్ధన్ రెడ్డి, రామప్ప, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.



నవతెలంగాణ

2

సంగారెడ్డి

గురువారం 16 మార్చి 2023

సంక్షేమ పథకాలకు ఆకర్షితులై బీఆర్ఎస్‌లోకి చేరికలు

నవతెలంగాణ-నారాయణఖేడ్, కల్హేర్



రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై ఇతర పార్టీల కార్యకర్తలు భారీగా బీఆర్ఎస్‌లో చేరుతున్నారని ఖేడ్ ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్ రెడ్డి అన్నారు. సిర్గాపూర్ మండల మరియు గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ వార్డ్ సభ్యులు బ్యాగరి లక్ష్మయ్య, బ్యాగరి బాలయ్య బుధవారం క్యాంపు ఆఫీస్‌లో ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్ఎస్ కండువా కప్పుకున్నారు. ఈ సందర్భంగా లక్ష్మయ్య మాట్లాడుతూ.. సీఎం కేసీఆర్ సారథ్యంలో ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి చొరవతో తమ ప్రాంతంలో జరుగుతున్న అభివృద్ధిని చూసి బీఆర్ఎస్‌లో చేరినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఖేడ్ జెడ్పీటీసీ రాథోడ్ లక్ష్మీబాయి రవీందర్ నాయక్, పార్టీ సిర్గాపూర్ మండలాధ్యక్షులు సంజీవ్‌రావు పాటిల్, కంగ్టి మండలాధ్యక్షుడు ఎస్కే గంగారాం, ఖేడ్ మండల ఎంపీపీ తనయులు రమేష్ చౌహాన్, ఖేడ్ మండల కో ఆప్షన్ సభ్యులు నవాబ్, మాజీ ఎంపీపీ జీవుల నాయక్, తడ్కల్ సర్పంచ్ మనోహర్ తదితరులు పాల్గొన్నారు.



విలేకరుల కాలనీలో నూతన బోరు ప్రారంభం

నవతెలంగాణ-నారాయణఖేడ్

నియోజకవర్గంలోని పాత్రికేయ మిత్రుల ఇండ్ల నిర్మాణ పనులను మరియు నూతన బోర్‌ను బుధవారం ఖేడ్ ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్ రెడ్డి ప్రారంభించారు. అనంతరం విలేకరుల మిత్రులు ఎమ్మెల్యేను ఘనంగా శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మెన్ రుబీనా నజీబ్, వైస్ ఛైర్మెన్ అహిర్ పరశురాం, మార్కెట్ కమిటీ వైస్ ఛైర్మన్ విజయ్ బుజ్జి, ఖేడ్ మున్సిపల్, బీఆర్ఎస్ మండలాధ్యక్షులు నగేష్ సేట్, మున్సిపల్ కౌన్సిలర్లు స్వప్న అభిషేక్ షెట్కార్, సంధ్యారాణి రామక్రిష్ణ, మీడియా మిత్రులు పాల్గొన్నారు.



బీజేపీ నుంచి బీఆర్ఎస్‌లోకి..

నవతెలంగాణ-పుల్కల్

పుల్కల్ మండల కేంద్రానికి చెందిన బీజేపీ నాయకులు ఈడిగి శ్రావణ్ కుమార్ బుధవారం ఆందోల్ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ నివాసంలో బీఆర్ఎస్‌లో చేరారు. ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై బీఆర్ఎస్‌లో చేరినట్టు శ్రావణ్‌కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ చౌటకూర్ మండలాధ్యక్షులు శివ కుమార్, నాయకులు జాఫర్ తదితరులు పాల్గొన్నారు.



బలవంతంగా భూములు తీసుకోవడం మానుకోవాలి

నవతెలంగాణ-పటాన్‌చెరు

రాష్ట్ర ప్రభుత్వం రైతుల భూములను బలవంతంగా తీసుకోవడం మానుకోవాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు బి నాగేశ్వరరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం మండలంలోని పెద్ద కంజర్ల గ్రామంలోని సర్వే నెంబర్ 120,121,125లలోని భూములను సిఐటియు బృందం పరిశీలించింది. జిల్లా రెవెన్యూ అధికారులు ఇచ్చిన నోటీసులు పరిశీలించారు. ఈ సందర్భంగా నాగేశ్వరరావు మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం పెద్ద కంజర్ల గ్రామంలో లాజిస్టిక్ పార్కు ల కోసం, టౌన్ షిప్ ల కోసం 280 ఏకరాలు తీసుకొంటుందన్నారు. గ్రామ రైతులకు నోటీసు లు ఇచ్చారని అన్నారు. రైతుల భూముల్లో వరి, పత్తి, కూరగాయలు వేశారని అన్నారు. ఎంతో విలువైన భూములను బలవంతంగా తీసుకోవడం మానుకోవాలని చెప్పారు. రైతులు భూములు ఇవ్వడానికి సిద్ధంగా లేరని.. రియల్ ఎస్టేట్ వ్యాపారం కోసం 126 సర్వే నెంబర్ లో 10 ఏకారాల భూమిలో రెడిమిక్స్ పెట్టి ఆక్రమించుకున్నారన్నారు. పెద్ద కంజర్ల గ్రామం లోని ప్రభుత్వ భూమిని రియల్ ఎస్టేట్ వారు ఆక్రమించు కునున్నరన్నారు. ఆక్రమించుకున్న భూములు జిల్లా అధికారులకు ఎందుకు కనిపించడం లేదన్నారు. గ్రామంలో గ్రామ సభ నిర్వహించి రైతుల అభిప్రాయాలు తీసుకోవాలన్నారు. 2013 చట్టం ప్రకారం తప్పని పరిస్థితుల్లో రైతులు ఒప్పుకుంటే అమలు చేయాలన్నారు. బహిరంగ మార్కెట్లో ఏకరకు 5 కోట్ల రూపాయల పలుకుతోందని. గ్రామ రైతులకు న్యాయం జరిగే వరకు రైతులతో కలిసి పోరాడుతామన్నారు. ఈ కార్యక్రమంలో మైసాయ్య, శేఖర్, రైతులు పాల్గొన్నారు



పేదలకు కంటివెలుగు ఎంతో ఉపయోగకరం

నవతెలంగాణ-జహీరాబాద్

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన కంటి వెలుగు కార్యక్రమం నిరుపేద ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉన్నదని మొగుడంపల్లి మండల కో ఆప్షన్ సభ్యులు హర్ష జమా పటేల్ అన్నారు. బుధవారం మొగుడంపల్లి మండలం మాడిగి గ్రామంలోని ప్రాథమికోన్నత పాఠశాలలో కంటివెలుగు శిబిరాన్ని ప్రారంభించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంత ప్రజలు పట్టణ ప్రాంతాలకు వెళ్లి కండ్లను పరీక్ష చేయించుకోవాలంటే ఖర్చుతో కూడుకున్నదని.. అలాంటి వారికి ఈ కంటి వెలుగు శిబిరాలు ఎంతో ఉపయోగకరంగా ఉంటున్నాయన్నారు. ఈ శిబిరాల్లో ఉచితంగా పరీక్షలు చేయడంతోపాటు అవసరమైన వారికి కండ్లద్దాలను కూడా ఉచితంగా అందజేస్తారన్నారు. 18 ఏండ్లు నిండిన ప్రతీ ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. సర్పంచ్ సునీత, పంచాయతీ కార్యదర్శి ఉమ్మె నిశాత్, ఉప సర్పంచ్ గఫ్ఫార్ అహ్మద్, వైద్యులు డాక్టర్ పృథ్విని, సత్యవతి, మెడికల్ సిబ్బంది, ఆశా వర్కర్స్, అంగన్వాడీ టీచర్స్, పాఠశాల చైర్మన్ ఖాజీ సలాహుద్దీన్, స్టాఫ్, వార్డ్ మెంబెర్స్ హమీద్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులు పంపిణీ

నవతెలంగాణ-గుమ్మడిదల

మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన లబ్దిదారులకు కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను బుధవారం మండల ప్రజా ప్రతినిధుల చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా తహసీల్దార్ సుజాత మాట్లాడుతూ.. మండలానికి చెందిన 16 మంది లబ్దిదారులకు 16 లక్షల పైచిలుకు విలువ గల చెక్కులను ఎంపీపీ సద్ది ప్రవీణ విజయభాస్కర్ రెడ్డి, జెడ్పీటీసీ కుమార్ గౌడ్, సర్పంచ్ చిమ్ముల నరసింహారెడ్డి చేతుల మీదుగా పంపిణీ చేశామన్నారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ మొగులయ్య, వార్డు సభ్యులు కే రవీందర్ రెడ్డి, ఎస్ జైపాల్ రెడ్డి, ఆర్ ఐ శ్రీనివాస్ రెడ్డి, నాయకులు చిమ్ముల గోవర్ధన్ రెడ్డి, ఎన్ వెంకటేశం గౌడ్, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులను వేగవంతం చేయండి

నవతెలంగాణ-సంగారెడ్డి



జిల్లాలో చేపట్టిన వివిధ అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్.శరత్ సంబంధిత అధికారులకు ఆదేశించారు. బుధవారం కలెక్టర్ ఛాంబర్‌లో పంచాయతీరాజ్, విద్య, పంచాయితీ, గ్రామీణ అభివృద్ధి శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. మన ఊరు-మనబడి, స్పెషల్ డెవలప్మెంట్ ఫండ్స్, బీటీ రెన్యువల్స్, సిసి రోడ్స్, లేబర్ మొబలైజేషన్, ప్రాపర్టీ టాక్స్ వసూలు, తదితర అంశాలపై అదనపు కలెక్టర్ వీరారెడ్డితో కలిసి సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. వివిధ శాఖల ద్వారా జిల్లాలో చేపట్టిన అభివృద్ధి పనులు వేగవంతంగా పూర్తి చేయాలని, అందుకు ఆయా అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. ఉపాధి హామీ పథకంలో చేపట్టిన సిసి రోడ్స్ పనులను వేగవంతం చేయాలని, ప్రతిరోజు లక్ష్యాన్ని నిర్దేశించుకుని పని జరిగేలా చూడాలన్నారు. చేసిన పనులకు సంబంధించి ఎప్పటికప్పుడు రికార్డు చేసి ఎఫ్‌టిఓలు జనరేట్ చేయాలని పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ అధికారులకు ఆదేశించారు. మన ఊరు మన బడి పనులు త్వరిత గతిన పూర్తి కావాలన్నారు. పెండింగ్ ఎఫ్‌టిఓ (ఫండ్ ట్రాన్స్ఫర్ ఆర్డర్) లన్నింటిని వెంటనే అప్లోడ్ చేయాలని సూచించారు. పెయింటింగ్, డ్యూయల్ డెస్కుల ఏర్పాటు, తదితర పనులు పూర్తయ్యేలా చర్యలు చేపట్టాలని డీఈవోకు సూచించారు. స్పెషల్ డెవలప్మెంట్ ఫండ్ (ఎస్‌డిఎఫ్)తో చేపట్టిన పనుల పురోగతి, బీటీ రెన్యువల్స్ పనులకు సంబంధించి ఆయా అధికారులతో కలెక్టర్ చర్చించారు. ప్రతీ గ్రామ పంచాయతీలో ఎస్‌డిఎఫ్‌లో వందశాతం పనులు గ్రౌండింగ్ చేసి పనులు పూర్తయ్యేలా చర్యలు చేపట్టాలని డిపిఓకు ఆదేశించారు. ఈనెల 20 లోగా 50 శాతం లేబర్ మొబలైజేషన్ కావాలని స్పష్టం చేసారు. పనులు చేయని ఆయా సిబ్బందిపై చర్యలు తీసుకోవాలని డి ఆర్‌డిఓకు సూచించారు. లేబర్ మొబలైజేషన్, అభివృద్ధి పనులు నెమ్మదిగా కొనసాగుతుండడంపై కలెక్టర్ అసంతృప్తిని వ్యక్తం చేశారు. ఈనెల 20లోగా అన్ని గ్రామ పంచాయతీలలో వంద శాతం పన్ను వసూళ్లు కావాలని స్పష్టం చేశారు. ఆయా విషయాలలో సంబంధిత అధికారులు ప్రత్యేక దృష్టి సారించి పనులు త్వరితగతిన పూర్తయ్యేలా చొరవ చూపాలని కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో డిఆర్‌డిఓ శ్రీనివాసరావు, డిపిఓ సురేష్ మోహన్, డీఈవో నాంపల్లి రాజేష్, పంచాయతీరాజ్‌శాఖ ఈఈ జగదీశ్వర్, తదితర ఇంజనీరింగ్ ఈఈ లు, ఏపీడి జయదేవ్ తదితరులు పాల్గొన్నారు.

గ్రామాలభివృద్ధికి ప్రభుత్వం కృషి



నవతెలంగాణ-నారాయణఖేడ్

గ్రామాలభివృద్దే లక్ష్యంగా ప్రభుత్వం కృషి చేస్తున్నదని ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి అన్నారు. మండలంలోని సంజీవన్‌రావుపేట్‌లో బుధవారం సీసీరోడ్లకు భూమిపూజ, పలు అభివృద్ధి పనులను ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ముప్పై లక్షల రూపాయల ఈజీఎస్, రూ.10 లక్షల ఎస్‌డీఎఫ్ నిధులతో గ్రామంలోని వివిధ కాలనీల్లో సీసీరోడ్డు మంజూరు అయ్యాయన్నారు. అలాగే గ్రామంలో అంబేద్కర్ భవన అదనపు నిర్మాణానికి రూ.3.5లక్షల రూపాయలను గ్రామ పంచాయతీ నిధుల నుంచి అందజేశారు. ఎస్సీ వాడలో రూ.5 లక్షల రూపాయలతో నూతనంగా నిర్మించిన సీసీరోడ్డును ప్రారంభించారు. ఈ సందర్భంగా స్థానికులు ఎమ్మెల్యేని చర్చికి ఆహ్వానించి క్రైస్తవ సోదరులు ప్రత్యేక ప్రార్థనలు చేసి.. ఎమ్మెల్యేని సన్మానించారు. గ్రామంలో నూతనంగా నిర్మించిన మసీదును ఎమ్మెల్యే సందర్శించగా.. ముస్లిం సోదరులు సన్మానించారు. బీఆర్ఎస్ సీనియర్ నాయకులు బాల్‌రెడ్డి అనారోగ్యంతో ఆసుపత్రిలో చికిత్స పొంది ఇంటికి వచ్చిన విషయం తెలుసుకొని వారిని పరామర్శించారు. ఈ కార్యక్రమాలలో కల్హేర్ మండల జెడ్పీటీసీ నర్సింహారెడ్డి, ఖేడ్ మండల జెడ్పీటీసీ రాథోడ్ లక్ష్మీబాయి రవీందర్ నాయక్, ఎంపీపీ తనీయులు కర్ర రమేష్ చౌహాన్, బీఆర్ఎస్ మండల మాజీ అధ్యక్షులు సాయి రెడ్డి, ఎంపీటీసీ భూపాల్, సర్పంచ్ విట్టల్, ఉప సర్పంచ్ సద్గుణ విట్టల్ రెడ్డి, వార్డు సభ్యులు స్వరూప సాయిలు తదితరులు పాల్గొన్నారు.

మహిళా సంఘాలకు జీరో వడ్డీ చెక్కులు పంపిణీ





నవతెలగాణ-మనూర్, నారాయణఖేడ్

మనూర్, నారాయణఖేడ్ మండలాల మహిళా సంఘాలకు సున్నా(జీరో) వడ్డీ చెక్కులను బుధవారం ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్‌రెడ్డి పంపిణీ చేశారు. మనూర్ మండలంలోని 402 గ్రూపులకు గాను రూ.1,36,57,000, నారాయణఖేడ్ మండలంలోని 896 గ్రూపులకు రూ.2,59,11,000 విలువ గల చెక్కులను అందజేశారు. అలాగే ఖేడ్ మండలంలోని 126 మందికి స్టార్ట్ అఫ్ విలేజ్ ఎంట్రీపినార్స్ కింద వారి ఉపాధికి ఇరవై ఆరు లక్షల నలభై వేల రూపాయలను అందించారు. ఎస్‌విపి వ్యవసాయ ఉత్పత్తిదారుల సంఘాలకు ఈక్విటీ గ్రాంట్ ద్వారా రూ.7,25,700ల చెక్కును అందజేశారు. మనూర్‌లో మండల ఎంపీపీ కోంగరి జయశ్రీ మోహన్ రెడ్డి, జెడ్పీటీసీ తనయులు నాగేందర్, ఎంపీటీసీలు రాజశేఖర్ రెడ్డి, రాములు, సర్పంచ్ శివాజీరావు, బీఆర్ఎస్ మండలాధ్యక్షులు విట్టల్ రావు వివిధ గ్రామాల సర్పంచ్‌లు, మండల నాయకులు, ఖేడ్‌లో మండల జెడ్పీటీసీ రాథోడ్ లక్ష్మీబాయి రవీందర్ నాయక్, ఎంపీపీ తనయులు రమేష్ చౌహాన్, ఎంపీటీసీ అశోక్ రెడ్డి, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, మండల నాయకులు, అధికారులు, డ్వాక్రా మహిళలు పాల్గొన్నారు.

రైతులకు ఇండ్ల స్థలాల పట్టాల పంపిణీ



నవతెలంగాణ-జిన్నారం

జిన్నారం గ్రామ పరిధిలోని సర్వే నంబర్ 1లో హెచ్ఎండిఏ చేపడుతున్న అభివృద్ధి పనుల కోసం భూములను అందించిన ప్రతి రైతుకి సంపూర్ణ న్యాయం అందించామని పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. బుధవారం జిన్నారం గ్రామపంచాయతీ ఆవరణలో ఏర్పాటు చేసిన సమావేశంలో 53 మంది రైతులకు ఎకరాకు 600 గజాల చొప్పున హెచ్ఎండిఎ లేఔట్‌లో ఇళ్ల స్థలాల పటాలను ఎమ్మెల్యే పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అభివృద్ధి కార్యక్రమాలకు భూములను అందించిన రైతులకు కృతజ్ఞతలు తెలిపారు. అత్యాధునిక వసతులతో కూడిన లేఔట్‌లో రైతులు కోరుకున్నచోట స్థలాన్ని అందించనున్నట్టు చెప్పారు. అభివృద్ధి జరిగేటప్పుడు కొద్ది మేర నష్టం జరగడం సహజమని, నష్టపోయిన ప్రతీ ఒక్కరికి పూర్తిస్థాయిలో న్యాయం అందించేందుకు ప్రభుత్వం అండగా నిలుస్తున్నదన్నారు. జిల్లా పరిషత్ వైస్ ఛైర్మెన్ ప్రభాకర్, బీఆర్ఎస్ రాష్ట్ర నేత, వెంకటేష్ గౌడ్, గ్రామ సర్పంచ్ లావణ్య శ్రీనివాస్ రెడ్డి, ఉప సర్పంచ్ సంజీవ, తహసీల్దార్ దశరథ్ సింగ్, ఎంపీటీసీ కొరబోయిన లావణ్య నరేష్, మాజీ ఎంపీటీసీ అంతిరెడ్డిగారి శ్రీనివాస్‌రెడ్డి, గ్రామపంచాయతీ పాలకవర్గం సభ్యులు, బీఆర్ఎస్ మండలాధ్యక్షులు రాజేష్, గ్రామస్తులు, రైతులు పాల్గొన్నారు.

సర్కార్ స్కూల్‌కు రూ.6 లక్షల విరాళం

- ఆధ్యాత్మికవేత్త భద్రారెడ్డి దాతృత్వం
- కార్పొరేట్ స్కూల్‌కు ధీటుగా బర్దిపూర్ సర్కార్ బడి వార్షికోత్సవ వేడుకలు
- ఆకట్టుకున్న సాంస్కృతిక కార్యక్రమాలు



నవతెలంగాణ-ఝరాసంగం

మండలంలోని బర్దిపూర్ ప్రభుత్వ పాఠశాలకు రూ.6 లక్షల విరాళాన్ని అందజేసి ఆధ్యాత్మికవేత్త కొలన్ భద్రారెడ్డి తన దాతృత్వాన్ని చాటుకున్నారు. అంతేకాకుండా బర్దిపూర్‌ను దత్తత తీసుకుని గ్రామ ముఖద్వారం, ఆశ్రమానికి రాజగోపురం ఏర్పాటు చేశారు. అయితే మంగళవారం రాత్రి బర్దిపూర్ ప్రాథమిక పాఠశాల వార్షికోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ వేడుకల్లో భద్రారెడ్డి పాల్గొన్నారు. ముందుగా గ్రామస్తులు మర్యాదపూర్వకంగా హనుమాన్ మందిర్ నుంచి భారీ కాన్వాయ్‌తో భాజాభజంత్రీల మధ్య టపాసులు పేలుస్తూ భద్రరెడ్డిని ప్రాథమిక పాఠశాల వరకు ఊరేగించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఉపాధ్యాయులు, వివిధ గ్రామాల సర్పంచులతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేశారు. ఈ సందర్భంగా గ్రామానికి సేవలందిస్తున్న ఆధ్యాత్మికవేత్త భద్రారెడ్డిని గ్రామస్తులు, సర్పంచులు, నాయకులు పూలమాలతో ఘనంగా సన్మానించారు. ఝరాసంగం, రాయికోడ్ సర్పంచుల ఫోరం అధ్యక్షులు జగదీశ్వర్, ప్రభాకర్‌రెడ్డి, ఝరాసంగం విద్యాధికారి శ్రీనివాస్, బర్దిపూర్ గ్రామ సర్పంచ్ శివలక్ష్మి క్రిష్ణ మాట్లాడుతూ.. సమాజంలో చాలా మంది ధనవంతులు ఉన్నప్పటికీ దానగుణ స్వభావం కొందరికే ఉంటుందని.. అటువంటి వ్యక్తుల్లో హైదరాబాద్ నిజాంపేట్‌కు చెందిన ఆధ్యాత్మికవేత్త కోలన్ భద్రారెడ్డి ముందు వరుసలో ఉన్నారని కొనియాడారు.

తదనంతరం ప్రాథమిక పాఠశాల విద్యార్థులు చేపట్టిన పలు సాంస్కృతిక కార్యక్రమాలను గ్రామస్తులను, వివిధ గ్రామాల నుండి వచ్చిన ఉపాధ్యాయులను ఆకట్టుకున్నాయి. ప్రభుత్వ పాఠశాల వార్షికోత్సవం వేడుకలు వైభవంగా నిర్వహించడంతో వివిధ మండలాల నుండి వచ్చిన అధికారులు, ఉపాధ్యాయులు, బర్దిపూర్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు జీవన్‌రావు, సంగారెడ్డి, శ్రీనివాసులను అభినందించారు. గ్రామస్తులందరికీ సభ అనంతరం విందు కార్యక్రమం ఏర్పాటు చేశారు.

21న గీతంలో ప్రపంచ జల దినోత్సవం

నవతెలంగాణ-పటాన్‌చెరు

గీతం స్కూల్ ఆఫ్ సైన్స్‌లోని రసాయన శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో ఈనెల 21న 'ప్రపంచ జల దినోత్సవాన్ని' నిర్వహించాలని సంకల్పించారు. ఈ విషయాన్ని కార్యక్రమ నిర్వాహకురాలు డాక్టర్ అర్.ఉమాదేవి బుధవారం విడుదల చేసిన ప్రకటనలో వెల్లడించారు. నీటిపై అవగాహనను పెంపొందించడంతో పాటు నీటి సంక్షోభాలను పరిష్కరించడానికి చర్యను ప్రోత్సహించే ఉద్దేశంతో ప్రతియేటా మార్చి 22న (1993 నుంచి) ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్టు ఆమె తెలిపారు. సుస్థిరాభివృద్ధి లక్ష్యంతో ముందుకు సాగుతున్న ప్రపంచం 2030 నాటికి ప్రతి పౌరుడికీ మంచి నీరు, మెరుగైన పారిశుధ్య నిర్వహణను సంకల్పించిందన్నారు. ఆ లక్ష్యాన్ని చేరుకోవాలంటే, మార్పును మరింత వేగవంతం చేయాల్సిన అవసరం ఉందని స్పష్టీకరించారు. ఈ నేపథ్యంలో విద్యార్థులు, అధ్యాపకులతో మార్చి 21న నీటి సంరక్షణపై ప్రతిజ్ఞ చేయించాలని గీతం ప్రతిపాదించినట్టు డాక్టర్ ఉమాదేవి చెప్పారు. ఉస్మానియా విశ్వవిద్యాలయానికి చెందిన ప్రొఫెసర్ వి.వెంకట బసవరావుతో పాటు అరబిందో ఫార్మా లిమిటెడ్ మేనేజ్మెంట్ కన్సల్టెంట్- పర్యావరణం డాక్టర్ బీఎస్ మూర్తి తమ విజ్ఞానం.పరిశోధనానుభవాలను, వ్యవస్థాపక మార్గాలను విద్యార్థులతో పంచుకోనున్నట్టు ఆమె తెలియజేశారు. నీటి కాలుష్యం కారణాలు, నివారణ, నీటి సంరక్షణ ప్రాముఖ్యత, నీటి కాలుష్యం ప్రభావాలు, నీటి సంక్షోభం అనే ఇతివృత్తంపై గోడ పత్రికల రూపకల్పన పోటీ నిర్వహిస్తామన్నారు. అలాగే కాలుష్య నివారణ, నీటి పరిరక్షణపై నమూనాల పోటీ కూడా ఉంటుందని, 'నీటిని రక్షించండి' అనే అంశంపై విద్యార్థులకు ముఖ చిత్రలేఖనం కార్యక్రమం కూడా ఈ సందర్భంగా ఏర్పాటు చేస్తున్నామని ఆమె వివరించారు. ఇందులో పాల్గొనాలనే ఆసక్తి ఉన్నవారు తమ పేర్లను ఈనెల 18వ తేదీలోగా నమోదు చేసుకోవాలని, అదే గడువులోగా గోడ పత్రికలను కూడా సమర్పించాలని డాక్టర్ ఉమ సూచించారు. ఇతర వివరాల కోసం కార్యక్రమ సహ-నిర్వాహకుడు డాక్టర్ టీబీ పాత్రుడు (8500495009)ని సంప్రదించాలన్నారు.

గీతమ్ హ్యాకథాన్, కార్ రేసింగ్..

గీతం స్కూల్ ఆఫ్ టెక్నాలజీలోని ఎలక్ట్రికల్, ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్ (ఈఈసీఈ) విభాగం ఆధ్వర్యంలో ఈనెల 20-21 తేదీలలో 'టెక్వినాక్స్' పేరిట రెండు రోజుల జాతీయ స్థాయి సాంకేతిక కార్యక్రమం ఐఓటీ హ్యాకథాన్, రిమోట్-కంట్రోల్డ్ కార్ రేస్ ను నిర్వహించనున్నారు. ఐ ట్రిపుల్ ఈ గీతం విద్యార్థి విభాగం ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేస్తున్నట్టు ఈఈసీఈ విభాగాధిపతి ప్రొఫెసర్ టి.మాధవి బుధవారం విడుదల చేసిన ప్రకటనలో తెలియజేశారు. చురుకైన విద్యార్థులను ఒకచోట చేర్చి, వారి ఆలోచనలను ఇతరులతో పంచుకునేందుకు ఓ వేదికను ఏర్పాటు చేయడం ఈ కార్యక్రమ ప్రధాన ఉద్దేశమన్నారు. ఉత్కంఠ భరితంగా సాగే 30 గంటల హ్యాకథాన్ కోడ్, లాజిక్‌తో ఆచరణీయమైన, సరళీకృత పరిష్కారాలను రూపొందిస్తారన్నారు. ఇక రిమోట్ కార్ రేసింగ్ ఉత్తేజకమైన కార్యక్రమమని, ఇందులో పాల్గొనేవారు రిమోట్ తో నడిచే కార్లను పలు అవరోధాలున్న ట్రాకుల పై నడిపి, పోటీని ఇతరుల కంటే తక్కువ సమయంలో పూర్తిచేయాలన్నారు. గెలుపొందిన వారికి సుమారుగా లక్ష రూపాయల వరకు నగదు పురస్కారాలు, ప్రశంసా పత్రాలను అందజేస్తామని డాక్టర్ మాధవి తెలిపారు. రిజిస్ట్రేషన్ ఫీజు, ఇతర వివరాల కోసం కార్యక్రమ అధ్యాపక సమన్వయకర్త డాక్టర్. ప్రశాంత ఆర్.ముడిమెల pmudimel@gitam.edu/ ieee-hyd@gitam.in ను సంప్రదించాలని సూచించారు.

పది పరీక్షల్లో రాష్ట్రంలోనే ప్రథమ స్థానంలో నిలపాలి

- పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి
- సొంత నిధులతో ప్రయివేటు పాఠశాల విద్యార్థులకు పరీక్షా సామగ్రి అందజేత



నవతెలంగాణ-పటాన్‌చెరు

వచ్చేనెల 3వ తేదీ నుంచి ప్రారంభంకానున్న పదో తరగతి పరీక్ష ఫలితాల్లో పటాన్‌చెరు నియోజకవర్గాన్ని రాష్ట్రంలోనే ప్రథమ స్థానంలో నిలపాలని ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి విద్యార్థులను కోరారు. విద్యార్థి జీవితంలో 10వ తరగతి పరీక్షలు అత్యంత కీలకమని, తల్లిదండ్రులు సైతం పూర్తిస్థాయిలో విద్యార్థులకు సహకారం అందించాలని విజ్ఞప్తి చేశారు. బుధవారం పటాన్ చెరు పట్టణంలోని శ్రీ చైతన్య పాఠశాలలో ఏర్పాటు చేసిన సమావేశంలో పటాన్‌చెరు నియోజకవర్గ పరిధిలోని ప్రైవేటు పాఠశాలల్లో పదో తరగతి చదువుతున్న 4150 మంది విద్యార్థులకు సొంత నిధులతో ఎమ్మెల్యే పరీక్షా సామాగ్రి అందజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. పటాన్‌చెరు నియోజకవర్గాన్ని ఎడ్యుకేషనల్ హబ్‌గా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నామన్నారు. ప్రభుత్వ పాఠశాలలో పదో తరగతి చదువుతున్న విద్యార్థుల కోసం నిర్వహిస్తున్న ప్రత్యేక తరగతుల సందర్భంగా సొంత నిధులతో ఉదయం, సాయంత్రం స్నాక్స్ ను పంపిణీ చేస్తున్నామన్నారు. దీంతోపాటు స్టడీ మెటీరియల్, పరీక్ష సామగ్రిని పంపిణీ చేసినట్లు తెలిపారు. పరీక్షలు పూర్తయ్యే వరకు టీవీలు, ఫోన్లు, సోషల్ మీడియాలకు దూరంగా ఉండాలని విద్యార్థులకు విజ్ఞప్తి చేశారు. ప్రతి పాఠశాలలో వంద శాతం ఉత్తీర్ణత సాధించేందుకు ప్రతి విద్యార్థి పూర్తిస్థాయి ఏకాగ్రతతో పరీక్షలు రాయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ ప్రభాకర్, పటాన్చెరు కార్పోరేటర్ మెట్టు కుమార్ యాదవ్, పటాన్చెరు వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ విజయ్ కుమార్, మండల విద్యాశాఖ అధికారి రాథోడ్, బి ఆర్ ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు అఫ్జల్, ప్రైవేట్ పాఠశాలల ప్రతినిధులు నరసింహ, తేజ, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

కలిసికట్టుగా అభివృద్ధి సాధిద్దాం

నవతెలంగాణ-జిన్నారం



కలిసికట్టుగా అభివృద్ధి సాధిద్దామని పటాన్చెరు నియోజకవర్గ శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి పిలుపు నిచారు. బుధవారం మండల కేంద్రమైన స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ అధ్యక్షులు ధమ్మగోని రవీందర్ గౌడ్ అధ్యక్షతన నిర్వహించిన మండల సర్వసభ్య సమావేశానికి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన ప్రజా ప్రతినిధులను అధికారుల ఉద్దేశించి మాట్లాడుతూ.. సమిష్టి కృషితో అభివృద్ధిని మరింతగా పరుగులు పెట్టించాలన్నారు. జిన్నారం మండలానికి రెండు కోట్ల 70 లక్షల రూపాయల మైనింగ్ ఫండ్ మంజూర అయి ందన్నారు. సమస్యల పరిష్కారంలో అధికారులు మరింత జాగరూకతతో వ్యవహరించాలన్నారు.

పీసీబీ తీరుపై మండిపాటు..

కాలుష్య నియంత్రణ అధ్వానంగా ఉందంటూ పలువురు సభ్యులు పిసిబి తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. జిన్నారం మండలంలో కాలుష్యం విపరీతంగా పెరిగిపోవడం, క్రషర్‌ల దుమ్ము ధూళి తదితర సమస్యలు రోజుకు రోజుకు పెరిగిపోతున్న మీకు ఏమాత్రం పట్టదు అంటూ పిసిబి ఈ కుమార్ పాటక్‌పై కల్లెర్ర జేశారు. ఖాజీపల్లి ప్రాంతంలో గ్రామ పంచాయతీకి సంబంధం లేకుండా కొత్త పరిశ్రమలు ఎలా వస్తాయంటూ ఎంపీటీసీ భార్గవ్ ప్రశ్నించారు. బొంతపల్లికి పారిశ్రామిక వాడలకు సంబంధించిన రసాయన ఇతర పరిశ్రమలకు సంబంధించిన కాలుష్యం జిన్నారం వాసుల పాలిట శాపంగా మారిందంటూ ఎంపీటీసీ వెంకటేశం గౌడ్ మండిపడ్డారు. గడ్డపోతారం ఎంపీటీసీ జానా భాయి మాట్లాడుతూ.. మరుగుదొడ్లకు సంబంధించిన పనులను చేపట్టగా రెండు లక్షల పైచిలుకు నిధులు ఖర్చు వ్వగా ఆర్డబ్ల్యూఎస్ ఏఈ మల్లేష్ తక్కువగా బిల్ చేశారంటూ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే జీఎంఆర్ కలుగ జేసుకొని చేపట్టిన పనులకు నిధులు వచ్చేలా కృషి చేస్తానన్నారు. సభలో వివిధ అంశాలపై ఎంపీపీ రవీందర్ గౌడ్ మాట్లాడుతూ.. మైనింగ్ ఫండు కింద జిన్నారం మండలానికి గడిచిన ఐదారు సంవత్సరాల సంబంధించి 18 లక్షల పై చిలుకు నిధుల గాను రెండు లక్షల 70000 మంజూరయ్యాయని నిధుల మంజూరు కృషి చేసిన ఎమ్మెల్యేకు అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు. టీడీఎస్ నిధులు, ఇతర మైనింగ్ నిధులు తొందరగా వచ్చేలా చూడాలని ఎమ్మెల్యేకు విజ్ఞప్తి చేశారు. సంగారెడ్డి జిల్లా పరి షత్ వైస్ ఛైర్మన్ కుంచాల ప్రభాకర్, ఎంపీపీ రవీందర్‌గౌడ్, ఎంపీఓ సంతోష్, డిప్యూటీ తహసీల్దార్ సతీష్, సర్పంచులు, అధికారులు పాల్గొన్నారు.



పేద ప్రజల ఆపద్బాంధవుడుగా ముఖ్యమంత్రి కేసీఆర్

నవతెలంగాణ-సదాశివపేట

సీఎం కేసీఆర్ పేద ప్రజల ఆపద్బాంధవుడుగా మారారని రాష్ట్ర హ్యాండ్లూమ్ కార్పొరేషన్ ఛైర్మెన్ చింత ప్రభాకర్ అన్నారు. సదాశివపేట పట్టణానికి చెందిన 21 మంది లబ్దిదారులకు రూ.7లక్షల 59 వేల ముఖ్యమంత్రి నిధి చెక్కులను బుధవారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి కేసీఆర్ పేద ప్రజల పక్షపాతి అని.. పేదల సంక్షేమం కోసం గతంలో ఏ ప్రభుత్వాలు చేపట్టని సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి అందజేసిన ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్ కే దక్కుతుందన్నారు. అర్హులైన పేదలందరూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. బీఆర్ఎస్ పట్టణ పార్టీ అధ్యక్షులు. చీల మల్లన్న, కార్యదర్శి పిల్లిగుండ్ల వీరేశం, పురపాలక సంఘం వైస్ ఛైర్మెన్ చింత గోపాల్. కౌన్సిలర్లు పిల్లోడి విశ్వనాథం, విద్యాసాగర్ రెడ్డి ఇంద్ర మోహన్ గౌడ్, చౌదరిప్రకాష్, శ్రీనివాస్, నల్ల సత్యం, మోబిన్, నాశ్రీన్. జున్ను, బిట్ల ప్రేమ్ కుమార్, కాజా, అక్బర్ హుస్సేన్, కోడూరు అంజయ్య, బలరాం రాజు, కామెల్, వాదోని చంద్రశేఖర్, సోము, తదితర కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.


విద్యార్థులకు హెల్త్ కిట్ పంపిణీ చేసిన డాక్టర్ వసంతరావు



నవతెలంగాణ-సంగారెడ్డి

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు సంగారెడ్డి పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో బుధవారం ఆయుష్ అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యునాని రీజినల్ డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ వసంత్ రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు ఆయుష్ హెల్త్ కిట్ అందజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ వసంతరావు మాట్లాడుతూ హెల్త్ కిట్ ద్వారా విద్యార్థులకు అదేకరకాల ఆరోగ్య మేలు చేకూరుతుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పుల్కల్ యునాని వైద్యులు డాక్టర్ రజాక్, ఫార్మసిస్ట్ డి జ్యోతి, ఎస్ఎన్ఓ నిరుడి శ్రీనివాస్, విద్యార్థులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
3
మెదక్
గురువారం 16 మార్చి 2023



ఇంటి పన్ను 100 శాతం వసూలు చేయాలి

మున్సిపల్ కమిషనర్ వెంకట గోపాల్



నవతెలంగాణ-నర్సాపూర్ : నర్సాపూర్ మున్సిపాలిటీ పరిధిలో ఇంటి పన్నులను 100 శాతం వసూలు చేసే విధంగా సిబ్బంది కృషి చేయాలని మున్సిపల్ కమిషనర్ వెంకట గోపాల్ అన్నారు. బుధవారం నర్సాపూర్ పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ సిబ్బందితో ఇంటి పన్ను వసూళ్లపై సమీక్ష సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ వెంకట గోపాల్ మాట్లాడుతూ ప్రస్తుతం నర్సాపూర్ మున్సిపాలిటీలో 76 శాతం ఇంటి పన్ను వసూలు అయిందన్నారు. మిగిలిన 26 శాతం ఇంటి పన్నులు వసూలు చేసి 100 శాతం అయ్యేలా సిబ్బంది కృషి చేయాలని సూచించారు. ట్రేడ్ లైసెన్సు చెల్లింపు దారులు సకాలంలో పన్ను చెల్లించి మున్సిపాలిటీ అభివృద్ధికి సహకరించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది ఉన్నారు.

బాల్య వివాహాలు చేస్తే చర్యలు తప్పవు

డీఎస్పి యాదరిగిరెడ్డి



నవతెలంగాణ-తూప్రాన్ రూరల్ (మనోహరాబాద్)

వివాహ వయస్సు రాకుండా బాల్య వివాహలు చేస్తే వారిపై చట్టరీత్యా చర్యలుంటాయని తూప్రాన్ డీఎస్పి యాదగిరిరెడ్డి పేర్కొన్నారు. బుధవారం తూప్రాన్ మున్సిపల్ పరిధిలో బాలల పరిరక్షణ కమిటీని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా స్థానిక మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యంగా బాల్యవివాహాలు జరగకుండా, అలాగే అనాథ పిల్లల సంరక్షణపై ప్రత్యేక దృష్టి పెట్టినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ బొంది రాఘవెందర్‌గౌడ్, కమీషనర్ మోహన్, జిల్లా వెల్ఫేర్ ఆఫీసర్ బ్రహ్మాజి, డీసీపీవో కరుణశీల, మెడికల్ ఆఫీసర్ బాల్‌నర్సయ్య, సోషల్ వర్కర్ సరిత, శంకర్‌గౌడ్, అంగన్‌వాడి సూపర్‌వైజర్ స్వరూప, సునిత, అంగన్‌వాడి టీచర్లు ఇందిర, సురేఖ, నాయకులు దుర్గారెడ్డితో పాటు సిబ్బంది పాల్గొన్నారు.

కాసింపూర్‌ను నూతన గ్రామపంచాయతీగా ఏర్పాటు చేయాలి



నవతెలంగాణ-నిజాంపేట

నిజాంపేట మండల పరిధిలోని కాసింపూర్ గ్రామాన్ని, కాసింపూర్ తండాను కలిపి కొత్త గ్రామపంచాయతీగా ఏర్పాటు చేయాలని బుధవారం హైదరాబాదులోని మెదక్ ఎమ్మెల్యే పద్మా దేవేందర్ రెడ్డి స్వగృహంలో కాసింపూర్ తాండ గ్రామస్తులు మర్యాదపూర్వకంగా కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ధరావత్ రామచందర్ మాట్లాడుతూ కాసింపూర్ గ్రామం, కాసింపూర్ తాండ రజాక్ పల్లి గ్రామపంచాయతీకి దూరంగా ఉన్నందున ఎన్నో ఇబ్బందులకు గురవుతున్నామని, మా గ్రామ పంచాయతీ మాకు ఏర్పాటు చేసినట్లయితే ప్రజల ఇబ్బందులు తొలుగుతాయని తెలిపారు. ఇందుకు ఎమ్మెల్యే పద్మా దేవేందర్ రెడ్డి సానుకూలంగా స్పందించి గ్రామపంచాయతీ ఏర్పాటుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారన్నారు. రామచందర్, వార్డ్ సభ్యులు లౌడ్యా సుభాష్, తాండవాసులు రమేష్, దేవేందర్, విట్టల్, మైపాల్, సుమన్ పాల్గొన్నారు.

విద్యార్థులు బాగా చదువుకుని ఉన్నత స్థాయికి ఎదగాలి

హవేలి ఘనపూర్ జెడ్పీహెచ్ఎస్‌ను పరిశీలించిన డీఈవో రాధాకృష్ణ



నవతెలంగాణ-హవేలి ఘనపూర్

విద్యార్థులు బాగా చదువుకుని ఉన్నంత స్థాయికి ఎదగాలని, పరీక్ష సమయాల్లో విద్యార్థులు టీవీలు, సెల్ ఫోన్లు వాడకూడదని మెదక్ డిఇఓ రాధాకృష్ణ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులకు ప్రీ ఫైనల్ పరీక్ష వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు పాఠశాలలో ఉపాధ్యాయుల సూచనలు, సలహాలు స్వీకరించి పరీక్షలు బాగా రాయగలిగితే మంచి మార్కులు సాధించవచ్చని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలో చదివే పదవ తరగతి విద్యార్థులు 100శాతం ఉత్తీర్ణత సాధించే విధంగా ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు. ఆయన వెంట ఎంఈఓ నీలకంఠం, ప్రధానోపాధ్యాయురాలు విజయలక్ష్మి, ఉపాధ్యాయులు రాజశేఖర్, శశి కుమార్, నాగేందర్, విద్యార్థులు తదితరులు ఉన్నారు.

పేదింటి ఆడపిల్లల పెళ్లిళ్లకు పుస్తె మట్టెలు అందజేత



నవతెలంగాణ-నర్సాపూర్

శివంపేట మండల పరిధిలోని పిల్లుట్ల గ్రామానికి చెందిన ప్రముఖ సంఘ సేవకులు సేవా రత్న అవార్డు గ్రహీత . బండారి సంతోష గంగాధర్ పేదింటి ఆడపిల్లల పెళ్లిళ్లకు అండగా నిలుస్తూ, మానవత్వాన్ని చాటుకున్నారు. సూరారం గ్రామానికి చెందిన పెద్దపురం రామమ్మ కీర్తిశేషులు సిద్ధిరాములు దంపతుల కూతురు గాయిత్రి వివాహానికి సిద్దిపేట జిల్లా.గజ్వేల్ గ్రామానికి చెందిన సుబేదార్ కళావతి కీర్తిశేషులు ఆంజనేయులు దంపతుల ద్వితీయ పుత్రిక భవాని వివాహానికి బండారి గంగాధర్ పుస్తె మట్టెలు అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బోండ్ల రామస్వామి. పిఎసిఎస్ డైరెక్టర్ కనకట్ల వెంకటేశం, మత్స్యశాఖ డైరెక్టర్ గజం శేఖర్, బక్కన్న సత్యనారాయణ, గజం బాబు, పెద్దపురం యాదగిరి, పెద్దాపురం రమేష్ తదితరులు పాల్గొన్నారు.

హెూరాహెూరీగా కుస్తీ పోటీలు

నవతెలంగాణ-టేక్మాల్

హెూరా హెూరీగా జరిగిన కుస్తీ పోటీలలో హైదరాబాద్ కు చెందిన చరణ్ ఐదు తులాల వెండి కడియం గెలుచుకున్నారు. టేక్మాల్‌లో గత మూడు రోజుల నుంచి దుర్గమ్మ పోచమ్మ గ్రామ దేవతల ఉత్సవాలు జాతరలో భాగంగా బుధవారం కుస్తీ పోటీలను స్థానిక సర్పంచ్ సుప్రజా భాస్కర్ లాంచనంగా ప్రారంభించారు. హెూరాహెూరీగా మల్ల యోధులు తలపడ్డారు. ఈ పోటీలలో పాల్గొనడానికి మహారాష్ట్ర, కర్ణాటకతో పాటు, చుట్టుపక్కల ప్రజలు తరలివచ్చారు. గత నాలుగు సంవత్సరాల నుంచి ఈ కుస్తీ పోటీలను అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా టేక్మాల్ పోలీసులు భారీ బందోబస్తు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల టీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు భక్తుల వీరప్ప, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు నిమ్మ రమేష్, మాజీ ఎంపీటీసీ సిద్దన్న, ఆయా గ్రామాల సర్పంచులు ఎంపీటీసీలు ఉన్నారు.

17న సర్వసభ్య సమావేశం

నవతెలంగాణ-రేగోడు

మండల కేంద్రమైన రేగోడులో మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఈ నెల 17వ తేదీ మధ్యాహ్నం రెండు గంటలకు ఎంపీపీ సరోజన అధ్యక్షతన సర్వసభ్య సమావేశం ఉంటుందని ఎంపీడీవో సీతారామవ్వ తెలిపారు. కావున అధికారులు పూర్తి సమాచారంతో హాజరు కావాలని ఆమె కోరారు.

మెదక్ బస్ డిపో వద్ద రాస్తారోకో

జిల్లా అధ్యక్షుడు జహీరుద్దీన్



నవతెలంగాణ-మెదక్ రూరల్ : మెదక్ పట్టణంలోని ఆర్టీసీ బస్ డిపో ఎదుట గంటపాటు పెన్షన్ దారులు బుధవారం ధర్నా నిర్వహించారు బస్సులు ఆటోలు వాహనాల రాకపోకలు నిలిచిపోయాయి. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు ఎండి జహీరుద్దీన్ మాట్లాడుతూ సుప్రీంకోర్టు ఉత్తర్వుల ప్రకారం కాకుండా ఈపీఎఫ్ఓ పేరా నెంబర్ 26(6) నిబంధనలు పెట్టి సభ్యులను అయోమయానికి గురి చేస్తుందని ఆరోపించారు. జిల్లాలో ఇంతవరకు ఈపీఎఫ్ఓ వెబ్ సైట్లు తెరుచుకోవడం లేదని ఆరోపించారు. పెన్షన్ దారులకు అధిక పెన్షన్ పొంద కూడదనే, లేని నిబంధనలను పెట్టి అనర్హతకు గురి చేస్తుందన్నారు. నిబంధనలు లేకుండా అందరికీ కనీస పెన్షన్ కరువు భత్యంతో రూ. 7500 లకు పెంచాలని, పెన్షనర్ల భార్యాభర్తలకు ఉచిత వైద్యసౌకర్యాలను కల్పించాలని డిమాండ్ చేశారు. నేషనల్ ఎడ్జటేశన్ కమిటి (ఎన్ఎసి) కేంద్ర అధ్యక్షులు అశోక్ రావత్ పిలుపు మేరకు మెదక్ బస్ డిపో ఎదుట రాస్తారోకో నిర్వహించనున్నట్లు స్పష్టం చేశారు డిపో అధ్యక్షకార్యదర్శులు కే.రాజానందం, ఆర్. సిద్దిరాములు ఉన్నారు.

శ్రీధర్ గుప్తకు న్యాయం చేయాలని రైతుల ఆందోళన



నవతెలంగాణ-కౌడిపల్లి

వానకాలం ప్రభుత్వం కొనుగోలు చేసిన వరి ధాన్యంను రైస్ మిల్లర్లు పట్టించి లారీలలో ప్రభుత్వానికి సరఫరా చేస్తుంటే అన్లోడింగ్ చేసుకోకుండా నెలల తరబడి జాప్యం చేస్తూ అవినీతికి పాల్పడుతున్న తునికి గాయత్రి సివిల్ సప్లై గోదాముల నిర్వాహకులపై ప్రభుత్వం చట్టపరమైన చర్యలు తీసుకోవాలని జిల్లా రైస్ మిల్లర్ల సంఘం ఉపాధ్యక్షులు శ్రీధర్ డిమాండ్ చేశారు. బుధవారం గోదాముల వద్ద పడిగాపులు కాస్తున్న లారీల డ్రైవర్లతోపాటు పలువురు రైతులతో పైడి శ్రీధర్ గుప్తా నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతుల నుంచి సేకరించిన దాన్యాన్ని నూర్పిడి పట్టించి తిరిగి ప్రభుత్వంకు సరఫరా చేస్తుంటే, జిల్లా రైస్ మిల్లర్ల సంఘం అధ్యక్షులు చంద్రపాల్ తనపై కక్ష సాధింపు చర్యల్లో భాగంగా లారీలను గోదాముల ఎదుట నిలిపివేసి అన్లోడింగ్ చేయడం లేదని మిల్లర్లు పట్టించి పంపిణీ చేసిన బియ్యం బస్తాలను 24 గంటలలో గోదాముల వారు అన్లోడింగ్ చేసుకోవాలని ప్రభుత్వ ఆదేశాలు ఉన్నాయన్నారు. ప్రభుత్వ ఆదేశాలను బేఖాతరు చేస్తూ జిల్లా రైస్ మిల్లర్ల సంఘం అధ్యక్షులకు గాయత్రీ గోదాం మేనేజర్ తొత్తులుగా వ్యవహరిస్తూ లారీల డ్రైవర్లను తీవ్ర ఇబ్బందులు గురి చేస్తున్నారని ఆయన ఆరోపించారు. గోదాములు సరిపోను కార్మికులు ఉన్న లారీలు రావడం లేదనే కుంటిసాకుతో వేరే గోదాముకు పంపించి ఇక్కడ వచ్చిన శ్రీపాద పాడి శ్రీ వెంకటేశ్వర శివ సాయి పాడి ఇండస్ట్రీస్ ఎల్లారెడ్డి నుంచి వచ్చిన లారీలను నెల రోజులపాటు బయట ఉంచి వేధింపులకు గురి చేస్తున్నారన్నారు. ఒక లారీకిగాను రైస్ మిల్లర్ కార్మికులకు అన్‌లోడింగ్ కింద రూ.2300, అసోసియేషన్ సంఘం ఖర్చులకుగాను రూ.9600లతో పాటు అదనంగా గోదాం నిర్వాహకులు రూ.10000 అదనంగా లంచం తీసుకుంటున్నారన్నారు. లెక్కలు చూపించాలని సంఘం అధ్యక్షులు చంద్రపాల్‌ను నిలదీసినందుకు తనపై కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్నట్లు ఆయన పేర్కొన్నారు. గోదావరి సివిల్ సప్లై ఎండికి ఫిర్యాదు చేసినట్లు ఆయన తెలిపారు మొత్తం సదుపాయాలతో కూడిన గోదామును అద్దెకు తీసుకుంటే ప్రభుత్వం బియ్యం నిల్వలకు అనుమతించడానికి సుముఖంగా ఉన్నా ఓర్వలేని చంద్రపాల్ తనపై లేనిపోని తప్పుడు ఆరోపణలు చేసి అనుమతులను నిలిపివేయించారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. రైస్ మిల్లర్లు నూర్పిడి చేసే బియ్యం నాణ్యతను పరిశీలించే నాణ్యత ప్రమాణాల అధికారి నిర్లక్ష్యం కారణంగా లారీలు ఆగిపోతున్నట్లు ఆయన తెలిపారు. లారీల డ్రైవర్లు రోజు ఉదయం నుంచి సాయంత్రం వరకు గోదాం వద్ద పడిగాడ్పులు ఉండాల్సి వచ్చినా, డ్రైవర్లకు తినడానికి భోజనం, టీఫిన్‌లు కొనాలంటే గోదాముల నుంచి మూడు కిలోమీటర్ల దూరం వెళ్లాల్సి వస్తుందని ఆయన అన్నారు

రైతు బాంధవుడు శ్రీధర్ గుప్తకు అన్యాయం చేస్తే సహించం : రైతుల నిరసన

నియోజకవర్గంలోని రైతులకు రైతు బాంధవుడైన శ్రీధర్‌కు తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తే సహించమంటూ వెంకటరావుపేట రైతులు రైస్ మిల్లర్లకు మద్దతుగా గాయత్రి సివిల్ సప్లై గోదాముల వద్ద నిరసన కార్యక్రమం చేపట్టారు. రైతులు రామాంజనేయులు, దుర్గయ్య, సలీంలు మాట్లాడుతూ రైతులు ఆరుగాలం పండించిన పంట వర్షంకు తడిసిన ముక్కిపోయిన మొలకెత్తిన వరి ధాన్యం కొనుగోలు చేసి రైతులకు మేలు చేసే శ్రీధర్ గుప్త ఎదుగుదలను చూసి ఒర్వజాలక కొందరు ఆయనను మానసికంగా ఇబ్బందులకు గురిచేస్తే తగిన బుద్ధి చెప్తామని వారు హెచ్చరించారు. ప్రభుత్వం వెంటనే రైతు పక్షపాతి శ్రీధర్ గుప్తకు తగు న్యాయం చేసి, అద్దెకు తీసుకున్న ముక్తమాసాన్పల్లి గోదాముకు అనుమతులు త్వరగా ఇవ్వాలని లేని పక్షంలో ఉద్యమం చేస్తామని రైతులు హెచ్చరించారు.

గోదాం మేనేజర్ ఉపేందర్‌రావును వివరణ

ఈ విషయమై గోదాం మేనేజర్ ఉపేందర్‌రావును వివరణ కోరగా గత రెండు నెలల కిందటి వరకు 16 లారీల బియ్యం గోదాంలో అన్లోడింగ్ చేసుకున్నా, దాదాపు రెండు నెలలు నుంచి నాణ్యత ప్రమాణాల పరీక్షలు చేయలేనందున ప్రస్తుతం 13 లారీల బియ్యం అన్లోడింగ్ చేయలేకపోయామని తెలిపారు. అలాగే పాత్రికేయులు రైతుల సమక్షంలో మేనేజర్ సివిల్ సప్లై అధికారికి ఫోన్ ద్వారా సమస్యను వివరించగా క్వాలిటీ కంట్రోలర్‌ను రెండు రోజుల్లో పంపించి లారీలను ఖాళీ చేయిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో లారీల డ్రైవర్లు యాదగిరి చారి, ఎల్లారెడ్డికి చెందిన లారీల డ్రైవర్లు జైల్ సింగ్, ఇలియాజ్, వెంకటరావుపేట్ గ్రామానికి చెందిన రైతులు పాల్గొన్నారు.

బ్రిలియంట్ పాఠశాలలో స్వయంపాలన

నవతెలంగాణ-చేగుంట : చేగుంట బ్రిలియంట్ పాఠశాలలో బుధవారం స్వయంపాలన దినోత్సవం పాఠశాల ప్రిన్సిపాల్, కరస్పాండెంట్, కృష్ణ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించారు. విద్యార్థులే ఉపాధ్యాయులై తోటి విద్యార్థులకు పాఠాలు బోధించారు డీఈవోగా విజయేంద్ర వర్మ, ఎంఈఓగా అశ్వత్థామ, ప్రధానోపాధ్యాయులుగా గగన్ చౌదరి వ్యవహరించారు. పాఠశాల ప్రిన్సిపల్, కరస్పాండెంట్ కృష్ణకుమార్ పర్యవేక్షణ నిర్వహించారు.



ప్లాట్ల హద్దులను తొలగించిన వారిపై కేసు నమోదు

నవతెలంగాణ-తూప్రాన్ రూరల్ (మనోహరాబాద్) : కోర్టు ఇంజక్షన్ ఆర్డర్ ఉండగా అక్రమంగా స్వంత ప్లాట్లలోకి ప్రవేశించి హద్దులను తొలగించి ప్రీకాస్ట్ వాల్‌ను కూల్చేసిన వారిపై ఫిర్యాదు చేయగా కేసు నమోదైనట్టు ప్లాట్ల యజమాని బాషబోయిన చంద్రశేఖర్ ముదిరాజ్ పేర్కొన్నారు. మనోహరాబాద్ మండలం కాళ్ళాకల్‌లోని తరుణ్‌గార్డెన్స్‌లో మండలానికి చెందిన బాష బోయిన చంద్రశేఖర్ ముదిరాజ్‌తో పాటు మరో ముగ్గురు కలిసి కాళ్ళాకల్ గ్రామ శివారులో గల తరుణ్ గార్డెన్స్‌లోని ఖాళీ ప్లాట్లను పంజాల వెంకట సుబ్రహ్మణ్యం వద్ద నుంచి 38,39,40,41 నంబర్ గల ప్లాట్లలోని 1056 గజాల భూమిని కొనుగోలు చేసి రిజిస్ట్రేషన్ చేయించుకున్నట్లు తెలిపారు. కాగా కాళ్ళాకల్ గ్రామానికి చెందిన ఇంద్రకరణ్ సీతారాంరెడ్డి, ఇంద్రకరణ్ గిరిధర్‌రెడ్డిలు భూమి తమదంటూ గొడవలు జరిగినట్టు తెలిపారు. దాంతో కోర్టుకు వెళ్లగా ఇరువురితో సహ ఇంకెవ్వరు భూమిలోకి వెళ్లకుండా ఇంజక్షన్ ఆర్డర్ ఇచ్చినట్టు తెలిపారు. ఇప్పటి వరకు ఎవరు వెళ్లకుండా ఉండగా మండలంలోని ధర్మరాజ్‌పల్లికి యంజాల సుధాకర్‌రెడ్డి, యంజాల విఠల్‌రెడ్డిలు అక్రమంగా తమ ఖాళీ ప్లాట్లలోకి చొరబడి తాము భూమికి వేసుకున్న హద్దులను, ప్రీకాస్ట్ వాల్‌ను తొలగించినట్టు తెలిపారు. అందులోని తమ ప్లాట్లలో రోబో స్యాండ్‌తో పాటు కంకరను వేసినట్టు తమ ఆస్తికి నష్టం కలిగించినట్టు తెలిపారు. దాంతో మనోహరాబాద్ పోలీసులకు ఫిర్యాదు చేయగా ఇంద్రకరణ్ సీతారాంరెడ్డి, ఇంద్రకరణ్ మురళీధర్‌రెడ్డి, ఇంద్రకరణ్ గిరిధర్‌రెడ్డిలతో పాటు యంజాల విఠల్‌రెడ్డి, యంజాల సుధాకర్‌రెడ్డిలపై కేసు నమోదు చేసినట్టు బాషబోయిన చంద్రశేఖర్ ముదిరాజ్ తెలిపారు. కాగా తరుణ్ గార్డెన్స్‌లో వెంచర్ యజమాని వందల సంఖ్యలో ప్లాట్లను ఏర్పాటు చేసి అమ్మకాలు చేశారు. కోర్టు ఇంజక్షన్ ఆర్డర్ ఉండగా అక్రమంగా వచ్చి హద్దులను తొలగించి అక్రమించుకోవడంతో పాటు ప్లాట్లలోకి వెళ్లకుండా రోడ్డును కబ్జా చేసి వందల మంది కొనుగోలు దారులను ఇబ్బందులకు గురి చేస్తున్నారన్నారు.

ప్రతి ఒక్కరు అప్రమత్తంగా ఉండాలి





నవతెలంగాణ-మెదక్‌రూరల్

ప్రతి ఒక్కరు అప్రమత్తంగా ఉండాలని, వినియోగదారులు మోస పోకుండా ఉండాలని మోసపోతే వినియోగదారుల కేంద్రాన్ని సంప్రదించాలని అదనపు కలెక్టర్ రమేష్ సూచించారు. ప్రపంచ వినియోగదారుల దినోత్సవం సందర్భంగా బుధవారం పౌర సరఫరాల శాఖ ఆధ్వర్యంలో అదనపు కలెక్టర్ ఛాంబర్ నందు ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ మనం ఖర్చు పెట్టే ప్రతిపైసాకు నాణ్యమైన వస్తువులను, సేవలను పొందే హక్కు ఉందని, ఒక వేళ మోసపోయినట్లు భావిస్తే వినియోగదారుల సమాచార కేంద్రాన్ని సంప్రదించాలన్నారు. నేటి దైనందిన జీవితంలో ఎంతో మార్పు వచ్చిందని, ప్రపంచీకరణ డిజిటల్ యుగంలో వినియోగదారుడు అనేక రూపాల్లో మోసపోతున్నారన్నారు. ప్రతి ఒక్కరు అప్రమత్తంగా ఉండాలని, మోసపోయినట్లు భావిస్తే ధైర్యంగా ముందుకువచ్చి ఫిర్యాదు చేయాలన్నారు. ఈ చట్టం ద్వారా వినియోగదారునికి నష్టం జరిగినట్లు లేదా మోసపోయినట్లు భావించిన ఉత్పత్తిదారులు, అమ్మకందారులను జవాబుదారులను చేస్తూ నష్టపరిహారం, జరిమానాతోపాటు జైలుకు పంపడానికి అవకాశం కల్పిస్తున్నదన్నారు. అదేవిధంగా మోసాలను అరికట్టడానికి సరైన సమాధానాలు తెలుసుకోవడానికి ఆర్.టి.ఐ. చట్టం వజ్రాయుధం లాంటిదన్నారు. వినియోగదారుల సమాచార కేంద్రం ఏర్పాటుకు గదిని కేటాయిస్తానని, ఇక్కడి నుంచి విస్తృత అవగాహన, ప్రచార కార్యక్రమాలు చేపట్టాల్సిందిగా కన్వీనర్ వెంకటేశంకు సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పౌర సరఫరాల అధికారి శ్రీనివాస్, డీఆర్డీఓ శ్రీనివాస్, తూనికలు, కొలతల అధికారి సుధాకర్, ముఖ్య ప్రణాళిక శాఖాధికారి మహమ్మద్ కాసిం, వినియోగదారుల సమాచార కేంద్రం కన్వీనర్ వెంకటేశం, కేంద్రం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

పరీక్షా కేంద్రాలను పరిశీలించిన అదనపు కలెక్టర్

నర్సాపూర్‌లో 5 పరీక్షా కేంద్రాలు

1281 మంది విద్యార్థులకు 1150 హాజరు



నవతెలంగాణ-నర్సాపూర్

ఇంటర్మీడియట్ పరీక్షలు బుధవారం ప్రారంభమైనందున మొదటి రోజున జిల్లా అదనపు కలెక్టర్ రమేష్ నర్సాపూర్‌లోని ఇంటర్ పరీక్ష కేంద్రాలను సందర్శించి పరీక్ష సరళని పరిశీలించారు. నర్సాపూర్ పట్టణంలోని మైనార్టీ గురుకుల పాఠశాలను ఆయన ఆకస్మికంగా సందర్శించి తనిఖీ చేశారు. ఇంటర్ పరీక్షల్లో విద్యార్థుల హాజరు శాతం, ప్రశ్నాపత్రాలు, ఓఎంఆర్ షీట్ల పంపిణీ తదితర విషయాలను చీఫ్ సూపరింటెండెంట్‌ను అన్ని వివరాలు అడిగి తెలుసుకున్నారు. పరీక్ష కేంద్రాల వద్ద విద్యార్థులకు మంచినీటి సౌకర్యం, ప్రథమ చికిత్స ఏర్పాట్లను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. పరీక్షా కేంద్రాల వద్ద నిబంధనలు పాటించి శాంతియుతంగా పరీక్షలు నిర్వహించాలని జిల్లా అదనపు కలెక్టర్ రమేష్ అధికారులకు సూచించారు. ఇంటర్ పరీక్షలకు ఎటువంటి ఆటంకాలు లేకుండా ప్రశాంతంగా జరుగుతున్నాయని నర్సాపూర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ రవీందర్ తెలిపారు. నర్సాపూర్‌లో ఇంటర్ పరీక్షల నిర్వహణ కోసం ఐదు పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. నర్సాపూర్‌లోని అల్లూరి సీతారామరాజు గిరిజన గురుకుల పాఠశాల పట్టణంలోని మైనార్టీ గురుకుల పాఠశాల, డిఎస్సార్ జూనియర్ కళాశాల ఎల్లంకి కళాశాలతో పాటు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఈ పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశామని తెలిపారు. ఇంటర్ పరీక్షలకు ఐదు కేంద్రాల్లో మొత్తం 1281 మంది విద్యార్థులు హాజరు కావలసి ఉండగా, ఇందులో 1150 మంది విద్యార్థులు హాజరవగా 131 మంది విద్యార్థులు గైర్హాజరయ్యారని తెలిపారు . ఈ సందర్భంగా 5 పరీక్ష కేంద్రాల్లో పరీక్షలు సజావుగా ప్రశాంతంగా సాగాయని తెలిపారు. పరీక్ష కేంద్రాల వద్ద ఎస్ఐ శివకుమార్ ఆధ్వర్యంలో గట్టి బందోబస్తును ఏర్పాటు చేశామని, నర్సాపూర్‌లో మొదటి రోజు ఇంటర్మీడియట్ పరీక్షలు ప్రశాంతంగా ముగిశాయని తెలిపారు.

విద్యార్థులు ప్రణాళికతో చదవాలి

పదవ తరలగతిలో వంద శాతం ఉత్తీర్ణత సాధించాలి

జీఎంఆర్ వరలక్ష్మి ఫౌండేషన్ ప్రతినిధి శ్రీనివాస్



నవతెలంగాణ-తూప్రాన్ రూరల్ (మనోహరాబాద్)

పదవ తరగతి చదువుతున్న విద్యార్థులు సమయాన్ని వృధా చేయకుండా ఓ ప్రణాళికతో చదువుకుని పరీక్షలకు సన్నద్ధం కావాలని జీఎంఆర్ వరలక్ష్మి ఫౌండేషన్ ప్రతినిధి శ్రీనివాస్ సూచించారు. బుధవారం మండలంలోని కూచారం గ్రామంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు జీఎంఆర్, నేచర్‌ఐకాన్ యూత్ ఆధ్వర్యంలో పరీక్షల సామాగ్రిని అందజేశారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ జీవితంలో ఉన్నత స్థాయికి చేరుకోవాలంటే పదవ తరలగతి తొలిమెట్టులాంటిదన్నారు. విద్యార్థులు మానసిక వత్తిడి లేకుండా కష్టపడి చదివి మంచి ఫలితాలను సాధించి పాఠశాలకు, తల్లిదండ్రులకు మంచి పేరును తీసుకురావాలని తెలిపారు. పదవ తరగతిలో పదికి పది శాతం ర్యాంకులు వచ్చే ప్రతి విద్యార్థి మంచిగా చదివి పరీక్షలకు సిద్ధం కావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జీఎంఆర్ పోచంపల్లి ఎక్స్‌ప్రెస్ వేస్ ప్రతినిధులు ప్రవీణ్‌కుమార్, నారాయణన్, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు చంద్రకళ, నూచర్ ఐకాన్ యూత్ సభ్యులు విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రశాంతంగా మొదటి రోజు ఇంటర్ పరీక్షలు

నవతెలంగాణ-చేగుంట : మండలంలో ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం పరీక్షలు ఉదయం 9 గంటల నుంచి ప్రశాంతంగా ప్రారంభమయ్యాయి, మండలంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల, కస్తూర్బా గాంధీ కళాశాల , ఆదర్శ జూనియర్ కళాశాల, సహస్ర ఒకేషనల్ కళాశాలలోని విద్యార్థులు రెండు పరీక్ష సెంటర్లలో 425 మంది విద్యార్థులు పరీక్ష లు రాయాల్సి ఉండగా



410 మంది విద్యార్థులు పరీక్షకు హాజరయ్యారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 200 మంది విద్యార్థులకుగాను 195 మంది హాజరయ్యారు. ఆదర్శ కళాశాలలో 225 మందికిగాను 205 హాజరయ్యారు, విద్యార్థులు రెండు సెంటర్లో 400 మంది విద్యార్థులు పరీక్షలు వ్రాస్తున్నారు. 25 మంది విద్యార్థులు గౌర్హాజరయ్యారు. పరీక్ష కేంద్రాల వద్ద వైద్య సౌకర్యం, అన్ని మౌలిక సదుపాయాలను ఏర్పాట్లు చేశారు. పరీక్ష కేంద్రాల వద్ద అధికారులు 144 సెక్షన్ విధించారు.

గిరిజన వసతి గృహం తనిఖీ



నవతెలంగాణ-చిన్న శంకరంపేట

గిరిజన బాలుర వసతి గృహాన్ని జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి కేశురాం నాయక్ తనిఖీ చేశారు. మెదక్ జిల్లా చిన్న శంకరంపేట మండల కేంద్రంలో గల ప్రభుత్వ గిరిజన బాలుర వసతిగృహంలో బుధవారం జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి కేశురాం నాయక్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. చదువు పట్ల అశ్రద్ధ చేయకుండా బాగా చదివి పరీక్షలలో ప్రథమ స్థానంలో ఉత్తీర్ణత సాధించాలని పదవ తరగతి విద్యార్థులకు తగు సూచనలు సలహాలు చేశారు. వసతి గృహంలోని సమస్యలు, ఇబ్బందులు ఏమైనా తలెత్తితే తమ దృష్టికి తేవాలని హాస్టల్ వార్డెన్ సత్యనారాయణకు సూచించారు.

అంధత్వాన్ని పారదోలి కళ్లను రక్షించుకోవాలి


దుబ్బాక ఎమ్మెల్యే రఘునందన్ రావు



నవతెలంగాణ-చేగుంట

అంధత్వాన్ని పారదోలి కళ్లను జాగ్రత్తగా కాపాడుకోవాలని దుబ్బాక ఎమ్మెల్యే మాధవనేని రఘునందన్ రావు పేర్కొన్నారు. చేగుంట మండలం గొల్లపల్లి గ్రామంలో రెండో విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని బుధవారం స్థానిక సర్పంచ్ ఎల్లారెడ్డితో కలిసి ప్రారంభించారు. అనంతరం కంటి వెలుగు పరికరాలు, కళ్ళ అద్దాలను, పరిశీలించి డాక్టర్లతో మాట్లాడి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన కంటి వెలుగు కార్యక్రమాన్ని గ్రామ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. కంటి సమస్యలు రావడానికి చిన్నతనంలో పోషకాహార లోపం, గాయం వల్ల కళ్ల దెబ్బతిని అంధత్వానికి దారి తీస్తుందన్నారు. ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రెండో విడత కంటి వెలుగును ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అనంతరం దౌలతాబాద్ మండలం గొడుగుపల్లి గ్రామంలో కొండపోచమ్మ, మల్లన్న సాగర్‌ల నుంచి వదిలిపెట్టిన నీరు చెరువులలోకి వెళ్ళకుండా గొడుగుపల్లి, లింగాయపల్లి తాండ మద్దెల కాలువ నీరంతా గ్రామ చెరువులోకి రాకుండా మక్కరాజుపేట బూరుగు చెరువులోకి వెళ్ళిపోతుందని ఎమ్మెల్యేకు గొడుగుపల్లి రైతులు తెలుపగా వెంటనే స్పందించిన ఎమ్మెల్యే రఘునందన్ రావు సంబంధిత అధికారులకు ఫోన్ చేసి, విషయాన్ని తెలుపగా సంబంధిత డీఈ, అధికారులు వెంటనే కాల్వల వద్దకు వెళ్లి పరిశీలించారు. రైతులకు ఇబ్బంది కలగకుండా పనులు చేపట్టి గురువారం వరకు సంబంధిత చెరువులోకి నీళ్ల వెళ్లేలా కృషి చేస్తామని రైతులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ బింగి గణేష్, వైద్యాధికారి, ఉప సర్పంచ్, వార్డు సభ్యులు, బీజేపీ నాయకులు గోవింద్ కృష్ణ భూపాల్, కర్ణం గణేష్, బాలచందర్, గ్రామస్తులు, ఆశ వర్కర్లు, గొడుగుపల్లి గ్రామ సర్పంచ్ శివకుమార్, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే చేతుల మీదుగా చెక్కుల పంపిణీ



నవతెలంగాణ-చిన్న శంకరంపేట

మండల పరిధిలోని వివిధ గ్రామాలకు సంబంధించిన లబ్ధిదారులకు మెదక్ ఎమ్మెల్యే పద్మ దేవేందర్ రెడ్డి కళ్యాణ లక్ష్మి చెక్కులను అందజేశారు. మండల కేంద్రంలోని రైతు వేదికలో బుధవారం ఆయా గ్రామాలకు చెందిన 48 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి. షాది ముబారక్ చెక్కులను పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ పట్లోరి మాధవి రాజు, తహసిల్దార్ మహేందర్, రైతుబంధు మండల కోఆర్డినేటర్ లక్ష్మారెడ్డి, ఆయా గ్రామాలకు చెందిన సర్పంచులు, ఎంపీటీసీలు, లబ్ధిదారులు పాల్గొన్నారు.



ఇంటర్ పరీక్షలకు ముగ్గురు గైర్హాజరు



నవతెలంగాణ-నంగునూరు

నంగునూరు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మొదటి రోజు జరిగిన ఇంటర్ పరీక్షలకు ముగ్గురు విద్యార్థులు గైర్హాజరైనట్లు కళాశాల ప్రిన్సిపల్ కిషన్ తెలిపారు. ప్రథమ సంవత్సర విద్యార్థులు 141మందికి గాను 138మంది హాజరైనట్లు తెలిపారు. ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు పరీక్షలు జరుగుతాయన్నారు. పరీక్షకు గంట ముందే సెంటర్ కు చేరుకోవాలన్నారు. హాల్ టికెట్ లేని విద్యార్థులను పరీక్షా కేంద్రానికి అనుమతించమన్నారు.

భవన నిర్మాణ కార్మికులను ప్రభుత్వం ఆదుకోవాలి



నవతెలంగాణ మద్దూరు

భవన నిర్మాణ కార్మికులను ప్రభుత్వం ఆదుకోవాలని సిద్దిపేట జిల్లా అధ్యక్షులు దూబల శ్రీశైలం అన్నారు. బుధవారం మద్దూరు మండలం లోని గాగిల్లాపూర్ గ్రామంలో భవన నిర్మాణ కార్మికుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం భవన కార్మికుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందన్నారు. భవన నిర్మాణ కార్మికులకు ఐడి కార్డులు, ఎక్స్గ్రేషియా, ఉచితంగా వైద్యం, పిల్లలకు ఉచితంగా విద్య అందించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సిద్దిపేట టౌన్ అధ్యక్షులు ఏర్ల సత్తయ్య జీసస్ సాయిలు కనపర్తి నవీన్ మద్దూరు మండల అధ్యక్షుడు బాబు కనకయ్య మద్దూరు మండల టౌన్ అధ్యక్షుడు చిలుక శ్రీనివాస్ కార్మికులు పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేత



నవతెలంగాణ - దౌల్తాబాద్

మండల పరిధిలోని కోనాపూర్ గ్రామానికి చెందిన తిప్పగొని స్వామిగౌడ్‌కు బుధవారం ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కును గ్రామ అధ్యక్షుడు చిట్కుల్లా స్వామి అందజేశారు. అనంతరం స్థానిక విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహాయనిధి పేదలకు గొప్ప వరం లాంటిది అన్నారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ అందే రాజిరెడ్డి, మహిపాల్, బుచ్చగౌడ్, రమేష్ యాదవ్, యదగౌడ్, స్వామిగౌడ్, రాజు, బాలస్వామి, శ్రీకాంత్, సతీష్ గౌడ్ పాల్గొన్నారు.

అంబేద్కర్ చౌరస్తాలో హైమాస్ట్ లైట్ బిగించాలి



నవతెలంగాణ జగదేవపూర్

జగదేవపూర్ మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో హైమాస్ట్‌లైట్ బిగించాలని జై భీమ్ యూత్ కమిటీ అధ్యక్షుడు కర్ణాకర్ అన్నారు. బుధవారం గ్రామ పంచాయతీలో సర్పంచ్, వార్డు సభ్యులకు మరియు కార్యదర్శి లకు జై భీమ్ యూత్ కమిటీ ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో జై భీమ్ యూత్ కమిటీ సభ్యులు మచ్చ మహేష్, మచ్చ గణేష్, తుర్కపల్లి రాజు, మచ్చ దినేష్, తదితరులు పాల్గొన్నారు.

అణగారిన వర్గాలకు అధికారమే లక్ష్యం



నవతెలంగాణ హుస్నాబాద్ రూరల్

అణగారినవర్గాలకు అధికారాన్ని సాధించడమే లక్ష్యంగా దళిత శక్తి ప్రోగ్రాం ముందుకు వెళుతోందని దళిత శక్తి ప్రోగ్రాం సిద్దిపేట జిల్లా ఉపాధ్యక్షులు సదన్ మహారాజు అన్నారు. బుధవారం హుస్నాబాద్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో కాన్షీరామ్ 89వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ భారత రాజ్యాంగం ద్వారా అణగారిన కులాలు రాజ్యంలోకి రావాలనే కాన్సిరాం ఆశయ సాధన కోసం కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో హుస్నాబాద్ మండల అధ్యక్షులు భిక్షు మహారాజ్,ఉపాధ్యక్షులు ఎల్లన్న మహారాజ్, ప్రధాన కార్యదర్శి ప్రవీణ్ మహారాజ్, కోశాధికారి వెంకటేష్ మహారాజ్, అవినాష్ మహారాజ్, ప్రణీత్ పాల్గొన్నారు.

గ్రామ సభలో అభివృద్ధి పనులకు తీర్మాణాలు



నవతెలంగాణ-నంగునూరు

మండలంలోని సిద్దన్నపేట గ్రామంలో సర్పంచ్ డాకూరి కనకవ్వ అధ్యక్షతన గ్రామ సభ నిర్వహించారు. పలు అభివృద్ధి పనులకు తీర్మాణాలు చేశారు. అదేవిధంగా గ్రామ రైతులు ఆయిల్ ఫామ్ పైపు మొగ్గు చూపాలని గ్రామసభలో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జి ఎంపీడీఓ వేణు, ఎంపీటీసీ బెదురు తిరుపతి, ఉప సర్పంచ్, వార్డ్ మెంబర్లు, అంగన్వాడి టీచర్లు, ఆశా వర్కర్లు, సిఏలు, గ్రామ నాయకులు, గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రశాంతంగా జరిగిన ఇంటర్ పరీక్షలు



నవతెలంగాణ-మద్దూరు

మద్దూరు మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్ మొదటి సంవత్సరం పరీక్షలు ప్రశాంతంగా జరిగినట్లు సిఎస్ శ్రీనివాసరాజు డివో సదాశివ విలేకరులకు తెలిపారు. ఇంటర్ మొదటి సంవత్సరం పరీక్షలకు 173 మంది విద్యార్థులకుగాను 170 మంది విద్యార్థులు హాజరయ్యారని తెలిపారు

ఇంటింటికి తెలుగుదేశం

పార్లమెంటరీ ఇంచార్జి ఇల్లెందుల రమేష్ గుప్తా



నవతెలంగాణ-దౌల్తాబాద్

మండల కేంద్రమైన దౌల్తాబాద్‌లో బుధవారం ఇంటింటికి తెలుగుదేశం ప్రచారాన్ని దౌల్తాబాద్ మండల పార్టీ అధ్యక్షుడు పులిగారి రమేష్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మెదక్ పార్లమెంటరీ ఇంచార్జి ఇల్లెందుల రమేష్ హాజరై దుబ్బాక నియోజకవర్గంలో తెలుగుదేశం ఇంటింటి ప్రచార కార్యక్రమాన్ని వేగవంతం చేయాలని కార్యకర్తలకు సూచించారు. తెలంగాణలో అడుగడుగునా ఎన్టీఆర్ చంద్రబాబు చేసిన అభివృద్ధి కార్యక్రమాలు నేటికి కనిపిస్తూనే ఉన్నాయన్నారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రాగానే స్థలం ఉన్న వ్యక్తికి రూ. 5 లక్షలను అందజేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో రైతన్న గుడ్ల లక్ష్మీనారాయణ, ఆడెపు ఎల్లయ్య పాల్గొన్నారు.

ఇటుక బట్టీల్లో మగ్గుతున్న బాల్యం

- చోద్యం చూస్తున్న అధికారులు
- పెద్దలతో పాటే పనుల్లో చిన్నారులు
- కనీస వసతులు, రక్షణ చర్యలు కరువు
- కార్మికులను శ్రమదోపిడీకి గురి చేస్తున్న యజమానులు
- కొన్నిచోట్ల అసలు అనుమతులే లేవు
- తూతూ మంత్రంగా అధికారుల తనిఖీలు

నవతెలంగాణ-దుబ్బాక రూరల్



ఇటుక బట్టీల్లో చిన్నారుల బాల్యం బుగ్గి పాలవుతున్నా పట్టించుకునే నాథుడేకరువయ్యాడు. చిన్నారులు చిట్టిచేతులతో చక్కటి రాతకు, చదువుకు దూరమవుతున్నాయి. చేతిలో పలకా బలపం, పుస్తకాలు పట్టి చదుకోవాల్సిన చిన్నారులు ఇటుకలు మోస్తూ బట్టీల్లోనే మగ్గిపోతున్నారు. చాలీచాలని జీతాలు చెల్లించి కార్మికుల శ్రమను యజమానులు దోచుకోవడంతో పాటు చిన్నారులను శ్రమ జీవులుగా మార్చుతున్నారు. ఇటీవల ప్రభుత్వం విద్యాశాఖ సిబ్బందితో చేపట్టిన సర్వేలో ఎక్కువ మంది బడికి వెళ్లకుండా ఇటుక బట్టీల్లోనే పనులు చేస్తూ కనిపించడంతో వారిని దగ్గరలోని పాఠశాలల్లో చేర్పించేందుకు అధికారులు చర్యలు చేపట్టారు. ఆపరేషన్ స్మైల్ కార్యక్రమంలో చాలా వరకు ఇటుక బట్టీల్లో పని చేస్తున్న చిన్నారులను గుర్తించడంలో అధికారులు విఫలమవుతున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి ఇదిలా ఉంటే ఇటుక బట్టీల నిర్వాహకులు నిబంధనలకు నీళ్లొదిలి ప్రభుత్వ ఆదాయానికి గండికొడుతున్నారు. ఊరికి దూరంగా ఉండడంతో పాటు రహదారులకు దూరంగా ఉండి వాహనదారులకు ఇటుక బట్టీల వల్ల ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా చూడాల్సింది పోయి రోడ్డు పక్కనే బట్టీలను నిర్వహిస్తూ ప్రజలకు, వాహనదారులకు ఇబ్బందులు కలుగజేస్తున్నారు. మరోపక్క బట్టీల్లో పనిచేసే కార్మికులకు వసతుల కల్పనలో నిర్లక్ష్యం వహించడమే కాకుండా ఎలాంటి రక్షణ చర్యలు చేపట్టడం లేదు. కార్మికశాఖ అధికారులు పట్టించుకోవడం లేదనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి.

కూలీలు వీరే..

దుబ్బాక మండలంలో 10కిపైగా ఇటుక బట్టీలున్నాయి. ఇందులో పని చేయడానికి బట్టీల యజమానులు ఒరిస్సా చత్తీస్గడ్, మహా రాష్ట్ర, బీహార్, జార?ండ్ తదితర రాష్ట్రాల నుంచి వలస కూలీలు కుటుంబాలతో సహ వచ్చి ఇటుక బట్టీల్లో పని చేస్తుంటారు. ఇటుక బట్టీల యాజమాన్యం వలస కూలీల ఆర్థిక స్తోమతను క్యాష్ చేసుకుని బట్టి కేంద్రాల్లో పనులు చేయించుకుంటున్నారు. అదే అదునుతో విద్యాహక్కు, కార్మిక, వాల్టా చట్టాలను తుంగలో తొక్కుతూ ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారని తెలుస్తోంది. రోజుకు 8 గంటలు పని చేయాలనే నిబంధన ఉన్నా రాత్రింబవళ్లు పని చేయించుకుంటున్నారు. ఒప్పందం ప్రకారం కార్మికులకు జిల్లాలో బాల కార్మికులు వాయిదాల ప్రకారం జీతాలు చెల్లిస్తున్నారు. జనావాసాలకు దగ్గరగా ఇటుక బట్టీలు వెలుస్తున్నా అనుమతి లేకుండా నడుస్తున్న కార్మికశాఖ, స్థానిక రెవెన్యూ అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం మండలంలో పలు అనుమానాలకు తావిస్తోంది.

తూతూ మంత్రంగా తనిఖీలు

బడీడు పిల్లలు బడుల్లో చదువుకోవాలనే ఉద్దేశంతో 6-14 సంవత్సరాల వరకు ప్రభుత్వం నిర్బంధ విద్యను అమలు చేస్తుంటే వాటిని అమలు పరుచడంలో అధికారులు మాత్రం విఫలవుతున్నారు. కార్మిక, చైల్డ్ ప్రొటెక్షన్ అధికారులు బట్టీల్లో నిబంధనలకు విరుద్ధంగా పనులు చేస్తున్న పిల్లలను గుర్తించేందుకు పలు సందర్భాల్లో తనిఖీలు చేపడుతున్నా అవి తూతూ మంత్రంగానే ఉంటున్నాయనే విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. ప్రతీ ఏటా ఆపరేషన్ స్మైల్ పేరుతో చిన్నారులను గుర్తించడం సంబంధిత ఇటుక బట్టీల నిర్వాహకులకు చిన్నపాటి జరిమానాలు విధించి ఆ తర్వాత అటువైపు కన్నెత్తి చూడకపోవడం, కఠిన చర్యలు చేపట్టకపోవడంతోనే ఇటుక బట్టీల నిర్వాహకులు ఇష్టారీతిన వ్యవహరిస్తున్నారని పేర్కొంటున్నారు. ఇటీవల విద్యాశాఖ అధికారులు చేపట్టిన బడి బయట పిల్లల సర్వేలో జిల్లాలోనే బట్టీల వద్దనే చిన్నారులు పాఠశాలలకు వెళ్లకుండా తమ తల్లిదండ్రులతో కలిసి పనులు చేయడం గుర్తించారంటే ఏ స్థాయిలో ఇతర విభాగాల పనితీరు ఉందో అర్థం చేసుకోవచ్చు. ఇప్పటికైనా ఇటుక బట్టీలపై ప్రత్యేక దృష్టి సారించి చిన్నారుల బాల్యాన్ని ఇటుక బట్టీల్లోనే కరిగి పోకుండా చూడాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

నిర్వాహకులపై కఠిన చర్యలు తీసుకోవాలి

మండలంలో ఇటుక బట్టీల వ్యాపారులు నిబంధనలకు విరుద్ధంగా పనులు చేస్తున్నారు. జిల్లాలో ఎక్కడైనా పిల్లలు బానిసలుగా పని చేస్తుంటే స్పెషల్ ఆపరేషన్ ద్వారా గుర్తించి అందుకు బాధ్యులైన వారిపై కఠినంగా చర్యలు చేపట్టాలి. ఆపరేషన్ స్మైల్‌తో పాటు లేబర్ ఆఫీసర్ ద్వారా జిల్లాలో పర్యవేక్షణ జరగాలి. 14 సంవత్సరాల కంటే తక్కువ వయస్సు పిల్లలను పనిలో చేర్చుకుంటే సెక్షన్ (3) పీ అండ్ ఆర్ అమెండ్మెంట్ యాక్టు 2016 ప్రకారం బాధ్యులపై చర్యలు లేవు. 14 సంవత్సరాల వయస్సు కంటే తక్కువ వయస్సు పిల్లలను పనిలో పెట్టుకుంటే రూ.50 వేల జరిమానా లేదా జైలు శిక్ష విధించాలి. ఇక ఇటుక బట్టీలకు అక్రమంగా రైల్వే బొగ్గు , లేబర్ యాక్ట్ నిబంధనలు ఉల్లంగిస్తున్న వారిపై, వాల్టా చట్టవ్యతిరేకంగా పనులు సాగిస్తున్నవారిపై కఠిన చర్యలు తీసుకోవాలి



- జి.భాస్కర్, సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు



ప్రశాంతంగా ఇంటర్ పరీక్షలు

నవతెలంగాణ జగదేవపూర్

జగదేవపూర్ మండల వ్యాప్తంగా ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలు ప్రశాంతంగా ప్రారంభమయ్యాయి. ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటలకు పరీక్ష లు కొనసాగాయి. ఉదయం 8 గంటల నుంచే విద్యార్థులను పరీక్షా కేంద్రాల్లోకి అనుమతించారు. మండల వ్యాప్తంగా దాదాపు 500 మంది విద్యార్థులు పరీక్షలు రాస్తున్నారు. కాగా పరీక్ష కేంద్రాలను స్థానిక ఎస్ ఐ కృష్ణమూర్తి పరిశీలించారు. విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూడాలని నిర్వాహకులకు తెలిపారు.

నవతెలంగాణ-బెజ్జంకి

మండల కేంద్రంలోని స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన పరీక్ష కేంద్రంలో బుధవారం ఇంటర్ వార్షిక పరీక్షలు ప్రశాంతంగా ప్రారంభమయ్యాయి. మొదటి రోజు నిర్వహించిన తెలుగు పరీక్షకు 178 మంది హాజరవ్వగా, 06 మంది విద్యార్థులు గైర్హాజరైనట్లు పరీక్ష కేంద్రం సీఏ హిమబిందు తెలిపారు.



వస్తువుల నాణ్యత పరిశీలన తప్పనిసరి



నవతెలంగాణ-దుబ్బాక

వస్తువుల నాణ్యత, స్వచ్ఛత ప్రమాణాలను వినియోగదారులు ఖచ్చితంగా పరిశీలించాలని కన్స్యూమర్ ఫోరం జాతీయ కన్వీనర్ సింపుల్ రాథోడ్, రాష్ట్ర అధ్యక్షుడు అంబు రాథోడ్ అన్నారు. దుబ్బాక పట్టణ కేంద్రంలోని ఐకెపి కార్యాలయంలో నిర్వహించిన ప్రపంచ వినియోగదారుల హక్కుల దినోత్సవంలో భాగంగా బిఐఎస్, హాల్ మార్కింగ్ స్కీమ్‌లపై అవగాహన సదస్సు నిర్వహించారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని మహిళా ప్రజా ప్రతినిధులు, ఉద్యోగులను శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఎంపీపీ కొత్త పుష్పలత కిషన్‌రెడ్డి, తహసీల్దార్ ఎండి సలీంమియా, జిల్లా తూనికల అధికారి శ్రీనివాస్ రెడ్డి, దుబ్బాక ఎస్ఐ బత్తుల మహేందర్, సిడిపిఓ చంద్రకళ,ఏపీఎం దాకయ్య,వనం రాజయ్య,కొంగర ఎల్లారెడ్డి, ఆసముత్యం,అనిల్, పలువురు పాల్గొన్నారు.

నేడు హుస్నాబాద్‌లో బీఆర్ఎస్ పార్టీ విస్తృత స్థాయి సమావేశం



నవతెలంగాణ హుస్నాబాద్ రూరల్

హుస్నాబాద్ మండల బీఆర్ఎస్ పార్టీ విస్తృత స్థాయి సమావేశం గురువారం హుస్నాబాద్ పట్టణంలోని రాజరాజేశ్వర కన్వెన్షన్ హాల్‌లో నిర్వహిస్తున్నామని హుస్నాబాద్ మండల అధ్యక్షుడు వంగ వెంకట్రామిరెడ్డి తెలిపారు. మండల విస్తృతస్థాయి సమావేశానికి హుస్నాబాద్ ఎమ్మెల్యే వొడితల సతీష్ కుమార్ హాజరవుతారని చెప్పారు. హుస్నాబాద్ మండలంలోని జెడ్పి వైస్ చైర్మన్, ఎంపిపి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్, వైస్ చైర్మన్, అన్ని గ్రామాల ప్రజాప్రతినిధులు, సర్పంచులు, ఉపసర్పంచులు, వార్డు సభ్యులు ఎంపీటీసీ సభ్యులు, కో అప్షన్ సభ్యులు, సింగిల్ విండో డైరెక్టర్లు, వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, బీ ఆర్ ఎస్ పార్టీ మండల కార్యవర్గం, గ్రామ శాఖ అధ్యక్షులు, గ్రామ కమిటీ కార్యవర్గాలు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు, విద్యార్థి, యూత్, సోషల్ మీడియా, మహిళా, బిసి, ఎస్సి, ఎస్టీ, మైనారిటీ వివిధ విభాగాల నాయకులు కార్యకర్తలు, రైతు సమన్వయ సమితి మండల, గ్రామ కోఆర్డినేటర్లు, సభ్యులు,అందరూ హాజరుకావాలని కోరారు.

బిందు సేద్యంతో పంటసిరులు

- ఆదర్శంగా నిలుస్తున్న మహిళా రైతు



నవతెలంగాణ-మర్కుక్

సమాజంలో సగభాగమైన తాము పురుషులతో తక్కువేమీ కాదని ఇప్పటికే చాలా మంది మహిళలు నిరూపించారు. ఒక్కొక్కరు ఒక్కో రంగంలో రాణించి మన్ననలు పొందారు. వ్యవసాయం అంటేనే భయపడే పరిస్థితుల్లో, వ్యవసాయాన్నిఛాలెంజ్‌గా తీసుకొని.. కొత్త పద్ధతిలో సేద్యం చేసి భేష్ అనిపించుకున్నారీ మహిళ. బిందు సేద్యంతో వ్యవసాయాన్ని చేస్తూ బౌరా... అనిపిస్తున్నారు సిద్దిపేట జిల్లా మర్కుక్ మండలంలోని వర్ధరాజ్ పూర్ గ్రామానికి చెందిన మాడమైన సత్తమ్మ ఆమె భర్త కిషన్ నాలుగు నెలల క్రితం మృతు చెందాడు. దీంతో కుటుంబ భారం ఆమెపై పడింది. పిల్లలను ఉన్నత చదువులు చదివించేందుకు వ్యవసాయం చేసుకుంటూ జీవనం కొనసాగిస్తోంది. తనకున్న రెండు ఎకరాల పొలంలో వరి, టమాటా పంటలను సాగు చేశారు. టమాటాకు చీడ పురుగుల నుంచి కాపాడేందుకు క్రిమిసంహారక మందులను పిచికారీ చేస్తూ పంటను కీటకాల బారినుంచి కాపాడుకుంటున్నారు.

పుస్తె మట్టెలు అందించిన ఎంపీపీ



నవతెలంగాణ మద్దూరు

మండలంలోని నర్సాయపల్లి గ్రామానికి చెందిన సింగరమైన నర్సయ్య కూతురు వివాహానికి మద్దూరు ఎంపీపీ బద్దిపడగ కృష్ణారెడ్డి సర్పంచ్ బద్దిపడగ లలిత కృష్ణారెడ్డిలు వధువుకు పుస్తె మట్టెలు అందజేశారు. కార్యక్రమంలో పోతుగంటి రవీందర్ గౌడ్. రచ్చ శ్రీకాంత్.చల్ల ఉపేందర్ రెడ్డి బ్రహ్మచారి పోశయ్య. శ్రీకాంత్ పాల్గొన్నారు.

సంవత్సరాలు గడిచినా బిల్లులు రావడం లేదు



నవతెలంగాణ-తొగుట

సంవత్సరాలు గడిచినా పంచాయతీ కార్మికులకు వేతనాలు రావడం లేదని సర్పంచ్ బొడ్డు నర్సింలు, చిక్కుడు చంద్రం, పాగాల కొండల్‌రెడ్డి, మాధవరెడ్డిగారి ప్రేమల, మెట్టు వరలక్ష్మి, మంగ రేణుక, రాచకొండ మంజుల ఆవేదన వ్యక్తం చేశారు. బుధవారం మండల కేంద్రంలో ఎంపీడీవో కార్యాలయంలో ఏర్పాటు చేసిన సర్వసభ్య సమావేశాన్ని బహిష్కరించిన అనంతరం వారు మాట్లాడుతూ స్మశానవాటిక, క్రీడా ప్రాంగణం, పల్లె ప్రకృతి వనం.. ఇలా అనేక రకాల బిల్లులు రాక మానసిక ఆవేదనకు గురి అవుతాన్నామని తెలిపారు. రాష్ట్రంలో కొంత మంది సర్పంచ్‌లు ఆత్మహత్యలు చేసుకున్నారని పేర్కొన్నారు. రోజూ గ్రామాన్ని పరిశుభ్రంగా తీర్చిదిద్దుతున్న కార్మికులకు, తమకు వేతనాలు రావడం లేదని తెలిపారు. ఇప్పటికైనా సర్పంచ్ లకు రావాల్సిన బిల్లులు, కార్మికులకు నెలనెలా రావాల్సిన వేతనాలు ఫ్రీజింగులో పెట్టకుండా చెల్లించాలని కోరారు.

దుబ్బాకలో ప్రశాంతంగా మొదలైన ఇంటర్ పరీక్షలు



నవతెలంగాణ-దుబ్బాక

దుబ్బాకలో ఇంటర్మీలడియట్ వార్షిక పరీక్షలు బుధవారం ప్రశాంతంగా ప్రారంభమయ్యాయి. పట్టణ కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్, ఎస్ఆర్,వాగ్దేవి జూనియర్ కళాశాలల్ని మూడు పరీక్ష కేంద్రాలుగా ఇంటర్మీడియట్ జిల్లా అధికారులు ఎంపిక చేశారు. మొత్తంగా 928 మంది విద్యార్థులు ఈ పరీక్షల్ని రాస్తున్నారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో-314 కు 302 మంది హాజరు 12 మంది గైర్హాజరు,ఎస్ఆర్ లో-237 కు 216 మంది హాజరు 21 మంది గైర్హాజరు,వాగ్దేవి లో-242 కు 224 మంది హాజరు 18 మంది గైర్హాజరయ్యారు.పరీక్ష ప్రారంభానికి ముందు దుబ్బాక పోలీస్ స్టేషన్ లో ప్రశ్నాపత్రాలని భద్రపరిచిన స్ట్రాంగ్ రూమును ఫ్లయింగ్ స్క్వాడ్ బృందం సందర్శించారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పరీక్ష నిర్వహణ వివరాల ను సిఐ మున్నూరు కృష్ణ,ఎస్సై మహేందర్‌లు అక్కడి ఇన్విజిలేటర్ లను అడిగి తెలుసుకున్నారు.

చింతమడకలో జియోటవర్ ప్రారంభం



నవతెలంగాణ- సిద్దిపేటరూరల్

సిద్దిపేట రూరల్ మండల పరిధిలోని చింతమడక గ్రామంలో బుధవారం జియో సిగ్నల్ టవర్‌ను గ్రామస్తులతో కలిసి సర్పంచ్ బైరి హంసకేతన్‌రెడ్డి ప్రారంభించారు. జియో సేవలు గ్రామంలో ఏర్పాటు చేయడంతో స్థానికులు సంతోషం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఎంపిటిసి జ్యోతి దేవేందర్, ఉపసర్పంచ్ మోత్కు రవి, వార్డు సభ్యులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

పేదలకు అండగా సీఎం రిలీఫ్ ఫండ్

- జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ రాజారెడ్డి



నవతెలంగాణ హుస్నాబాద్ రూరల్

పేదలకు సీఎం రిలీఫ్ ఫండ్ అండగా నిలుస్తుందని జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ రాయిరెడ్డి రాజారెడ్డి అన్నారు. బుధవారం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో లబ్దిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందజేశారు. హుస్నాబాద్ మండలానికి చెందిన ఏడుగురు లబ్దిదారులకు రూ. 1.17 లక్షల చెక్కులను అందజేశామన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ లకావత్ మానస సుభాష్, మార్కెట్ చైర్మన్ ఎడబోయిన రజిని తిరుపతిరెడ్డి, మండల అధ్యక్షుడు వంగ వెంకట్రామిరెడ్డి, పట్టణ అధ్యక్షుడు ఎండి అన్వర్, సర్పంచ్ గ్రీకురు రాజేశ్వరి వెంకటేశం లబ్దిదారులు పాల్గొన్నారు.

కంటి వెలుగు శిబిరాన్ని పరిశీలించిన



నవతెలంగాణ-మర్కుక్

మానవుని శరీర భాగాలన్నింటిలో అతి ముఖ్యమైనవి కండ్లు అని, మనిషి ఏం చేయాలన్నా చూడాలన్నా వాటిదే కీలకమని మాజీ జెడ్పీటీసీ సింగం సత్తయ్య అన్నారు. బుధవారం మండల పరిధిలోని కాశిరెడ్డిపల్లిలో ఆయన కంటి వెలుగు శిబిరాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన కంటి పరీక్షలు చేయించుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ప్రజల అంధత్వ నివారణ కోసం కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రవేశపెట్టారన్నారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ అప్పాల స్వరూప మల్లేశం, పీఏసీఎస్ డైరెక్టర్ దుబ్బాక యాదగిరి, మాజీ సర్పంచ్ వైకుంఠం,డా.ఆశాజ్యోతి, పంచాయతీ కార్యదర్శి శృతిరాణి, డిఈవో గణేష్, ఎఎన్ఎమ్ స్వప్న,అంగన్‌వాడీ టీచర్ సంధ్యారాణి,ఆశావర్కులు పద్మ,స్వప్న ప్రభాకర్, శ్రీను తదితరులున్నారు.

బీజేవైఎం నాయకులను అరెస్టు చేయడం అప్రజాస్వామికం



నవతెలంగాణ మద్దూరు

నిరుద్యోగ అభ్యర్థుల కోసం ప్రశ్నించిన బీజేవైఎం రాష్ట్ర నాయకులను అరెస్టు చేసి జైల్లో పెట్టడం అప్రజాస్వామికమని బీజేవైఎం సిద్దిపేట జిల్లా అధ్యక్షులు డా.బొంగోని సురేష్‌గౌడ్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంగళవారం టీఎస్‌పీఎస్సీ ముట్టడి చేసిన బీజేవైఎం రాష్ట్ర అధ్యక్షుడు భానుప్రకాష్, నాయకులు పుల్ల శివ శంకర్, రాజు నేత, పవన్‌రెడ్డి, రాముయాదవ్, మన్మథ, ఆయుష్‌లపై అక్రమంగా కేసులు పెట్టి జైలుకు పంపడాన్ని తెలంగాణ ప్రజానీకం ఖండిస్తోందన్నారు. నిరుద్యోగుల కోసం పోరాటం చేస్తున్న బీజేవైఎం నాయకుల అరెస్టును నిరసిస్తూ బీఆర్ఎస్ ప్రభుత్వ దిష్టిబొమ్మలను దహనం చేయాలని పిలుపునిచ్చారు.

సరైన పోషకాలను తీసుకున్నప్పుడే ఆరోగ్యం



- మున్సిపల్ చైర్ పర్సన్ కడవేరుగు మంజుల రాజనర్సు,
- రాష్ట్ర ఆయుష్ విభాగం కమిషనర్, డైరెక్టర్ ప్రశాంతి

నవతెలంగాణ-సిద్దిపేట

సరైన పోషకాలను తీసుకున్నప్పుడే అనారోగ్యాలకు దూరంగా ఉండవచ్చని, మున్సిపల్ చైర్ పర్సన్ కడవేరుగు మంజుల రాజనర్సు, రాష్ట్ర ఆయుష్ విభాగం కమిషనర్, డైరెక్టర్ ప్రశాంతి అన్నారు. రాష్ట్ర వైద్య ఆరోగ్య కుటుంబ శాఖ మంత్రి హరీశ్ రావు ఆదేశాల మేరకు బుధవారం పట్టణ ప్రభుత్వ గర్ల్స్ హై స్కూల్‌లో విద్యార్థులకు న్యూట్రిషన్ కిట్లను వారు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్ పర్సన్ మాట్లాడుతూ పిల్లలు సరైన సమయంలో పోషకాలను తీసుకున్నట్లయితే వారిలో జ్ఞాపకశక్తి పెరుగుదల, మానసిక ఒత్తిడి తగ్గడం, రోగ నిరోధక శక్తి పెరుగుతుందన్నారు. మంత్రి హరీశ్ రావు సారథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం నేడు రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ ఆసుపత్రులలో నూతన వైద్య సేవలకు శ్రీకారం చుట్టిందన్నారు. ప్రవేట్ ఆసుపత్రులకు దీటుగా ప్రభుత్వ ఆసుపత్రులు సేవలు అందిస్తున్నాయన్నారు. పరీక్షల సమయం కావున పదవ తరగతి చదువుతున్న విద్యార్థులు సెల్ ఫోన్లను వాడటం మానేసి అధిక సమయం చదువుకోవడానికి వెచ్చించాలని చెప్పారు. మంచి కలలు కనండి వాటిని నెరవేర్చుట కోసం నిరంతరం కృషి చేయాలని విద్యార్థులకు సూచించారు. మీ భవిష్యత్తు... మీ చేతులలో ఉందని, మీ తల్లిదండ్రుల కలలు నెరవేర్చాలని అన్నారు. అనంతరం విద్యార్థులకు హెల్త్ న్యూట్రిషన్, హైజీన్ వంటి అంశాలపై అవగాహన కల్పించి, ఆయుర్వేదంలోని గుళికలు, రాగుల లడ్డుల వంటివి కూడిన కిట్లను అందజేశారు. అనంతరం రాష్ట్ర ఆయుష్ కమిషనర్, డైరెక్టర్ ప్రశాంతికి సిద్దిపేట గొల్లభామ చీరలను అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఆయుష్ విభాగం అడిషనల్ డైరెక్టర్ లింగరాజు, ఓమియో కాలేజ్ ప్రిన్సిపాల్ నాగరాజు, ఏ.డి.పరమేశ్వర్ నాయక్, ఆర్.డి.డి.రవి నాయక్, సిద్దిపేట జిల్లా విద్యాధికారి శ్రీనివాస్ రెడ్డి, కౌన్సిలర్ పయ్యావుల పూర్ణిమ-ఎల్లం, సిద్దిపేట జిల్లా ఆయుష్ విభాగం అధికారులు, పాఠశాల ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ప్యాడు, పెన్నులు అందజేత



- బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు ప్రభాకర్

నవతెలంగాణ- సిద్దిపేటరూరల్

నారాయణరావుపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాల పదవ తరగతి విద్యార్థులకు బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు ప్రభాకర్ బుధవారం ఎగ్జామ్ ప్యాడ్స్, పెన్నులు పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పదవ తరగతి నుంచి మన భవిష్యత్తు ప్రారంభమవుతుందని, కాబట్టి విద్యార్థులు బాగా చదివి ఉన్నత శిఖరాలు అధిరోహించాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు

జిన్నారం జడ్పీ స్కూల్‌ను గ్రామంలోకి మార్చాలి



నవతెలంగాణ-జిన్నారం

జిన్నారం జడ్పీ పాఠశాలను గ్రామంలోకి మార్చాలంటూ పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డికి సంగారెడ్డి జిల్లా బీజేపీ మాజీ ప్రధాన కార్యదర్శి వంగేటి ప్రతాపరెడ్డి బృందం బుధవారం ప్రత్యేకంగా వినతి పత్రాన్ని అందించి విజ్ఞప్తి చేశారు. ప్రస్తుతం జిన్నారానికి దూరంగా పాఠశాలను ఏర్పాటు చేయడంతో బాల బాలికలు తీవ్రంగా ఇబ్బందులకు గురవుతున్నారని ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. జిన్నారం గ్రామంలో ముందు ఎక్కడైతే పాఠశాల నిర్వహించారో మళ్లీ అక్కడ ఏర్పాటు చేయాలన్నారు. దూరంలో గల పాఠశాలకు వెళ్లాలంటే పిల్లలు నడుచుకుంటూ వెళ్లడం సమయానికి బస్సులు లేకపోవడం ఇబ్బందికరంగా మారిందన్నారు. ఈ కార్యక్రమంలో దోమడుగు రమేష్,విద్యార్థి తల్లిదండ్రులు పూడూరు సుధాకర్, తొర్రి యాదగిరి, కోరబోయిన నర్సింలు, దాచారం బాలరాజ్, మల్లేష్ ఎరుపుల యాదగిరి తదితరులు పాల్గొన్నారు

గ్రామంలో ఆడపిల్ల పుడితే పండగ



నవతెలంగాణ-గుమ్మడిదల

జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారుల ఆదేశానుసారం గ్రామ సంఘంలో సామాజిక అభివృద్ధి అంశాన్ని ఎంపిక చేసుకొని గుమ్మడిదల మండలం కానుకుంట మహిళా సంఘాల సభ్యులందరు సమావేశమై గ్రామంలో ఆడపిల్ల పుడితే పండగ అనే అంశాన్ని ఎంపిక చేసుకున్నారు. గ్రామంలో ఆడపిల్ల జన్మిస్తే సుకన్య సమృద్ధి యోజన పథకంలో చేర్పించి తల్లి బిడ్డకు నూతన వస్త్రాలతో సత్కరించాలని నిర్ణయించి బుధవారం కానుకుంట గ్రామా సంఘము ఆధ్వర్యములో అనిత, ప్రవళిక,లు జన్మించిన పాపాలకు సుకన్య సమృద్ధి యోజన అకౌంట్ ఓపెన్ చేసి రూ.లు రూ.2000లు డిపాసిట్ చేసి తల్లి బిడ్డలను సత్కరించారు. కార్యక్రమంలో ఏపీఎం శివకుమార్,సీసీ లు కృష్ణ,మెహర్, వివోఏలు కల్పనా, నాగమణి,మహిళా సంఘాల ప్రతినిధులు పూజ, భవాని, మహిళా సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

మొక్కుబడిగా సమావేశాలు

- పరిష్కారానికి నోచుకోని సమస్యలు
- సర్వసభ్య సమావేశానికి ప్రాధాన్యత కరువు

నవతెలంగాణ-కొండాపూర్



మండలంలో జరిగిన, జరగాల్సిన అభివృద్ధి పనులపై ప్రతీ మూడు నెలలకొకసారి నిర్వహించే సర్వసభ్య సమావేశానికి అధికారులు, ప్రజా ప్రతినిధులు ప్రాధాన్యత నివ్వడం లేదు. ఏదో మొక్కుబడిగా సమావేశం నిర్వహించి చేతులు దులుపుకుంటున్నారని విమర్శలు వెల్లువెత్తు తున్నాయి. బుధవారం ఎంపీపీ పట్లోళ్ల మనోజ్‌రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన మండల సర్వసభ్య సమావేశమే ఇందుకు నిదర్శనంగా నిలుస్తున్నది. మూడు నెలలకొకసారి జరిగే ముఖ్యమైన సమావేశం అయినప్పటికీ చాలామంది సభ్యులు డుమ్మా కొట్టారు. మరికొందరు ఆలస్యంగా వచ్చి అటెండెన్స్ వేసుకొని పోయారని పలువురు తీవ్ర విమర్శలు చేస్తున్నారు. సభ దృష్టికి వచ్చిన సమస్యలు ఎంతమాత్రం పరిష్కారానికి నోచుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సమావేశానికి ఉన్నతాధికారులు కాకుండా వారి కిందిస్థాయి అధికారులను పంపడం సమావేశాన్ని అవమానించినట్టే అని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అయితే సభ దృష్టికి వచ్చిన కొన్ని విషయాలపైన వివిధ రంగాల నుంచి ఎటువంటి వివరణ లేకపోవడం పట్ల స్థానికులు మండిపడుతున్నారు. వారి శాఖకు సంబంధించి పూర్తి సమాచారం లేకుండా సమావేశానికి నామమాత్రంగా రావడం ఏంటని ప్రశ్నిస్తున్నారు. అంతేకాకుండా ఏదో కారణం చెప్పి సమావేశాన్ని మధ్యంతరంగానే ముగిస్తున్నారని ఇది సరికాదన్నారు. మండల అభివృద్ధికి ఎంతో ముఖ్యమైన ఈ సమావేశం పట్ల నిర్లక్ష్యం వహించకూడదని.. భవిష్యత్‌లో ఇలా జరగకుండా చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు. కాగా సర్వసభ్య సమావేశంలో వైస్ ఎంపీపీ లక్ష్మి, ఎంపీడీవో విజయలక్ష్మి, వివిధ రంగాల అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

ఉపాధి కూలీల సంఖ్య పెంచాలి

- ఫీల్డ్ అసిస్టెంట్లకు, పంచాయతీ కార్యదర్శులకు ఎంపీడీఓ సూచనలు

నవతెలంగాణ-న్యాల్‌కల్

మండలంలో అన్ని గ్రామ పంచాయతీల్లో వేసవికాలం దృష్ట్యా ఉపాధి పనుల కూలీల సంఖ్య పెంచాలని ఎంపీడీఓ వెంకట్ రెడ్డి ఫీల్డ్ అసిస్టెంట్లకు, పంచాయతీ కార్యదర్శులకు సూచించారు. మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో బుధవారం ఈజీఎస్, పంచాయతీ కార్యదర్శులతో ఆయన సమీక్షా సమావేశం నిర్వహించారు. ఎండాకాలంలో నర్సరీ పెంపకం, ఇవేన్ ప్లాంటేషన్లు చేపట్టాలన్నారు. మొక్కలకు నీరు అందేలా చూడాలన్నారు. అన్ని గ్రామాలలో ఉపాధి పనుల కూలీలు హాజరు శాతం పెరిగేలా ఫీల్డ్ అసిస్టెంట్లు, పంచాయతీ సెక్రెటరీలు , దృష్టి సారించాలన్నారు. ప్రతీ కూలికి ఉపాధి పని కల్పించాల్సిందే అన్నారు. ఉపాధి పనులో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవన్నారు. మండలంలో ఉపాధి ఫీల్డ్ అసిస్టెంట్లకు ప్రభుత్వం సిమ్ కార్డులు పంపిణీ చేసిం దని.. ఫీల్డ్ అసిస్టెంట్లకు అందజేశారు. సమీక్ష సమావేశంలో ఎంపీఓ సురేష్, ఏపీవో రంగారావు, ఫీల్డ్ అసిస్టెంట్లు జగనాథ్‌రెడ్డి, పంచాయతీ కార్యదర్శులు ఉన్నారు.



టీఎస్ఆర్టీసీ విశ్రాంతి ఉద్యోగుల రాస్తారోకో

నవతెలంగాణ-సంగారెడ్డి

కేంద్ర ఎస్ఎసి సూచన మేరకు టీఎస్ఆర్టిసి విశ్రాంత ఉద్యోగులు బుధవారం సంగారెడ్డి కొత్త బస్టాండ్ ఎదుట రాస్తారోకో కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర కార్యదర్శి బీ. మురళిధర్ మాట్లాడుతూ.. ఈపీఎఫ్-95, కనీస పెన్షన్ రూపాయలు 7500, డీఏ, హెల్త్ కార్డులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రీజినల్ కార్యదర్శి ఎస్. మొగులయ్య, డిపో కార్యదర్శి సిహెచ్. లక్ష్మయ్య, రీజనల్ వైస్ ప్రెసిడెంట్ సి. నర్సింహులు, డిపో ప్రెసిడెంట్ టి. మురళి డిపో కోశాధికారి డి. దుర్గయ్య, మరియు విశ్రాంత ఉద్యోగులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



వివాహ విందులో పాల్గొన్న సంజీవరెడ్డి

నవతెలంగాణ-నారాయణఖేడ్

ఖేడ్ మున్సిపాల్టీకి చెందిన గోలి కాశినాథ్ కుమారుడి వివాహ విందు వేడుకలో టీపీసీసీ ఉపాధ్యక్షులు డా.పట్లోల సంజీవరెడ్డి పాల్గొని.. శుభాకాంక్షలు తెలిపారు. మున్సిపల్ ఫ్లోర్ లీడర్ శంకర్ సెట్, నారాయణ్ జాదవ్, రాంచేందర్, శెట్టి, శంకర్, బద్రి సెట్, గంగారాం, మనోహర్ తదితరులు పాల్గొన్నారు.



గురుదివ్యదర్శనం కోసం భారీగాఏర్పాట్లు

నవతెలంగాణ-కంగ్టి

మండల కేంద్రమైన కంగ్టిలోని హనుమాన్ మందిరం ఆలయ ప్రాంగణంలో ఈనెల 20న నిర్వహించే దివ్యదర్శన కార్యక్రమం కోసం నిర్వాహకులు భారీగా ఏర్పాట్లు చేస్తున్నారు. ఇందుకు సంభందించిన వాల్‌పోస్టర్‌లను స్థానిక తహాసీల్దార్ ప్రవీణ్‌కుమార్ చేతులమీదుగా నిర్వహాకులు తొంట విశ్వనాథ్, కాలె రాజు బుధవారం ఆవిష్కరించారు. కాగా ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కర్నాటకలోని బెలగాం జిల్లా జీడిగా మఠాధిపతులు డా.మురుగు రాజేంద్రస్వామి అప్పాజి వస్తున్న నేపథ్యంలో ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొననున్నారు. ఈ నేపథ్యంలో నిర్వాహకులు భారీగా ఏర్పాట్లు చేయడంతోపాటు ముమ్మరంగా ప్రచారం చేపడుతున్నారు.



చాల్కి పాఠశాలలో వీడ్కోలు

నవతెలంగాణ-న్యాల్‌కల్

మండలంలోని చాల్కి ప్రభుత్వ జిల్లా పరిషత్ పాఠశాలలో టెన్త్ విద్యార్థులకు వీడ్కోలు కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చాల్కి పాఠశాల హెచ్ఎం మీనా కుమారి మాట్లాడుతూ.. టెన్త్ విద్యార్థులు వార్షిక పరీక్షలో 100శాతం ఉత్తీర్ణత సాధించి ఉపాధ్యాయులకు, తల్లిదండ్రులకు, మంచి గుర్తింపు తీసుకురావాలన్నారు. 9 తరగతి విద్యార్థులు పదో తరగతి విద్యార్థులకు పాటల, డ్యాన్సులతో ఘనంగా వీడ్కోలు తెలిపారు. పదో తరగతి విద్యార్థులు తమ జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు మీనా కుమారి, గ్రామ నాయకులు చంద్రశేఖర్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శి రవికుమార్, ఉపాధ్యాయులు మనీ కుమార్, విశాల, బాల్ రెడ్డి, సాయిలు, గ్రామస్తులు, విద్యార్థులు ఉన్నారు.

గురుకులంలో ఐదో తరగతి ప్రవేశాలకు నేడే చివరి తేదీ

నవతెలంగాణ-జహీరాబాద్

తెలంగాణ అందలి సంక్షేమ గురుకులాల్లో ఐదో తరగతిలో ప్రవేశం కోసం దరఖాస్తు చేసుకోవడానికి నేడు చివరి తేదీ అని.. ఈ అవకాశాన్ని అందరూ ఉపయోగించుకోవాలని మెదక్ వెస్ట్ జోన్ ఆర్‌సిఓ ఎం.భీమయ్య తెలిపారు. దగ్గరలో ఉన్న ఇంటర్నెట్ సెంటర్ల వద్దకు వెళ్లిదరఖాస్తు చేసుకోవాలన్నారు. ప్రస్తుతం 4వ తరగతి చదువుతున్న ప్రతీ విద్యార్థి దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

మొదటి రోజే 32 మంది గైర్హాజరు

నవతెలంగాణ-న్యాల్‌కల్

హద్నూర్, న్యాల్‌కల్ ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో ఇంటర్ పరీక్షలు మొదటి రోజైన బుధవారం ప్రశాంతంగా ప్రారంభమయ్యాయి. హద్నూర్ పరీక్ష కేంద్రంలో 163 విద్యార్థులకు 20 మంది గైరాజరు, న్యాల్ కల్ పరీక్ష కేంద్రాల్లో 324 విద్యార్థులకు 12 విద్యార్థులు మొత్తంగా 32మంది పరీక్షకు గైరాజరయ్యారని చీఫ్ సూపరెంటెంట్ అశోక్, ముజీబ్ తెలిపారు. మొదటి తెలుగు, హిందీ పరీక్షలు జరిగాయి. పరీక్షలు ప్రశాంతంగా జరిగేలా డిపార్ట్మెంటల్ ఆఫీసర్ కిరణ్జి, అఖిల్ పర్యవేక్షించారు. జహీరాబాద్ రూరల్ సీఐ నోముల వెంకటేష్, హద్నూర్ ఎస్సై వినయ్ కుమార్ ఆధ్వర్యంలో పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు.

వినియోగదారుల హక్కుల చట్టంపై అవగాహన కలిగి ఉండాలి



నవతెలంగాణ-సంగారెడ్డి

ప్రజలందరూ వినియోగదారుల హక్కుల చట్టంపై అవగాహన కలిగి ఉండాలని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి జై. హనుమంతరావు అన్నారు. జాతీయ వినియోగదారుల హక్కుల దినోత్సవం సందర్భంగా బుధవారం సంగారెడ్డి పట్టణం పోతిరెడ్డిపల్లిలో గల జిల్లా పరిషత్ హై స్కూల్‌లో న్యాయ అవగాహన సదస్సును ఏర్పాటు చేశారు. ఈ సదస్సుకు ముఖ్యఅతిథిగా జడ్జీ జె. హనుమంతరావు హాజరై మాట్లాడారు. జాతీయ న్యాయ సేవాధికార సంస్థ మరియు రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ చైర్మెన్ మరియు జిల్లా ప్రధాన న్యాయమూర్తి సూచనలతో సదస్సు నిర్వహిస్తున్నామన్నారు. ప్రజలందరూ వినియోగదారుల హక్కులు మరియు చట్టంపై అవగాహన కలిగి ఉండాల న్నారు. విద్యార్థులు కూడా చట్టంపై అవగాహన కలిగి ఉంటే ఏ రకమైన వస్తువులు కొనవచ్చు, ఏ గుర్తుగల వస్తువులు కొనాలో అనేది తెలుస్తుందన్నారు. దానివల్ల ఎటువంటి మోసాలకు గురికారని, కావున వారు తమ తల్లిదండ్రులకు చట్టంపై అవగాహన కల్పించాలన్నారు. ఈ సదస్సులో స్కూల్ ప్రిన్సిపాల్ జాకీర్ హుస్సేన్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఛలో ఢిల్లీని జయప్రదం చేయాలి

నవతెలంగాణ-కొండాపూర్



వ్యవసాయ ఉత్పత్తుల ధరలకు చట్టబద్ధత కల్పించాలని, దేశవ్యాప్తంగా రైతు రుణమాఫీ చేయాలని, విద్యుత్ సవరణ బిల్లు పార్లమెంట్ నుంచి ఉపసంహరించుకోవాలని, ఉపాధి హామీ చట్టానికి నిధులు కేటాయింపు పెంచాలని, లేబర్ కోడ్‌లు రద్దు చేయాలని, ఆహార భద్రత కొనసాగించాలి డిమాండ్‌తో ఏప్రిల్ 5న ఢిల్లీలో పది లక్షల మంది రైతులు, కార్మికులు మహా ప్రదర్శన నిర్వహిస్తున్నారని.. దీన్ని జయప్రదం చేయాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు కే.రాజయ్య పిలుపునిచ్చారు. బుధవారం కొండాపూర్ మండలంలోని తెర్పోల్‌లో ఈ ఢిల్లీ మహా ప్రదర్శన జయప్రదం కోరుతూ తెలంగాణ రైతు సంఘం, ఆధ్వర్యంలో కరపత్ర ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా రాజయ్య.. మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్పొరేట్ అనుకూల విధానాలకు వ్యతిరేకంగా కార్మిక, కర్షక శ్రామిక ప్రజల గళం ఢిల్లీలో వినిపించాలన్నారు. నరేంద్ర మోడీ ప్రభుత్వం రైతుల పై కక్షపూరితంగా వ్యవహరిస్తూ కేంద్ర బడ్జెట్‌లో ఎరువులు, సబ్సిడీ ఏభై వేల కోట్ల రూపాయలు కోత విధించిందన్నారు. కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (సీసీఐ) మూసి వేయాలనే ఆలోచనను విరమించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం మండల కార్యదర్శి వెంకటేశం, వ్యవసాయ కార్మిక సంఘం, మండల నాయకులు సుదర్శన్, రైతులు మానేయ, ఆంజనేయులు, అనంతయ్య, చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

మల్కాపూర్‌లోని రావూస్ స్కూల్ పై చర్యలు తీసుకోవాలి



నవతెలంగాణ-సంగారెడ్డి

మల్కాపూర్‌లోని రావూస్ స్కూలు ఫీజుల కోసం విద్యార్థులను ఇబ్బందులు పెడుతున్నదని.. ఈ పాఠశాలపై తక్షణమే విద్యాశాఖ అధికారులు చర్యలు తీసుకోవాలని టీసీపీఐ జిల్లా కార్యదర్శి చంద్రమోహన్ చారి డిమాండ్ చేశారు. ఈ మేరకు బుధవారం జిల్లా విద్యాశాఖ అధికారి రాజేష్‌ను కలిసి వినతి పత్రం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. రావూస్ పాఠశాలలో విద్యాహక్కు చట్టం అమలు కావడం లేదన్నారు. విద్యార్థులను పరీక్షలు రాయనీయకుండా ఫీజుల కోసం ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఆరోపించారు. ఇది సరికాదని.. ఫీజులు చెల్లించకుండా విద్యార్థులతో పరీక్షలు రాయించి తర్వాతైనా ఫీజులు రాబట్టుకోవచ్చన్నారు. విద్యార్థులకు అవమానం జరిగేలా రావూస్ స్కూల్ యాజమాన్యం వ్యవరించడం సరైన పద్ధతి కాదన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ కార్యదర్శి శివ తదితరులు ఉన్నారు.

మహిళల అభివృద్ధికి ప్రభుత్వం కృషి

నవతెలంగాణ-సదాశివపేట



రాష్ట్ర ప్రభుత్వం మహిళల అభివృద్ధికి కృషి చేస్తున్నదని ఎనిమిదో వార్డ్ కౌన్సిలర్ వడ్ల మహేశ్వరి వీరేశం అన్నారు. బుధవారం హనుమాన్‌నగర్ కాలనీలో శ్రీ సాయి స్లమ్ సమైక్య వరలక్ష్మి, మౌనికల ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ వడ్ల మహేశ్వరి పాల్గొని కేక్ కట్ చేసి మిఠాయిలు పంచుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. మహిళలు మగవారికి దీటుగా అన్ని రంగాలలో ముందు ఉండాలన్నారు. మహిళల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం అన్ని రంగాలలో రిజర్వేషన్ కల్పించిందన్నారు. మహిళలకు ఉపాధి కోసం వడ్డీ లేని రుణాలు, పేదింటి ఆడపడుచుల పెండ్లిళ్ల కోసం కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలు, ప్రభుత్వ ఆసుపత్రిలో మెరుగైన వైద్య సేవలు, కేసీఆర్ కిట్లు, మహిళల రక్షణ కోసం షీ టీంలు వంటి అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి ఆదుకుంటున్నదన్నారు. అనంతరం ఆటల పోటీల్లో విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏడిఎంసి సువర్ణ, సిఓ రమాదేవి, టీఎల్ఎఫ్ అధ్యక్షురాలు కల్పన, డాన్స్ టీచర్ భాగ్యరేఖ, తదితర డ్వాక్రా సంఘాల మహిళలు వార్డు మహిళలు పాల్గొన్నారు.

గుంజేటిలో కంటివెలుగు ప్రారంభం



నవతెలంగాణ-న్యాల్‌కల్

మండలంలోని గుంజేటి గ్రామంలో కంటివెలుగ శిబిరాన్ని సర్పంచ్ బి.చెన్నమ్మ చంద్రప్ప బుధవారం రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈసందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.. 18 ఏండ్లు నిండిన ప్రతీ ఒక్కరూ ఈ శిబిరంలో కంటి పరీక్షలు చేయించుకోవాలన్నారు. ఇక్కడ ఉచితంగా పరీక్షించడమే కాకుండా.. ఉచితంగా కండ్లద్దాలు, మందులు కూడా ఇస్తారన్నారు. ప్రతీ ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనంతరం సర్పంచ్ కంటి పరీక్షలు చేసుకున్నారు. కాగా ఎంపీడీవో వెంకట్ రెడ్డి ఈ శిబిరాన్ని పరిశీలించి పరీక్షలు ఎలా జరుగుతున్నాయో వైద్యులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో కంటి వైద్యులు శిరీష, పంచాయతీ కార్యదర్శి సంతోష్ కుమార్, అంగన్వాడీ, ఆశా వర్కర్లు, గ్రామస్తులు ఉన్నారు.

ఘనంగా కాన్షిరాం జయంతి వేడుకలు





నవతెలంగాణ-సంగారెడ్డి

ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయ సంఘం సంగారెడ్డి జిల్లా కార్యాలయంలో మాన్యవర్ కాన్షిరాం 89వ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు చావాన్ సుభాన్ సింగ్ మాట్లాడుతూ.. ఈ దేశంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనారిటీ వర్గాలకు రాజ్యాధికారం వైపు తీసుకెళ్లిన వ్యక్తిగా కాన్షిరాం చరిత్రలో నిలుస్తారన్నారన్నారు. ప్రధాన కార్యదర్శి పెద్దాపురం దుర్గయ్య మాట్లాడుతూ.. ఓట్ హమారా.. రాజ్ తుమరా నహీ చలేగా అంటూ మెజారిటీ వర్గాలకు రాజ్యాధికారం ఉండాలని ఆ దిశగా కృషి చేసిన వ్యక్తి కాన్షిరాం అన్నారు. ఈ దేశంలో బాబాసాహెబ్ అంబేద్కర్ చెప్పినట్టుగా.. కేవలం రాజ్యాధికారం ద్వారానే సమాజంలో ఉన్న అంటరానితనం, అసమానతలను నిర్మూలించవచ్చని కాన్షిరాం అభిప్రాయపడ్డారన్నారు. ఆ దిశగా తన జీవితాన్నే త్యాగం చేసి భారతదేశనికి ఒక దశ దిశ చూయించారన్నారు. కుల మతాలను పక్కన పెట్టి మెజారిటీ వర్గాలు ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ వర్గాలు ఏకమై ఈ దేశాన్ని పరిపాలించాలని పిలుపునిచ్చారు. కుర్రి చంద్రశేఖర్, మలశం, మొగులయ్య, హరి కృష్ణ, రాజు పాల్గొన్నారు.

నారాయణఖేడ్ : నియోజకవర్గం బహుజన సమాజ్ పార్టీ ఖేడ్ ఇంచార్జ్ భీమన్న పండరీలు ఆధ్వర్యంలో కాన్సిరాం జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా ఇన్చార్జ్ ప్రేమ్ కుమార్ హాజరై మాట్లాడుతూ.. ఎనభైఐదు శాతం ఉన్న బహుజనులు ఐక్యమై రాజ్యాధికారం సాధించుడే మాన్యశ్రీ కాన్షిరాం కి ఘనమైన నివాళి అన్నారు. ఆ దిశగా యువత ఉద్య మించాలని బహుజన్ సమాజ్ పార్టీ ఇంచార్జ్ బొర్గి భీమన్న పండరీలు పిలునిచ్చారు. నారాయణఖేడ్ అధ్యక్షుడు అలిగే జీవన్, వైస్ ప్రెసిడెంట్ షఫీ ప్రధాన కార్యదర్శి శంకర్, జనరల్ సెక్రెటరీ డేవిడ్, మండలాధ్యక్షుడు ఉప్పల అశోక్, మనుర్ మండల అధ్యక్షుడు అనుముల తుకారాం, అధ్యక్షుడు సాయిలు, గోపాల్ ఆనందం, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

పరీక్షా కేంద్రాలకు ప్రత్యేక బస్సులు



నవతెలంగాణ-నారాయణఖేడ్

ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలను దృష్టిలో పెట్టుకుని విద్యార్థుల కోసం పరీక్షా కేంద్రాల వరకు ప్రత్యేకంగా బస్సులను నడిపిస్తున్నామని ఖేడ్ డిపో మేనేజర్ మల్లేశయ్య అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యార్థులకు వార్షిక పరీక్షలు, ఒంటిపూట బడులు ఉన్నందున బస్సుల సమయపాలన మార్చినట్టు తెలిపారు. ప్రయాణికులు దీనిని గమనించాలన్నారు. ఉదయం 8 గంటలకు మధ్యాహ్నం 12:30కు స్కూల్ బస్సులు నడుస్తున్నాయని అసిస్టెంట్ ట్రాఫిక్ మేనేజర్ ప్రవీణ్ కుమార్‌తో కలిసి ఆయన తెలిపారు. బుధవారం ఆర్టీసీ సూపర్వైజర్లతో మీటింగ్ ఏర్పాటు జరిగిందని.. స్కూల్ ట్రిప్పులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా చూసుకోవాలని ఈ సమావేశంలో యం టి కంట్రోలర్లను ఆదేశించామన్నారు. ఏదైనా అవసరం ఉంటే 9440149896 ఆర్టీసీ నారాయణఖేడ్ డిపో నెంబర్ ను సంప్రదించాలన్నారు. మార్కెటింగ్ సెల్ ఇన్చార్జి పాండు ఫోన్ నెంబర్ 9441071134 కూడా సంప్రదించవచ్చు అన్నారు. అసిస్టెంట్ ట్రాఫిక్ మేనేజర్ ప్రవీణ్ కుమార్, పిఆర్ఓ పాండు, కంట్రోలర్స్ రాఘవులు, ప్రేమ్ సింగ్ డిసి, రవీందర్, దశరథ్, శివశంకర్, అనిల్ కుమార్, డేవిడ్, రాధాకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

ఏపీజీవీబీ అవగాహనా సదస్సు

నవతెలంగాణ-కొండాపూర్



మండల పరిధిలోని ఏపీజీవీబీ అంతసాగర్ శాఖ పరిధిలో ఉన్న గంగారంలో బ్యాంక్ మేనేజర్ ఆంజనేయులు బుధవారం రైతు అవగాహనా సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. క్రాప్‌లోన్ తీసుకున్న ప్రతీ రైతు ఏడాదిలోపు రెన్యువల్ చేసుకోవాలని.. దీంతో వడ్డీరేటు తక్కువ పడుతుందన్నారు. ఒకవేళ చెల్లించకుంటే మొండి బకాయి కింద పడుతుందని.. దీనికి ఎక్కువ వడ్డీ పడుతుందన్నారు. ప్రతీ రైతు కూడా ఇన్సూరెన్స్, ఆర్‌డీ అకౌంట్స్ ఓపెన్ చేసుకుని ప్రతీనెలా జమ పెట్టుకోవాలన్నారు. బ్యాంకులో ఖాతా కలిగిన ప్రతీ వ్యక్తి పిఎంజెజెబివై మరియు పిఎంఎస్‌బివై ఇన్సూరెన్స్ పాలసీలను చేసుకోవాలన్నారు. ప్రమాదవశాత్తుగానీ, సాధారణ మరణంగానీ సంభవించినప్పుడు రెండు లక్షల రూపాయల పాలసీ వర్తిస్తుందన్నారు. ఈ పాలసీ ద్వారానే నేడు వడ్ల సుజాతకు రెండు లక్షల రూపాయల చెక్కు ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆర్‌బిఐ అధికారి అలీ, ఆర్వో చంద్రశేఖర్, ఫీల్డ్ ఆఫీసర్ రవి కిరణ్, క్యాషియర్ హరీష్, బ్యాంకు మిత్ర ప్రవీణ్, సర్పంచ్ నర్సింలు, ఎంపీటీసీ కాంతయ్య గ్రామ పెద్దలు, నర్సింహారెడ్డి, అంజిరెడ్డి, ఎల్లారెడ్డి, అంజయ్య గౌడ్, భాస్కర్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

ఎంఐఎం ఆధ్వర్యంలో మోడల్ పేపర్ల పంపిణీ



నవతెలంగాణ-జహీరాబాద్

మొగడంపల్లి మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు బుధవారం ఎంఐఎం ఆధ్వర్యంలో మోడల్ పేపర్లను పంపిణీ చేసినట్టు నియోజకవర్గ ఇన్చార్జి అత్తర్ అహ్మద్ తెలిపారు. ఈ సందర్భంగా ముహమ్మద్ అత్తర్ అహ్మద్ మాట్లాడుతూ.. మజ్లిస్ ఇత్తెహాదుల్ ముస్లిమిన్ దివంగత అధ్యక్షులు సాలార్ మిల్లత్ సుల్తాన్ సలావుద్దీన్ ఒవైసీ ఆలోచించి ఆల్ ఇన్ వన్ మోడల్ పేపర్లను ప్రారంభించారన్నారు. ముస్లింలు కూడా విద్యారంగంలోకి రావాలని, ప్రతి విషయంలోనూ అభివృద్ధి చెందాలన్నారు. విద్యార్థుల పనితీరును ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో మొహిఉద్దీన్ ఘోరీ, అమీర్ బిన్ అబ్దుల్లా ధనాసిరి అధ్యక్షుడు ముహమ్మద్ అక్బర్ మొగుడంపల్లి అబ్దుల్ వలీ అసద్‌గంజ్ ప్రధానోపాధ్యాయులు శర్దప్ప ఉపాధ్యాయులు ముహమ్మద్ ఇర్షాద్, ముహమ్మద్ రిజ్వాన్ మొగుడంపల్లి ఉపాధ్యాయులు ముహమ్మద్ మాజీద్, ముహమ్మద్ బషీర్ మజ్లిస్ పార్టీ నాయకులు ముహమ్మద్ షఫీ, ముహమ్మద్ షరీఫ్, ముహమ్మద్ యూనుస్, ముహమ్మద్ అనీస్, షేక్ దస్తగీర్, షేక్ రఫీ, మహమ్మద్ ఫిరోజ్ తదితర నాయకులు పాల్గొన్నారు.

సర్వేంద్రియానాం నయనం ప్రధానం

నవతెలంగాణ దుబ్బాక రూరల్

సర్వేంద్రియానాం నయనం ప్రధానమని, అంధుల జీవితాల్లో వెలుగు నింపడమే ప్రభుత్వ లక్ష్యమని తాళ్ళపల్లి గ్రామ సర్పంచ్ గోపరి ప్రియాంక యాదగిరి, ఎంపీటీసీ మంద చంద్రసాగర్, ఎంపీడీఓ భాస్కర శర్మ అన్నారు. అక్బరుపేట భూంపల్లి మండల పరిధిలోని తాళ్లపల్లి గ్రామంలో బుధవారం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రెండో విడత కంటి వెలుగు కేంద్రాన్ని సర్పంచ్ గోపరి ప్రియాంక యాదగిరి, ఎంపీటీసీ మంద చంద్రసాగర్, ఎంపీవో నరేందర్‌రెడ్డి, ఎంపీడీఓ భాస్కర శర్మ, సెక్రటరీ మల్లేశం కలిసి ప్రారంభించారు. అనంతరం ఎంపీడీఓ ,ఎంపీవో నర్సరీ ని సందర్శించారు. సెక్రటరీ మల్లేశం, మెడికల్ ఆఫీసర్ సాయి తేజస్విని, కంటి వెలుగు ప్రోగ్రామ్ ఆఫీసర్ సింధూజ, టెక్నీకల్ అసిస్టెంట్ స్వామి, ఏ ఎన్ ఎమ్ సునీత గ్రామస్తులు ఉన్నారు.

ఇంటర్ పరీక్షలు ప్రారంభం

నవతెలంగాణ - దౌల్తాబాద్

మండల కేంద్రమైన దౌల్తాబాద్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ పరీక్షలు బుధవారం ప్రారంభమయ్యాయని పరీక్షల ముఖ్య నిర్వహణ అధికారి సురేష్‌రెడ్డి తెలిపారు. దౌల్తాబాద్‌లోని ప్రభుత్వ జూనియర్ కళాశాల, ఎంజేపీ, జగదేవపూర్ మండలం గొల్లపల్లి, నారాయణపూర్ ఎంజేపీ, తెలంగాణ మోడల్ కళాశాల 445 మంది విద్యార్థులకు 430 మంది హాజరయ్యారు. 15 మంది విద్యార్థులు హాజరు కాలేదు. కె యాదగిరితో పాటు అధ్యాపక బృందం పాల్గొన్నారు.

ప్రశాంతంగా ఇంటర్ పరీక్షలు ప్రారంభం

నవతెలంగాణ కొండపాక

ఇంటర్ ప్రథమ సంవత్సర పరీక్షలు బుధవారం ప్రశాంతంగా ప్రారంభమయ్యాయి. కొండపాక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 305 మంది పరీక్షలు రాయాల్సి ఉండగా 11 మంది విద్యార్థులు గైర్హాజరయ్యారు. సిద్దిపేట జిల్లా అడిషనల్ కలెక్టర్ శ్రీనివాసరెడ్డి పరీక్షల తీరును పరిశీలించారు. విద్యార్థులకు కళాశాలలో వసతులు కల్పించారు.

నిరుపేద వధువు పెళ్లికి ఆర్థిక సహాయం

నవతెలంగాణ-ప్రజ్ఞాపూర్

ప్రతి నిరుపేద కుటుంబానికి గజ్వేల్ ముదిరాజ్ సంఘం చేయూతనందిస్తుందని సంఘం అధ్యక్షులు గుంటుకు శ్రీనివాస్ అన్నారు. బుధవారం భారత్‌నగర్‌కు చెందిన నిరుపేద వధువుకు రూ.30 వేలు ఆర్థిక సాయం అందించారు. కార్యక్రమంలో సంఘం నాయకులు పిట్ల ఆంజనేయులు, కొట్టాల శ్రీనివాస్, నాచారం గుడి డైరెక్టర్ చింత శ్రీనివాస్, కౌన్సిలర్ మర్కంటి వరలక్ష్మికనకయ్య, జగదేవపూర్ అధ్యక్షుడు రాగులరాజు, గుంధడి విజయ్, మిర్చి సీను, రొడ్డ కిషోర్, జంగం సీను, చిక్కుడు రాజు, కాళ్ళబాను, పిట్ల నరేష్, దిలాల్ పూర్ కిష్టయ్య, మైలారం నర్సింగ్, చిక్కుడు భగవాన్, జోడు ప్రకాష్, గుండన్నపల్లి రంగయ్య, కొల్గూర్ సామి, కేశమైన భాస్కర్, పేర్ల యాదగిరి, బాకి సామి, నర్సింలు, ముప్పిరెడ్డిపల్లి సత్యం, బేగంపేట స్వామి తదితరులు పాల్గొన్నారు.

సీసీరోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన

నవతెలంగాణ-అక్కన్నపేట

అక్కన్నపేట మండలంలోని నందారం గ్రామంలో నూతన సీసీరోడ్డు నిర్మాణ పనులకు సర్పంచ్ లింగాల ఎల్లయ్య ఆధ్వర్యంలో బుధవారం భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎంపీపీ మాలోతు లక్ష్మీ బీల్ నాయక్, జడ్పిటిసి భూక్యమంగా శ్రీనివాస్ హాజరై హాజరై కొబ్బరికాయ కొట్టి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో హుస్నాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ ఏడబోయిన రజిని, ఎంపీటీసీ లింగాల శ్రీనివాస్, ఉప సర్పంచ్ కొట్టే శ్రీనివాసరెడ్డి, టిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు కాసర్ల గంగయ్య లతోపాటు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో కోటి తలంబ్రాల దీక్ష

నవ తెలంగాణ- గజ్వేల్

భద్రాచల దేవస్థాన పిలుపు మేరకు గజ్వేల్ పట్టణంలో రామకోటి భక్త సమాజం ఆధ్వర్యంలో కోటి తలంబ్రాల దీక్ష కార్యక్రమం బుధవారం కిరాణ వర్తక సంఘం వారి నిర్వహలో 100 మందికి పైగా మహిళా భక్తులు పాల్గొని రామనామాన్ని స్మరిస్తూ భక్త శ్రద్ధలతో ఒడ్లను ఓలిచి వాటిని తలంబ్రాలుగా తయారుచేసి తమ భక్తిని చాటుకున్నారు. సంస్థ అధ్యక్షుడు రామకోటి రామరాజు, కిరాణం సంఘం అధ్యక్షులు సిద్ధి భిక్షపతి, సెకెటరీ మెత్రాములు, కాపర్తి వైకుంఠం, మర్యాల శ్రీనివాస్, యాదగిరి, నంగునూరి సత్యనారాయణ, వంగపల్లి అంజయ్య స్వామి, తోట భిక్షపతి, కౌన్సిలర్లు మెట్టయ్య, రజిత సంఘం సభ్యులు పాల్గొన్నారు.

మృతుల కుటుంబాలకు ఆర్థిక సహాయం

నవ తెలంగాణ మద్దూరు

దూల్మిట్ట మండలంలోని బెక్కల్ గ్రామానికి చెందిన మంగలి యాదమ్మ తిగుళ్ల మల్లమ్మలు ఇటీవల మృతి చెందడంతో వారి కుటుంబాలను బీఆర్ఎస్ నాయకులు నాగపురి కిరణ్ కుమార్ గౌడ్ పరామర్శించి రూ.5 వేల చొప్పున వేరువేరుగా ఆర్థిక సాయం అందజేశారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షులు మేడిచెల్మి రాములు, చింతల వేణు ఎర్ర కిష్టయ్య,చొప్పరి మల్లేశం, మన్యం లింగారెడ్డి, తాళ్లపల్లి నరేందర్, బొల్లు గట్టయ్య,గొట్టిపర్తి రామచంద్రం, ఒద్దుల సుదర్శన్, బొల్లు మల్లయ్య, రావుల నాగరాజు ఎర్ర సాయికుమార్, గౌరబోయిన మల్లయ్య, చొప్పరి కనకయ్య, తీగుళ్ల సాంబరాజు ఉదయ్,రాజు తదితరులు పాల్గొన్నారు.

సర్పంచ్‌లుగా గెలవడమే పాపమా?





నవతెలంగాణ-అక్కన్నపేట

సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఎంపీపీని, అధికారులను సర్పంచ్‌లు నిలదీశారు. అప్పుల పాలయ్యమంటూ గోడు వెళ్లబోసుకున్నారు. అక్కన్నపేట మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ లక్ష్మీ బీలునాయక్ ఆధ్వర్యంలో బుధవారం మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. కుందన్వానిపల్లి సర్పంచ్ అన్నాడు దినేష్ రెడ్డి మాట్లాడుతూ 16 నెలలుగా ఒక్క రూపాయి కూడా రాలేదన్నారు. 9 నెలలుగా జీపీ వర్కర్స్ జీతాలు కూడా లేవన్నారు. వారి కుటుంబాలు ఎలా బతుకుతాయని ప్రశ్నించారు. తాము సర్పంచ్‌గా గెలవడం పాపమా అంటూ ఆవేదన వ్యక్తం చేశారు. అప్పులు తెచ్చి అభివృద్ధి పనులు చేశామని, 16 నెలలుగా డబ్బులు రాక ఆత్మహత్య చేసుకునే పరిస్థితి ఏర్పడిందని అన్నారు. ఇప్పటికీ రెండుసార్లు జరిగిన సర్వసభ సమావేశంలో తన గోడు చెప్పుకున్నా ఎవరూ పట్టించుకోలేదని తెలిపారు. తనకు డబ్బులు రావడం లేదని ప్రజావాణిలో కూడా ఫిర్యాదు చేసినా పరిష్కారం చేయడం లేదని వాపోయారు. వారం రోజుల్లో డబ్బులు పడకుంటే జీపీకి తాళం వేసి ఎంపీడీవో ఆఫీస్ ముందు కూర్చుంటామన్నారు. ఈ సమావేశానికి ఎమ్మెల్యే రాడు, సమస్యలు మీకు చెబితే పట్టించుకోరని అక్కడున్న అధికారులను నాయకులను నిలదీశారు. వారం రోజుల్లో డబ్బులు పడకుంటే ఎంపీడీవో ఆఫీస్ ముందు సిబ్బందితో దీక్ష చేస్తామని హెచ్చరించారు. కట్కూర్ సర్పంచ్ అశోక్ రెడ్డి మాట్లాడుతూ మన ఊరు మనబడి పనులు పూర్తి చేసిన ఇప్పటివరకు బిల్లులు రాలేదని ఆవేదన వ్యక్తం చేశారు.. కేశవాపూర్ సర్పంచ్ బొమ్మగాని రాజేశం మాట్లాడుతూ చేసిన పనులకు ఇప్పటికి డబ్బులు రాక అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని తెలిపారు. అంగన్వాడీలలో అనేక సమస్యలు ఉన్నాయని, సమస్య చెప్పుకుందాం అంటే సిడిపిఓ ఎప్పుడు కూడా సమావేశానికి రావడం తెలియజేశారు. బాలామృతం విలువ తెలియక చాలామంది పశువులకు వేస్తున్నారని దానిపై అవగాహన కల్పించాల్సిన బాధ్యత అంగన్వాడీలకు ఉందని గుర్తు చేశారు. అక్కన్నపేట ఎంపీటీసీ సాంబరాజు మాట్లాడుతూ అక్కన్న పేట మండలం అంగన్వాడి పోస్ట్ ఏ విధంగా ఎంపిక చేశారని ప్రశ్నించారు. గుడ్డు సైజు చాలా చిన్నగా వస్తోందని తెలియజేశారు. తదనంతరం కేశ్ నాయక్ తండ సర్పంచ్ రవీందర్ మాట్లాడుతూ అప్పులు తెచ్చి అభివృద్ధి పనులు చేశామని,నెలలు గడుస్తున్న ప్రభుత్వం బిల్లులు వేయడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. అంగన్వాడీ టీచర్లు పప్పులు, ఉప్పులు, బియ్యం అమ్ముకుంటున్నారని అన్నారు. సమావేశం ఎందుకు పెడుతున్నారని ఒక్క సమస్య కూడా పరిష్కారం కావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. పేరుకే సర్పంచులమయ్యామని, ప్రజలు దుమ్మెత్తి పోస్తున్నారని వాపోయారు. తక్షణమే రావలసిన బిల్లులన్నీ చెల్లించి ఆదుకోవాలని ఎమ్మెల్యేను కోరారు. అంతేకాకుండా గ్రామాల్లో మద్యం ఏరులై పారుతోందని దీనిపై చర్యలు తీసుకోవాల్సిన ఎక్సైజ్ అధికారులు అసలు పట్టించుకోవడంలేదని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సత్యపాల్ రెడ్డి, ఎంపీటీసీలు, సర్పంచులు, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

మహిళలు ఆర్థికంగా ఎదగాలి

నవతెలంగాణ కొండపాక

మహిళలను అన్ని రంగాల్లో అభివృద్ధి పరచడం కోసం కేసీఆర్ ప్రభుత్వం ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టిందని డిసిసిబి చైర్మన్ చిట్టి దేవేందర్ రెడ్డి అన్నారు. బుధవారం కొండపాకలో 1009 స్వయం సహాయ మహిళా సంఘాలకు కోటి 60 లక్షల 89 వేల వడ్డీ లేని రుణాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలు ఆర్థికంగా అభివృద్ధి సాధిస్తే సమాజం అభివృద్ధి చెందుతుందన్నారు. మహిళల కోసం ప్రత్యేకంగా ఆరోగ్య సేవలు ప్రభుత్వం అందిస్తుందని తెలిపారు. ప్రభుత్వం అందిస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఎంపీపీ సుగుణ , ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు చింతల సాయిబాబా సర్పంచ్ ల ఫోరం అధ్యక్షులు చిట్టి మాధురి, ఐకెపి ఎపిఓ శ్రీనివాస్, ఎంపీడీవో రాంరెడ్డి, కనక రాములు పాల్గొన్నారు.

వధివరులను ఆశీర్వదించిన శాసన మండలి డిప్యూటీ చైర్మన్

నవ తెలంగాణ- గజ్వేల్

గజ్వేల్ పట్టణంలో బుధవారం జరిగిన కొండ పోచమ్మ డైరెక్టర్ నిమ్మ రమేష్ కూతురు వివాహానికి శాసనమండలి డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాష్ హాజరయ్యారు. వివాహానికి హాజరైన ఆయన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో నాచారం ట్రస్టు బోర్డు మాజీ చైర్మన్ కొట్టాల యాదగిరి, గొల్లపల్లి శ్రీనివాస్, తలారి బిక్షపతి, దమ్మని కనకయ్య, మిట్టపల్లి నారాయణ, ఆరే పెంటయ్య, ఎమ్మెల్సీ డాక్టర్ యాదవ రెడ్డి, తెలంగాణ ఫారెస్ట్ చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్, ఆత్మ కమిటీ డివిజన్ చైర్మన్ కృష్ణారెడ్డి, మున్సిపల్ చైర్మన్ రాజమౌళి, మాజీ మున్సిపల్ చైర్మన్ గాడి పెల్లి భాస్కర్, మాజీ ఎంపీపీ సత్యలక్ష్మి యాదగిరి, వైస్ చైర్మన్ జాకీర్, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ దుంబాల అరుణ భూపాల్ రెడ్డి, మున్సిపల్ కౌన్సిల్ సభ్యులు, కొండ పోచమ్మ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, కొండపోచమ్మ డైరెక్టర్ శ్రీనివాస్, మార్కెట్ డైరెక్టర్ ప్రవీణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

హుస్నాబాద్ బైక్ మెకానిక్ అసోసియేషన్ ఎన్నిక

నవతెలంగాణ హుస్నాబాద్ రూరల్

హుస్నాబాద్ మండల బైక్ మెకానిక్ అసోసియేషన్ కమిటీని బుధవారం హుస్నాబాద్ పట్టణ కేంద్రంలో సమావేశమై ఎన్నుకున్నారు. అసోసియేషన్ అధ్యక్షులుగా ఉప్పుల వెంకట్, ఉపాధ్యక్షులుగా పాంద్రాల దామోదర్, ప్రచార కార్యదర్శిగా నారోజు నాగరాజు, కోశాధికారిగా శ్రీమంతుల రాజు, గౌరవ సలహాదారులుగా గాలిపెల్లి రాము, కార్యదర్శిగా గుడిపల్లి సారయ్య, సలహాదారుడిగా కర్ణకంటి నరేష్, బోర్డు నెంబర్లుగా జంగపెల్లి రాజు, రాగుల సాయికృష్ణ, అబ్బర బోయిన రమేష్, శ్రీకాంత్, సతీష్ ఎన్నికయ్యారు.

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేత

నవ తెలంగాణ మద్దూరు

మండలంలోని వల్లంపట్ల గ్రామానికి చెందిన వి .లక్ష్మి కి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును బిఆర్ఎస్ నాయకులు నాగపురి కిరణ్ కుమార్ గౌడ్ బుధవారం అందజేశారు ఆయన మాట్లాడుతూ అనారోగ్యానికి గురైన లక్ష్మి ప్రైవేటు ఆసుపత్రిలో వైద్యం చేసుకోవడంతో వైద్యానికి ఖర్చు అయిన ఖర్చు విషయం తన దృష్టికి తీసుకురావడంతో సీఎం రిలీఫ్ ఫండ్ కు దరఖాస్తు చేసినట్లు ఆయన తెలిపారు ప్రభుత్వం నుండి 20 వేల రూపాయలు మంజూరు కావడంతో బాధితురాలికి అట్టి చెక్కును అందించినట్లు ఆయన తెలిపారు చెక్కు మంజూరు సహకరించిన మంత్రి హరీష్ రావుకు కిరణ్ కుమార్ గౌడ్ కు బాధితులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఆలేటి రజిత, వినయ్, రాజు,అనూప్, కిష్టారెడ్డి, రాజు,ఉదయ్ పాల్గొన్నారు

కాన్సిరాం ఆశయాలను కొనసాగిద్దాం

నవ తెలంగాణ- దౌల్తాబాద్

మండల కేంద్రమైన దౌల్తాబాద్ అంబేద్కర్ చౌరస్తాలో బుధవారం బహుజన సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో మన్యశ్రీ కాన్షరామ్ 89వ జయంతిని పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళిని అర్పించారు. అనంతరం స్థానిక విలేకరుల సమావేశంలో బహుజన సమాజ్ పార్టీ మండల అధ్యక్షుడు నల్క నర్సింలు మాట్లాడుతూ కాన్సిరాం బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి అని ఆయన కొనియాడారు . ఈ కార్యక్రమంలో దుబ్బాక జింక సంజీవ్ ఇన్చార్జి అనాజిపూర్ సంజీవ్, ప్రధాన కార్యదర్శి బొల్లం రాజేష్, కళాకారుల సంఘం అధ్యక్షులు శ్యాంసుందర్, దౌల్తాబాద్ మండల ప్రధాన కార్యదర్శి శ్రీరాముల సుధాకర్ అలాగే రాయపోల్ మండల అధ్యక్షులు సౌక్కమ్ స్వామి తదితరులు పాల్గొన్నారు.

మల్లుపల్లిలో ఉచిత వైద్య శిబిరం

నవ తెలంగాణ మిరు దొడ్డి

ప్రజలకు ఉచితంగా వైద్యం అందించడానికి ఆర్ వి ఎం ఆస్పత్రి ఎంతో దోహద పడిందని గ్రామ సర్పంచ్ సిద్ది భారతి భూపతి గౌడ్ అన్నారు. బుధవారం మిరుదొడ్డి మండలం మల్లు పల్లి గ్రామంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేద ప్రజలకు ఉచితంగా సేవలు అందించడానికి ఆర్వీఎం ఆస్పత్రి అందుబాటులో ఉందన్నారు. ఎవరైనా నిరుపేదలు ఉంటే ఆసుపత్రిలో ఉచితంగా కంటి వైద్యం చేయడానికి ఆస్పత్రిలో అన్ని సౌకర్యాలు కలిగి ఉన్నాయని తెలిపారు. ఈ అవకాశాన్ని ప్రజలు సద్విని చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

నర్మెటలో ఎస్బీఐ బ్రాంచ్ ఏర్పాటు చేయాలి

నవతెలంగాణ-నంగునూరు

నంగునూరు మండలం నర్మెట గ్రామంలో ఎస్బీఐ బ్రాంచ్ ఏర్పాటుకు సహకారం చేయవలసిందిగా సిద్దిపేట ఎస్బిఐ బ్రాంచ్ లో సీజీఎంకూ ప్రజా ప్రతినిధులు గ్రామస్తులు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట ఆర్బీఐ ఆర్ఎం నీరజ, శ్రీనివాస్, గ్రామ సర్పంచ్ అజీజ్, మాజీ ఎంపీటీసీ కూతురు రాజిరెడ్డి, గ్రామ రైతు సమన్వయ సమితి సంఘం అధ్యక్షుడు పద్మా రెడ్డి, గ్రామపంచాయతీ కో ఆప్షన్ మెంబర్ గోనపల్లి రవి, వార్డు మెంబర్ పర్శరాములు బ్యాంకు ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

ఆయుష్ హెల్త్ కిట్‌తో దృఢత్వం

నవతెలంగాణ కొండపాక

ఆయుష్ హెల్త్ కిట్స్ తో పిల్లలకు శారీరక మానసిక దృఢత్వం కలుగుతుందని డిసిసిబి చైర్మన్ చిట్టి దేవేందర్ రెడ్డి అన్నారు. బుధవారం కొండపాక ఆయుర్వేద వైద్యులు డాక్టర్ రజిని ఆధ్వర్యంలో కొండపాక కస్తూర్బా గాంధీ పాఠశాలలో విద్యార్థులకు ఆయుష్ హెల్త్ కిట్స్, రాగి లడ్డూలను పంపిణీ చేశారు . ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో దేవేందర్ రెడ్డి మాట్లాడుతూ ఆయుర్వేద మందులతో అనేక ఉపయోగాలు ఉన్నాయన్నారు. పెరిగే వయసులో పిల్లలు పౌష్టికాహారాన్ని తీసుకోవాలని సూచించారు. డాక్టర్ రజిని మాట్లాడుతూ పౌష్టికాహారంతోనే ఆరోగ్యంగా ఉంటామని తెలిపారు. ఈ సందర్భంగా పలు సూచనలు చేశారు. సర్పంచ్ చిట్టి మాధురి, ఉపసర్పంచ్ భాస్కర్, ఆయుష్ సిబ్బంది, కేజీబీవీ సిబ్బంది తదితరులున్నారు.

మహిళా సంఘాల సభ్యుల అభ్యున్నతికి పాటుపడుతున్న కేసీఆర్

సర్పంచ్ పూల అర్జున్



నవతెలంగాణ-తూప్రాన్ రూరల్ (మనోహరాబాద్)

డ్వాక్రా సంఘాల ద్వార మహిళలను ఆర్థిక అభివృద్ధిని సాధించే విధంగా సీఎం కేసీఆర్ పాటు పడుతున్నారని సర్పంచ్ పూల అర్జున్ పేర్కొన్నారు. మండలంలోని పర్కిబండా గ్రామంలో బుదవారం స్థానిక గ్రామ పంచాయితీలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో 38 గ్రూపులకుగాను రూ.16,86,787లను పావలా వడ్డీ లేని రుణాల సాంక్షన్ ఉత్తర్వులను అందజేశారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ మహిళా సంఘాల ద్వార రుణాలను అందించి వారు ఆర్థికంగా అభివృద్ధి చేస్తున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీసీ శోభారాణి, గ్రామ సంఘం లీడర్లు అధ్యక్షురాలు జ్యోతి, కార్యదర్శి జ్యోతి, ఉపాధ్యక్షురాలు తులసి, లక్ష్మి, అశ్విని, మమత, వివిధ సంఘాల మహిళలు పాల్గొన్నారు.

పేదింటి వధువుకు పుస్తె మట్టెల అందజేత

కాంగ్రెస్ నేత మ్యాడం బాలకృష్ణ ఔదార్యం



నవతెలంగాణ-నిజాంపేట

నిజాంపేట మండలం నందగోకుల్ గ్రామంలో ఒక పేద కుటుంబానికి కాంగ్రెస్ టీపీసీసీ అధికార ప్రతినిధి మ్యాడమ్ బాలకృష్ణ పుస్తె మట్టెలను తన అనుచరులైన నిజాంపేట మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు చెరువిరాల ప్రవీణ్ బుధవారం గ్రామానికి చెందిన వధువు వివాహానికి పుస్తే మట్టెలు అందజేశారు. ఈ కార్యక్రమంలో నిజాంపేట మండల ఆర్యవైశ్య సంఘము అధ్యక్షులు చెర్వీరాల ప్రవీణ్ కుమార్, గంజి కిషన్, సంతోష్ కుమార్, రామాయంపేట మండల్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీకాంత్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ నాయకులు ప్రవీణ్,సల్మాన్, నవీన్ చౌదరి, జకీర్ తదితరులు పాల్గొన్నారు.

పైపులైను పగిలినా పట్టించుకోని సర్పంచ్, కార్యదర్శి



నవతెలంగాణ-చేర్యాల

చేర్యాల మండలం ఆకునూరు గ్రామంలోని 8వ వార్డులో మురికి కాలువ పైపులైను పగలడంతో అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని ఆ వార్డు ప్రజలు తెలిపారు. బుధవారం పైపులైను పగిలిన ప్రదేశాన్ని పలువురు పరిశీలించారు. పైపు పగిలిన విషయాన్ని గత నెల రోజుల నుంచి సర్పంచ్, పంచాయతీ కార్యదర్శి దృష్టికి తీసుకెళ్లినా పట్టించుకోవడం లేదన్నారు. 8వ వార్డు నుంచి 9 వ వార్డు మీదుగా దూలిమిట్ట గ్రామానికి రోడ్డు గుండా వెళ్ళడానికి రాకపోకలకు అంతరాయం ఏర్పడిందని తెలిపారు. వెంటనే సర్పంచ్, కార్యదర్శి స్పందించి పైపులైన్ వేసి ప్రజలకు ఇబ్బందులు కలుగకుండా చూడాలని, లేనియెడల సమస్యను కలెక్టర్ దృష్టికి తీసుకు వెళ్తామన్నారు. పరిశీలించిన వారిలో తోళ్ల సత్యనారాయణ, తోళ్ల రాజేశ్వరి, మాతమ్మ, శోభ, వార్డు ప్రజలు పాల్గొన్నారు.

క్రీడలలో యువత రాణించాలి

సీఐ సత్యనారాయణ రెడ్డి



నవతెలంగాణ-చేర్యాల

క్రీడలలో యువత రాణించాలని సీఐ సత్యనారాయణ రెడ్డి అన్నారు. మండల పరిధిలోని వీరన్న పేట గ్రామంలో బుధవారం క్రికెట్ టోర్నమెంట్ ను సర్పంచ్ కొండపాక బిక్షపతితో కలిసి సీఐ ప్రారంభించారు.ఈ సందర్బంగా సీఐ సత్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదపడతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో చేర్యాల,కొమురవెల్లి ఎస్ఐ లు ఊరటి భాస్కర్ రెడ్డి, చంద్రమోహన్ యాదవ్, ప్రజా ప్రతినిధులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

ప్రశాంతంగా ఇంటర్ పరీక్షలు

93 మంది గైర్హాజర్ , ఐదుగురు ఆలస్యం.. అనుమతించని సెక్యూరిటీ

నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్

హుస్నాబాద్‌లో పట్టణంలో బుధవారం జరిగిన ఇంటర్ పరీక్షలు తొలి రోజు ప్రశాంతంగా ముగిసింది. హుస్నాబాద్ మూడు పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేశారు. హుస్నాబాద్ పట్టణంలోని మోడల్ స్కూల్ , ప్రభుత్వ గర్ల్స్ జూనియర్ కళాశాల , ప్రభుత్వ బాయ్స్ జూనియర్ కళాశాలను పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేశారు. ఇంటర్ పరీక్షలకు 770 మంది విద్యార్థులు హాజరు కావలసి ఉండగా 93 మంది గైరాజరయ్యారు. మోడల్ స్కూల్ లో 242 మందికి 19 మంది గైర్హాజర్, గర్ల్స్ జూనియర్ కళాశాలలో 302 మందికి 237 మంది హాజరు కాగా 65 మంది గైర్హాజర్, బాయ్స్ జూనియర్ కళాశాలలో 226 మందికి 9 మంది గైర్హాజర్ అయ్యారు. ఉదయం 9 గంటలకు ప్రారంభం కాగా ఐదుగురు విద్యార్థులు



15 నిమిషాలు లేటుగా రావడంతో పరీక్ష సమయం దాటడంతో విద్యార్థులను సెక్యూరిటీ లోనికి అనుమతించలేదు. బస్సు సౌకర్యం లేని కారణంగా పరీక్షకు ఆలస్యంగా వచ్చామని పరీక్షకు అనుమతించమని విద్యార్థులు కోరినప్పటికీ అనుమతించలేదు.

సమస్యలు పరిష్కరించే విధంగా కృషి చేస్తాం

ఎంపీపీ గాంధారి లత నరేందర్ రెడ్డి

నవతెలంగాణ-తొగుట



కంటి వెలుగు ద్వారా ప్రజలకు సేవలందిస్తున్న సిబ్బందికి ప్రత్యేక కృతజ్ఞతలు అని ఎంపీపీ గాంధారి లత నరేందర్ రెడ్డి అన్నారు. బుధవారం ఎంపీడీవో కార్యాలయంలో సర్వసభ్య సమావేశం ఎంపీపీ ఆధ్వర్యంలో ప్రారంభించారు. ప్రారంభం కాగానే సర్పంచ్ గ్రామాలలో స్వంత డబ్బులు పెట్టి అభివృద్ధి పనులు చేశామని, సంవత్సరాలు గడుస్తున్నా బిల్లులు రాలేదని అందుకు నిరసనగా సర్వసభ్య సమావేశం నుంచి వాకౌట్ చేస్తున్నామని అంటూ సమావేశం నుంచి సర్పంచ్‌లు వెళ్లిపోయారు. అనంతరం 1/3 ఎంపిటిసిల మెజారిటి ఉండడంతో సమావేశం కొనసాగింది. ఈ సందర్బంగా ఆమె మాట్లాడుతూ ఎంపీటీసీల కోరం లేక సర్వసభ్య సమావేశం ఆలస్యంగా ప్రారంభమైందన్నారు. మరోసారి ఇలాంటి సంఘటన జరుగకుండా చూసుకుంటామని తెలిపారు. కంటి వెలుగు 2 ద్వారా ప్రజలకు కంటి పరీక్షలు నిర్వహించడం గొప్ప విషయమన్నారు. మండలంలో ఉన్న సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేస్తామన్నారు. లింగంపేటలో రోడు బాగలేక పోవడంతో ఆర్టీసీ బస్సు నడుపలేక పోతున్నామని ఆర్టీసీ వారు చెబుతున్నారు. ఈ సమస్య గురించి పై అధికారుల దృష్టికి తీసుకవెళ్లి పరిష్కరించే విధంగా కృషి చేస్తామన్నారు. అన్ని సమస్యలు పరిష్కరించే విధంగా చూస్తామన్నారు. ఈ సమావేశంలో మార్కెట్ కమిటీ చైర్మన్ దోమల కొమురయ్య, ఎంపీడీవో శ్రీధర్,ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షుడు కంకణాల స్వామి, ఎంపీటీసీలు మాష్టి సుమలత, వేల్పుల స్వామి, వైద్య అధికారి డాక్టర్ రాధ కిషన్, ఏఓ మోహన్, ఐకెపి ఏపీఎం ముగ్ధం అలీ, పీఆర్ ఏఈ రామకృష్ణ రెడ్డి, విద్యుత్ ఏఈ శ్రీనివాస్, ఐసీ డీఎస్ సూపర్వైజర్ అంతుల్, ఇరిగేషన్ ఏఈ కిరణ్, ఎన్ఆర్ఈజియెస్ ఎంపిఓ కిషన్, రెవిన్యూ ఆర్ఐ అశోక్ రాజ్,పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

కేసీఆర్ వైఫల్యాలను ప్రజలకు వివరిస్తాం

కాంగ్రెస్ నాయకులు జస్వంత్ రెడ్డి

నవతెలంగాణ-గజ్వేల్



ముఖ్యమంత్రి కేసీఆర్ గజ్వేల్ నియోజకవర్గం శాసనసభ్యులుగా ఉండి అభివృద్ధి చేయలేకపోతున్నారని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాదాటి జస్వంత్ రెడ్డి అన్నారు. బుధవారం భారత్ జూడో కార్యక్రమాన్ని గజ్వేల్ నియోజకవర్గంలో నిర్వహించేందుకు వాల్ పోస్టర్ విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ వైఫల్యాలను ప్రజలకు వివరిస్తామన్నారు. ఇంటింటికి వెళ్లి కేసీఆర్ హామీలను ప్రజలకు వివరిస్తామన్నారు. గజ్వేల్ నియోజకవర్గంలో గత తొమ్మిది సంవత్సరాలుగా కేసీఆర్ ఇచ్చిన హామీలు ఏ ఒక్కటి కూడా అమలు కాలేదని ఆయన అన్నారు. నియోజకవర్గంలోని గజ్వేల్, వర్గల్, ములుగు, జగదేపూర్, కొండపాక, మర్కుక్, తూప్రాన్ మనోహరాబాద్, కుకునూరు పల్లి మండలాలతోపాటు గజ్వేల్, తూప్రాన్ మున్సిపాలిటీలో భారత్ జూడో యాత్రలను నిర్వహిస్తామన్నారు. ప్రజలకు మౌలిక సదుపాయాలు లేకపోవడంతో ప్రజల అనేక ఇబ్బందులు గురవుతున్నారన్నారు. నియోజకవర్గంలో డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల ఇప్పటివరకు నిర్మించలేదన్నారు. రుణమాఫీ కాలేదన్నారు. రైతులకు గిట్టుబాటు ధర ఇవ్వలేదన్నారు. పండించిన పంటకు గిట్టుబాటు ధర ఇవ్వకపోవడంతో రైతు తీవ్రంగా నష్టపోతున్నారని ఆయన చెప్పారు. ఉద్యోగాలు ఎక్కడ కూడా ఇవ్వలేదన్నారు. లక్ష ఉద్యోగాలు ఇస్తానని 2014లో అధికారంలోకి రాగానే లక్ష ఉద్యోగాలు భర్తీ చేస్తానని హామీ ఇచ్చి మరచిపోయారన్నారు. కెసిఆర్ కుటుంబ రాజకీయం చేస్తున్నారని ఆయన విమర్శించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు బాలకృష్ణారెడ్డి, దేవేందర్, విజయ్ కుమార్, అజ్గర్, నాగరాజు, శ్రావణ్ కుమార్, రవి గౌడ్ పాల్గొన్నారు.

కార్యకర్తలకు అండగా బీఆర్ఎస్ పార్టీ

2 లక్షల ప్రమాద బీమా చెక్కు అందజేత

.ఎఫ్డీసీ చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి



నవతెలంగాణ-మర్కుక్

బాధితుల కుటుంబాలను ప్రభుత్వం తరపున అన్ని విధాలుగా ఆదుకుంటామని ఎఫ్డీసీ చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి అన్నారు. మండలంలోని గణేష్ పల్లి గ్రామానికి చెందిన గడియారం పద్మ గత కొన్ని రోజుల క్రితం రోడ్డు ప్రమాదంలో చనిపోవడం జరిగింది, బుధవారం మృతురాలు గడియారం పద్మకు టిఆర్ఎస్ పార్టీ సభ్యత్వం ఉన్నందున రూ. 2 లక్షల ప్రమాద బీమా చెక్కును గడియారం పద్మ వంశీకృష్ణకు ప్రమాద బీమా చెక్కును మర్కుక్ ఎంపీపీ పాండు గౌడ్, జెడ్పీటీసీ యెంబరి మంగమ్మ రాంచంద్రం యాదవ్, వైస్ ఎంపీపీ మంద బాల్ రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు కర్ణాకర్ రెడ్డి, సర్పంచ్ మెతుకు మంజుల శ్రీరాములు, ఎంపీటీసి గోలి నరేందర్‌తో కలసి అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీలోని ప్రతి కార్యకర్త కుటుంబానికి పార్టీ అండగా ఉంటుందన్నారు. బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తల సంక్షేమం కోసం ముఖ్యమంత్రి కేసీఆర్ పలు చర్యలు తీసుకున్నారని ఆయన పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రంపై నరేంద్ర మోడీ ప్రభుత్వం కక్ష సాధింపు చర్యలను చేపడుతుందన్నారు. రాష్ట్రానికి రావాల్సిన నిధులను అడుగడుగునా అడ్డుకుంటుందని విమర్శించారు..ఈ కార్యక్రమంలో నాయకులు రామరాజు,నర్సింలు పార్టీ కార్యకర్తలు తదితులున్నారు.

బాటసారుల దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రాలు

నవతెలంగాణ-కోహెడ



వేసవికాలంలో బాటసారుల దాహార్తిని చేర్చేందుకు చలివేంద్రాలు ఎంతో ఉపయోగకరమని బిజెపి మండల అధ్యక్షులు ఖమ్మం వెంకటేశం అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద జెఎస్ ఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు జన్నాపు సురేందర్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని పలువురు నాయకులతో కలిసి ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వేసవి దాపానికి ప్రజల దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రాలు ఎంతో ఉపయోగపడతాయన్నారు. నియోజకవర్గంలోని 12 మండల కేంద్రాలలో కూలింగ్ చలివేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు బండ జగన్, బొమ్మగాని శివకుమార్, జిల్లా కార్యవర్గ సభ్యులు మ్యాకాల రజినీకాంత్ రెడ్డి, గుగ్గిళ్ల శ్రీనివాస్, పిల్లి నర్సయ్య, జాలిగం రమేష్, చేపూరి తిరుపతి, కంది సత్యనారాయణరెడ్డి, కక్కర్ల దామోదర్ గౌడ్, ముంజ రాజేందర్ గౌడ్, సింగిరెడ్డి పవన్ రెడ్డి, గోగికారి సతీష్, ముంజ సాగర్ గౌడ్, ఉత్తునూరి శ్రీకాంత్, అన్నాడి మధుసూదన్ రెడ్డి, దానవేని వెంకటస్వామి, తుపాకుల రాజమౌళి, గ్రామస్తులు ఎండి చాంద్ పాషా, ముంజ రవీందర్, శ్రావనపల్లి లక్ష్మయ్య, గాలిపెల్లి లింగయ్య, షేక్ హిమామ్, వేల్పుల రాజయ్య, ఆటో కార్మికులు, మహిళలు పాల్గొన్నారు.

ముత్యం రెడ్డి హయంలోనే దుబ్బాక అభివృద్ధి

మాజీ మంత్రి తనయుడు చెరుకు శ్రీనివాస్ రెడ్డి

నవ తెలంగాణ-దౌల్తాబాద్



మండల పరిధిలోని శేరుపల్లి బందారం గ్రామపంచాయతీ పరిధిలోని మధిర గ్రామమైన నర్సంపేట గ్రామంలో దుబ్బాక ఆత్మగౌరవ యాత్రను బుధవారం నిర్వహించారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి దుబ్బాక కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి మాజీ మంత్రి తనయుడు చెరుకు శ్రీనివాస్ రెడ్డి హాత్ సే హాత్ జోడో యాత్రలో భాగంగా ప్రజల కష్టాలను ఇంటింటికి తిరుగుతూ మీకు నేను అండగా ఉన్నానంటూ ప్రజలను ఓదార్చారు. దుబ్బాక నియోజకవర్గంలో ముత్యం రెడ్డి ఎమ్మెల్యేగా కొనసాగినప్పుడే కులాలకు , మతాలకు అతీతంగా అభివృద్ధి చేయడం జరిగిందన్నారు. కెసిఆర్ ప్రభుత్వం హయంలో కాంట్రాక్టర్లకే పెద్ద పీట వేసి సామాన్య జనానికి అప్పుల వర్షం కురిపిస్తున్నారని ఆయన మండిపడ్డారు. మన బతుకులు బాగుపడాలంటే కాంగ్రెస్ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోనికి వస్తేనే అభివృద్ధి జరుగుతుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో దశరథ రెడ్డి పడాల మల్లేశం ఎంపీటీసీ స్వామి ఎంపీటీసీ రాములు బండారు లాలయ్య యాదవ రెడ్డి తోపాటు పెద్ద ఎత్తున గ్రామ ప్రజలు యూత్ సభ్యులు ప్రజలు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

పదోన్నతులు, బదిలీల ప్రక్రియను సజావుగా కొనసాగించాలి

టీఎస్ యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి తప్పెట్ల యాదగిరి

నవతెలంగాణ-చేర్యాల



ఉపాధ్యాయుల పదోన్నతులు, బదిలీల ప్రక్రియను సజావుగా కొనసాగించడానికి ప్రభుత్వం చొరవ చూపాలని టీఎస్ యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి తప్పెట్ల యాదగిరి అన్నారు. మండల కేంద్రంలో బుధవారం యుటిఎఫ్ ముఖ్య కార్యకర్తల సమావేశం యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి కొడి పల్లి ప్రశాంత్ కుమార్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా యాదగిరి మాట్లాడుతూ విద్యాశాఖలో గత నెలలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఉపాధ్యాయుల పదోన్నతులు, బదిలీల ప్రక్రియ నిర్వహించడానికి షెడ్యూల్ విడుదల చేసినప్పటికీ కోర్టు ఉత్తర్వుల మేరకు వాయిదా పడిన నేపథ్యంలో సజావుగా నిర్వహించడానికి ప్రభుత్వం వెంటనే చొరవ తీసుకోవాలని డిమాండ్ చేశారు.రాష్ట్రంలో గత ఎనిమిది సంవత్సరాలుగా ఉపాధ్యాయులకు పదోన్నతులు కల్పించకపోవడం వల్ల పాఠశాలలలో సబ్జెక్టు టీచర్ల కొరత ఏర్పడి ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు నాణ్యమైన విద్యకు దూరమవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం ప్రకటించిన షెడ్యూల్ ప్రకారం పదోన్నతులు, బదిలీల ప్రక్రియ సజావుగా కొనసాగించడానికి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో టీఎస్ యుటిఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు చిర్ర యాదగిరి, మండల ప్రధాన కార్యదర్శి మేర్గోజు మల్లేశం, బూరుగు సత్యనారాయణ, బర్రె శ్రీనివాసరెడ్డి, సుంకరి రాజేశం, బూరుగు నర్సింహులు, కిరణ్ పాల్గొన్నారు.